ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
21-8-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 203 పేజీలు: 12 వెల: 6.50

హర్యానా ఎన్నికల్లో
ఫొగాట్ సిస్టర్స్ పోరు
9లో
కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ
27 దాకా పొడిగింపు

## వైద్య సిబ్బంది భద్రత కోసం జాతీయ టాస్క్‌ఫోర్స్



### కోల్‌కతా హత్యాచారఘటన విచారణలో సుప్రీం కోర్టు

### ప్రముఖ సర్జన్ మేజర్ ఆర్తి సారిన్ నాయకత్వంలో ఎన్‌టిఎఫ్

### హైదరాబాద్‌కు చెందిన డా.నాగేశ్వర్ రెడ్డి సహా పదిమంది సభ్యులు

### మూడు వారాల్లో నివేదికకు ఆదేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి భద్రత, రక్షణ ఇతర మౌలిక సౌకర్యాల ఏర్పాటుకోసం సుప్రీంకోర్టు మంగళవారం పది మంది సభ్యులతోకూడిన ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించింది. ఈ కమిటీకి ఎన్‌టిఎఫ్ అనిపిలుస్తున్న ఈ కమిటీకి ప్రముఖ సర్జన్ మేజర్ ఆర్తి సారిన్ నాయకత్వం వహిస్తారు. ఈ కమిటీ ఆధ్వర్యంలోనే వైద్యులు, నర్సింగ్ సిబ్బందిబద్రతకు మార్గదర్శకాలను రూపొందిస్తారు. ముందు తాత్కాలిక నివేదికను మూడు వారాల్లోపు అందచేయాలని, తుదినివేదికను రెండునెలల్లోపు అందచేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఆర్జీకార్ ఆసుపత్రిలో ట్రైనీ పోస్టుగ్రాడ్యుయేట్ డాక్టర్ హత్యాచారం కేసుపై సుమోటోగా విచారణ చేసిన సుప్రీంకోర్టు ఈసంఘటనపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఘోరమైన, హేయకరమైన జగుప్సాకర సంఘటన అని రాష్ట్ర యంత్రాంగం ఘోరంగా విఫలం అయిందని సర్వోన్నత న్యాయస్థానం కోల్‌కత్తా పోలీసులపై ఆగ్రహం >>2

## పంచాయతీరాజ్ వ్యవస్థలో భారీ సంస్కరణలు

### ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాల అభివృద్ధి

### 23న రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు

### డిప్యూటీ సిఎం పవన్‌తో కలిసి సమీక్ష జరిపిన సిఎం చంద్రబాబు



మంగళవారం పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిపై సమీక్షనిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రం డిప్యూటీ సీఎం పవన్, అధికారులు


**విజయవాడ, ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** పంచాయతీరాజ్ వ్యవస్థలో అనుహ్యమైన సంస్కరణలను తీసుకుని వస్తామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు.గామ పంచాయతీలనుంచి జిల్లా పరిషత్తుల వరకు ఎలాంటి అవినీతికి తావు లేకుండా వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం స్థాపించడం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి అన్నారు.అయిదేళ్ళ తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ వ్యవస్థను అత్యంత పటిష్టం చేస్తామన్నారు. గ్రామాల్లో ఆధునీక వ్యవస్థలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాల అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 23 నుంచి గ్రామాల్లో నిర్వహించే సభలపై ప్రజలకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు.ఒకే రోజున 13, 326 పంచాయతీల్లో నిర్వహణ గ్రామాల్లో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులపై గ్రామ సభల్లో చర్చించి ఆమోదం. గత ప్రభుత్వం ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసింది. కలసికట్టుగా పనిచేస్తేనే అనుకున్న లక్ష్యాలను సాధించగలం. గ్రామ సభల్లో ప్రజలందరూ పాల్గొనేలా చూడాలి. గ్రామ స్వరాజ్యం సాధించాలంటే అధికారుల సహాయం, సహకారాలు అవసరం. గత ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసిందని పథకాన్ని సమర్థంగా అమలు చేసి, అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే జిల్లా స్థాయి అధికారుల నుంచి, మండల, గ్రామస్థాయిలో ఉన్న అధికారులు వరకు ప్రతి ఒక్కరి సహాయ, సహకారాల అవసరమన్నారు. మనందరం కలిసికట్టుగా పనిచేస్తే పథకం అమల్లో దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం మధ్యాహ్నం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో కలిసి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టనున్న పనుల ఆమోదం కోసం ఈ నెల 23న చేపట్టనున్న గ్రామ సభలకు సంబంధించి అధికారులతో పలు కీలకంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా రూ.వేలకోట్లు నిధులు వెచ్చిస్తున్నాం. ప్రతి రూపాయినీ బాధ్యతతో ఖర్చు చేయాలి. >>2

## అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ సాయం

### సిఎం చంద్రబాబుతో చర్చలు జరిపిన ఎడిబి, హెచ్‌క్యూ ప్రతినిధులు

### రూ.15వేల కోట్ల రుణానికి ప్రపంచబ్యాంక్ సుముఖం

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి రాజధాని అభివృద్ధిలో భాగంగా ప్రపంచబ్యాంకు ప్రతినిధులతోను,ఏడీబీ-హెచ్‌క్యూ ప్రతినిధులతో ఏపీ చంద్రబాబు నాయుడు మంగళవారం సమావేశం అయ్యారు.వారితో ఒక దార్శినీకతత్తో నిర్మిస్తున్న రాజధానికి నిర్మాణంలో ఈ సంస్థలు భాగస్వామ్యం కావాలని ఈ సమావేశంలో ఆయన కోరారు.ఇందుకు ఆ బ్యాంకుల ప్రతినిధులు ఎంతో సానుకూల రీతిలో స్పందించారని ఆయన స్పష్టం చేసారు. ప్రపంచ స్థాయి నగరం అమరావతి అభివృద్ధికి అవసరమైన పెట్టుబడిని రుణంగా అందించాలని వారిని కోరినట్లు తెలిపారు.ఈ సమాచారాన్ని సీఎం చంద్రబాబు తన ఎక్స్ సామాజిక మాధ్యమ వేదిక వెల్లడించారు.పెట్టుబడులకు అమరావతిలో ఉన్న అవకాశాలను వారికి వివరించినట్లు తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం కేంద్రం రూ.15 వేల కోట్లు రుణం ఇప్పించేందుకు ముందుకు వచ్చింది. అమరావతికి రుణం ఇచ్చే అంశంలో ప్రపంచ బ్యాంకు సుముఖంగా ఉంది.ఆ దిశలో బ్యాంకు నుంచి కీలక సమాచారం.అమరావతికి అత్యున్నతస్థాయి ప్రపంచ బ్యాంకు బృందం రాష్ట్రానికి వస్తోందని ఇప్పటికే ప్రకటించారు.ఆ మేరకు 14 మంది సభ్యులతో కూడిన బృందం రానున్నట్లు సీఆం డీఏకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈ రోజు ప్రపంచబ్యాంకు ప్రతినిధులతోను,ఏడీబీ-హెచ్‌క్యూ ప్రతినిధులతో ఏపీ చంద్రబాబు నాయుడు అమరావతి రాజధానికి ప్రాజెక్టుల వారీగా ఎంత మేర రుణం ఇవ్వగలుగుతామన్నది ఈ బృందం నిర్ణయిస్తుంది. అమరావతి రాజధానిలో కీలక ప్రాజెక్టులకు లోన్ కాంపోనెంట్ ఎంతెంత ఇవ్వాలన్నది 14 మంది సభ్యులతో కూడిన అత్యున్నత కమిటీ నిర్ణయిస్తుంది. ప్రధానితో సీఎం చంద్రబాబు సమావేశం సమయంలోనూ ఈ అంశం చర్చకు వచ్చింది. రాజదానిలో న్యాయపరంగా ఉన్న ఇబ్బందులను అధిగమించి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీంతో ఈ బృందానికి సవివర నివేదికలను అందించేందుకు వీలుగా సీఆర్‌డీఏ కమిషనర్ భాస్కర్ కొద్ది రోజులుగా వివిధ శాఖల అధికారులతో కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. సీఆర్‌డీఏ విభాగాలను సమీక్షిస్తున్నారు. ఈ సమీక్షల్లో అమరావతిలో శాశ్వత ప్రభుత్వ కాంప్లెక్స్‌లో భాగంగా నిర్మించే సచివాలయ టవర్లు, హైకోర్టు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఐఏఎస్, ఎన్‌జీఓ,సెక్రటరీలు, జడ్జీల భవనాలు, ప్రభుత్వ టైప్-1,టైప్-2భవనాలు, ఎల్పి >>2



మంగళవారం సీఎం చంద్రబాబు నాయుడితో ప్రపంచబ్యాంకు,ఏడీబీ-హెచ్‌క్యూ ప్రతినిధులు



## 80% రాయితీపై విత్తనాలు అందించండి

### రైతు ఆదాయం తగ్గకుండా చర్యలు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల్లోని ఏ ఒక్క రైతు ఆదాయం తగ్గకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. సీమ జిల్లాల్లో ఖాళీగా ఉన్న వ్యవసాయ భూముల్లో సాగు ప్రోత్సహించడంతోపాటు రైతులకు మేలు చేకూర్చేందుకు 80శాతం రాయితీపై విత్తనాలు అందించాలని అధికారులను ఆదేశించారు. వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయశాఖామాత్యులు కింజరాపు >>2

## సంక్షేమ హాస్టళ్లలో నిర్లక్ష్యం సహించం

### బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు: మంత్రి సవిత

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ వెల్ఫేర్ హాస్టళ్లు గురుకులాల నిర్వహణలో అధికారులు, వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. రాష్ట్ర సచివాలయంలోని నాలుగో బ్లాక్‌లో ఉన్న తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంగళవారం ఆమె సమావేశమయ్యారు. హాస్టళ్లల్లో హాస్టల్లోకి రానివ్వొద్దన్నారు. విద్యార్థులను కూడా బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. హాస్టళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సురక్షితమైన నీటినే తాగునీటిగా అందించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచిరమైన భోజనం, అల్పాహారం అందించాలన్నారు. పాడైపోయిన, పాచిపోయిన ఆహారాన్ని విద్యార్థులకు అందివ్వొద్దన్నారు. వార్డెన్లు రాత్రిళ్లు హాస్టళ్లలోనే బస చేయాలని మంత్రి తెలిపారు. జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు హాస్టళ్లను



మంగళవారం సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి సవిత

విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఆహారం సందర్శిస్తూ కింది స్థాయి సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఉండాలని మంత్రి స్పష్టం >>2



## పోలవరానికి కొత్త డిపిఆర్ ఆమోదమే కీలకం

### ఇంకా రాని కేంద్ర కేబినెట్ ఆమోదం

### ఆగిన రూ.1615.47 కోట్ల నిధులు

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టులో కొత్తడీపీఆర్‌కు కేంద్ర మంత్రి మండలి ఆమోదముద్ర పడే దిశలో అడుగులు ముందుకు పడుతున్నాయి. కొత్త డీపీఆర్‌కు కేంద్ర కేబినేట్ ఆమోదం లభించకపోవడంతో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిన రూ.1,615.47 కోట్ల విడుదల ఆగిపోయింది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ, కేంద్ర జలసంఘం, సాంకేతిక సలహా మండలి, రివైజ్డ్ కాస్ట్ కమిటీ, పెట్టుబడుల అనుమతి మండలి ఆమోదాలు పొంది ఉంది కేంద్ర మంత్రిమండలి ఆమోదం కోసం వేచి చూ స్తోంది. చంద్రబాబు ప్రభుత్వం తొలి దశ, మలిదశ అన్న జోలికి పోకుండా పోలవరం ప్రాజెక్టులో 45.72 మీటర్ల స్థాయికి నీళ్లు నిలబెట్టడానికి తగిన భూసేకరణ, పునరావాసం సహా అన్నింటికీ విభజన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వమే నిధులివ్వాలనే దృక్పథంతో ముందుకెళ్తోంది. పోలవరం పనులు ముందుకు తీసుకెళ్లాలంటే నిధులు తక్షణావసరం. అందుకే ప్రస్తుత డీపీఆర్ ఆమోదం పొందడంతో పాటు పోలవరంలో 45.72 మీటర్ల స్థాయికి నీళ్ల నిలబెట్టేలా అవసరమైన అన్ని పనులకూ నిధులు ఇచ్చేలా మరో డీపీఆర్‌కు ఇప్పుడే అడుగులు వేయాల్సి ఉంటుంది. గతంలో 2010-11 ధరలతో రూ.16,010.45కోట్లకు డీపీఆర్ ఆమోదం పొందింది. ఆ ప్రకారం నిధులన్నీ కేంద్ర తిరిగి చెల్లించింది. తొలిదశ పేరుతో సిద్ధం గా ఉన్న రూ.30,436.95 కోట్ల డీపీఆర్ కేంద్ర ఆమోదం పొందితే రాష్ట్రానికి రూ.12,157 కోట్లు అందుతాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల ఢిల్లీ వెళ్లినప్పుడు దీనిపై పధాని మోదీ, కేంద్ర ఆర్థిక, జలవనరుల శాఖల మంత్రులు నిర్మలా సీతారామన్, పాటిల్‌లతో చర్చించారు. ప్రస్తుతం పోలవరంతొలిదశ పేరుతో రూ.30, 436.95 కోట్లకు కొత్త డీపీఆర్ సిద్ధంగా >>2

## ఇక హెచ్‌సిఎల్ విస్తరణ!

### అంతర్జాతీయ ట్రెండ్స్‌కు అనుగుణంగా అధునాతన సాంకేతిక సేవలు

### మరో 15వేల ఉద్యోగాల కల్పన

### మంత్రి లోకేష్‌తో హెచ్‌సిఎల్ ప్రతినిధులు చర్చలు



మంగళవారం మంత్రి లోకేష్‌తో భేటీ అయిన హెచ్‌సిఎల్ ప్రతినిధులు

**మంగళగిరి,ఆగస్టు 20,ప్రభాతవార్త :** ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ హెచ్‌సిఎల్ ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాల విస్తరణకు సిద్ధమైంది.గత టిడిపి ప్రభుత్వ హాయాంలో ఆంధ్రప్రదేశ్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన హెచ్‌సిఎల్ ప్రస్తుతం 4,500మందికి ఉద్యోగలు కల్పించింది.రాష్ట్రంలో భారీ ఎత్తున విస్తరణ చేపట్టాలని నిర్ణయించినట్లు హెచ్‌సిఎల్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి శివశంకర్,అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్ వెల్లడించారు.హెచ్‌సిఎల్ సంస్థ ప్రతినిధులు మంగళవారం ఉండవల్లిలోని నివాసంలో రాష్ట్ర విద్య,ఐటి,శాఖలమంత్రి నారా లోకేష్‌తో సమా వేశమయ్యారు.ఏపిలో విస్తరణ ద్వారా మరో 5500వేల మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హెచ్‌సిఎల్ ప్రతినిధులు తెలిపారు.ఫేజ్2లో భాగంగా నూతన కార్యాలయ భవనం నిర్మాణం చేపట్టి మరో 10వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఐటిలో ప్రస్తు తం అంతర్జాతీయంగా చోటుచేసుకున్న ట్రెండ్స్‌కు అనుగుణంగా అధునా తన సాంకేతిక సేవలను అందుబాటులోకి తేవడం ద్వారా పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించడా నికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామ న్నారు. రా ష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న స్కిల్ సెన స్, స్కిల్ డెవలప్ మెంట్‌లో తాము కూడా భాగస్వామ్యం వహిస్తా మని తెలిపారు .రాష్ట్రంలో 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాల న్న ప్రభుత్వ లక్ష్యానికి తమవంతు సహాయ సహ కారాలు అందిస్తామని చెప్పారు.ఈ సందర్భంగా విస్తరణకు కావాల్సిన కొన్ని అనుమ తులు,గత ప్రభుత్వం నిలిపివేసిన రాయితీలు విడుదల చేయాలి ందిగా హెచ్‌సిఎల్ ప్రతినిధులు మంత్రిని కోరారు.

**విడతల వారీగా రాయితీలు విడుదల చేస్తాం.**

మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ గత టిడిపి హాయాంలో అనేక రాష్ట్రాలు పోటీపడగా, తాను స్వయంగా వెళ్ళి హెచ్‌సిఎల్ ఛైర్ పర్సన్ శివనాడార్‌తో మాట్లాడి గన్నవరంలో కా ్యంపస్ ఏర్పాటుకు ఒప్పించానని చెప్పారు. రికార్డు టైమ్‌లో అనుమతులు,భూ కేటాయింపులు చేసి,యుద్ధ ప్రాతిపదికన కార్యకలాపాలు ప్రారంభిచేలా చేయడం తనకు మంచి అనుభూతి నిచ్చిందన్నారు. గన్నవరం వైపు వెళ్ళిన ప్రతిసారీ యువతకు 4,500మందికి ఉద్యోగాలు కల్పించామన్న సంతృప్తి, సంతోషం కలిగేవని చెప్పారు. అయితే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వ అసమర్థత కారణంగా సంస్థ కార్యకలాపాలు ముందుకు సాగలేదు. 20వేల మందికి ఉద్యోగాలు కల్పించా ల్సిన సంస్థ కేవలం 4500మంది వద్దనే >>2

## మంకీ పాక్స్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తం

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ దేశాలను భయాందోళనకు గురిచేస్తున్న మంకీ పాక్స్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది.ఈ వ్యాధికి సంబంధించి గ్రామీణ స్థాయి నుంచి జాతీయ ఆరోగ్య సంస్థ ద్వారా విస్తృత ప్రచారం చేస్తోంది. ఇందుకు సంబంధించి ఏపీ వైద్య ఆరోగ్యశాఖకు కీలకాదేశాలు జారీ చేసింది. దాంతో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ఈ విషయంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. మంకీపాక్స్ గురించి క్షేత్రస్థాయి నుంచి ప్రజలకు అవగాహన కలిగిస్తుంది. దద్దుర్లు ఉన్న రోగులను గుర్తించి, వారికి వైద్యం అందించడానికి ఐసోలేషన్ వార్డులు సిద్దం చేయాలని అధికారులకు ఆరోగ్యమంత్రిత్వశాఖ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అలాగే ఢిల్లీలో మూడు నోడల్ ఆస్పత్రులను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. విమానాశ్రయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైతే అనుమానితులకు ఆర్‌టి-పిసిఆర్ వ్యాధి నిర్ధారణ పరీక్షచేయాలని మంత్రిత్వశాఖ ఆదేశించింది. ఆఫ్రికాలో ఈ ఏడాది 18వేలకు పైగా మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయి. పొరుగుదేశం పాకిస్తాన్‌లోనూ మంకీపాక్స్ కేసులు వెలుగుచూశాయి. మంకీపాక్స్ కేసుల్లో మరణాలరేటు 1నుంచి 10 శాతం >>2

21-8pg2exHMNWJQE.qxd:21-8pg2exHMNWJQE.qxd 01/01/01 9:27 AM Page 1





ప్రధాని మోడీ, మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సమక్షంలో మంగళవారం ఒప్పందాలు కుదిరిన దృశ్యం

## అమరావతి నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ సాయం

>> ఎస్ ఇన్ఫ్రా, ట్రంక్ ఇన్ఫ్రా, రాజధాని సంబంధిత ప్రాజెక్టులు, ప్రతిపాదిత ప్రాజెక్టులన్నింటిపైనా సమగ్ర సమాచారాన్ని ఆయా విభాగాలు సిద్ధం చేసేలా నిర్దేశించారు. దాదాపుగా ఆయా శాఖలు నివేదికలన్నీ సిద్ధం చేసినట్టుగా తెలుస్తోంది. అమరావతి రాజధాని ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిగతులను ఇంతకు ముందు వచ్చిన ప్రపంచ బ్యాంకు ఫోర్‌మెన్ బృందం రెండు రోజుల పాటు అమరావతిలో పర్యటించి ప్రాథమిక పరిశీలన జరిపింది. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబుతో కూడా భేటీ అయ్యింది. అమరావతి ప్రణాళికల గురించి బృంద సభ్యులకు చంద్రబాబు వివరించారు. ఈ బృందం వెళ్లిపోయిన వెంటనే రుణాన్ని నిర్ణయించే కీలక బృందం రాకకు సంబంధించిన సమాచారం వచ్చింది. ఈ కమిటీకి సీఆర్‌డీఏ నుంచి ఆయా ప్రాజెక్టుల వారీగా ఎంతెంత నిధులు అవసరమన్న లెక్కలు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రాజెక్టుల వారీగా సీఆర్‌డీఏ కూడా రుణం ఎంత అవసరమన్న లెక్కలను కూడా సంబంధిత విభాగాలతో సిద్ధం చేయిస్తోంది. ఈ నేపథ్యంలో ఏడీబీ-హెచ్‌క్యూ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు మరో పర్యాయం సమావేశం అయ్యే అవకాశం ఉంది.

## ఇక హెచ్‌సిఎల్ విస్తరణ!

>>ఆగిపోయింది. పూర్తిస్థాయి అనుమతులు, రాయితీలు ఇవ్వకుండా నిలిపివేసి ఇబ్బందులు పెట్టారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైంది. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం, మీ కంపెనీ పూర్తిస్థాయి సామర్థ్యంతో కార్యకలాపాల విస్తరణకు సంపూర్ణ సహకారం అందిస్తాం, ఇందుకు అవసరమైన అన్ని అనుమతులను త్వరితగతిన క్లియర్ చేస్తాం, గత ప్రభుత్వంలో పెండింగ్ పెట్టిన రాయితీలు విడతల వారీగా చెల్లిస్తాం. మరో 15,500మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా మీరు పని చేయండి, అందుకు అవసరమైన పూర్తి సహకారం మేము అందిస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఐటీలో వస్తున్న అధునాతన మార్పులకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నందుకు హెచ్‌సిఎల్ సంస్థ ప్రతినిధులను అభినిందించారు.

## 80% రాయితీపై విత్తనాలు అందించండి

>> అచ్చెన్నాయుడు రాయలసీమలోని 8 జిల్లాల వ్యవసాయ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో డిమాండ్ ఉన్న పంటలకు, రైతులు కోరుకునే రకాల విత్తనాలు సిద్ధం చేయడంతో పాటు అటువంటి విత్తనాలకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు అధికారులను ఆదేశించారు. సాగుకు దూరంగా ఉన్న భూముల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు సూచనలివ్వాలని అధికారులకు తెలియజేశారు. ప్రత్యామ్నాయ పంటల వాస్తవ అంచనాలను రూపొందించాలని రైతులకు సాధారణ సాగులో ఆదాయం తగ్గకుండా ప్రత్యమ్నాయ పంటలను సూచించాలని మంత్రి తెలిపారు. రైతులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందన్నారు. కౌలు రైతుల ప్రయోజనాలను పూర్తిగా పరిరక్షిస్తుందన్నారు. విత్తనాలు కచ్చితంగా రైతులకు రాయితీపై ఇవ్వాలన్నారు. ఎక్కడ అలసత్వం ఉండకూడదన్నారు. ఆక్వారంగంలోను ప్రభుత్వం మంచి సంస్కరణలను అమలు చేస్తుందన్నారు. ఆక్వా సాగుదారులకు లాభాలు లభించే విధంగా ఉత్పత్తులకు గిట్టుబాటు ధరను కల్పిస్తోందన్నారు. వ్యవసాయ సంచాలకులు బుడితి రాజశేఖర్ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, ఎస్. డిల్లీరావు ఐఏఎస్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థవారు డా. పాలడుగు సత్యనారాయణ, వ్యవసాయ పరిశోధనా సంచాలకులు మరియు కమీషనర్ కార్యాలయ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ వ్యవస్థలో భారీ సంస్కరణలు

>> ఏ ఉద్దేశంతో పథకం ప్రారంభమైందో ఆ లక్ష్యాన్ని అందుకోవాలి. జిల్లా స్థాయి అధికారుల నుంచి, మండల గ్రామ స్థాయిలో ఉన్న అధికారులు ఈ పథకం పనులు అమలులో బాధ్యత తీసుకోవాలి. ఒక రోజు 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఏ పనులు చేపట్టి అభివృద్ధి చేసుకోవాలో తీర్మానించుకోవడానికి సరైన వేదిక గ్రామ సభ. మీ ఊరికి ఏ పనులు అవసరమో మాట్లాడుకొని తీర్మానించుకొనే అవకాశం దీని ద్వారా ఉంది. అందుకే ఈ నెల 23 వ తేదీన 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించాలని నిర్ణయించాం. 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామాల్లో చేపట్టాల్సిన పనులపై గ్రామ సభలో చర్చించి ఆమోదం తీసుకుంటాం. రెండు రోజుల ముందే గ్రామ సభపై సమాచారాన్ని తెలియజేయాలి. ప్రజల భాగస్వామ్యంతో ఈ సభలు నిర్వహించడం అవసరం. తద్వారా ప్రజలకు వారి గ్రామాల అభివృద్ధిలో భాగమవుతారు. ఉపాధి హామీ పనులు కూలీలు, రైతులకు ఉపయోగపడేలా ఉత్పాదక పెంపొందించేలా ఉండాలి. నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం పనులు నిబద్ధతతో పూర్తి చేయాలి. ప్రజలకు మేలు చేయాలని బలమైన సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోంది. అవినీతి పాల్పడితే ఏ స్థాయి అధికారినైనా వదలం. ప్రతి ఒక్కరిపై క్రమశిక్షన చర్యలు తీసుకుంటాం. బాధ్యతయుతంగా పనిచేసే అధికారులను ప్రోత్సమిస్తాము అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అవసరమైన అన్ని పనులుపైన గ్రామ సభలో కచ్చితంగా చర్చలు జరగాలన్నారు. ఉపాధి హామీపనులకోసం కేంద్రం ఇటీవల రూ.20,080 కోట్ల రూపాయలు కేటాయించిన విషయాన్ని ప్రస్తావిస్తూ కచ్చితంగా ప్రతి వ్యవసాయ కూలీకి వంద రోజులు పని దినాలు ఉండి తీరాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయంనుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 26 జిల్లాల నుంచి జడ్పీ సీఈవోలు, డి.పి.ఓ.లు, డ్వామా పీడీలు, మండలాల్లో ఎంపీడీఓలు, ఈవో పిఆర్డిలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం ఏపీఓలు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది భద్రత కోసం జాతీయ టాస్క్‌ఫోర్స్

>> వ్యక్తం చేసింది. అల్లరిమూకలను ఆసుపత్రిలోకి అనుమతించడం, పైగా విధ్వంసం జరుగుతున్నా చర్యలు తీసుకోలేకపోవడం వంటివాటిని తీవ్రంగా పరిగణించింది. ఎన్టీఎఫ్ ఈ క్రింది మార్గదర్శకాలు అనుసరించాలని కూడా సూచించింది. లింగవివక్ష ఆధారిత హింసను చూడాలని, ఇన్‌టర్న్లు, రెసిడెంట్; నాన్‌రెసిడెంట్ డాక్టర్లకు హుందాగా పని వాతావరణం ఉండేలా చూడాలని, అత్యవసర గదులకు అదనపు సెక్యూరిటీ, ఆయుధాలు తీసుకురాకుండా బ్యాగేజి స్క్రీనింగ్, పరిమితికి మించి రోగుల సహాయకులను అనుమతించ కూడదని, వైద్యులకు రెస్టరూమ్‌లు మహిళలకు వేరుగా ఉండాలని, ముఖకవళికల గుర్తింపుతోకూడిన బయోమెట్రిక్స్ ఉండాలని, ఆసుపత్రుల్లోని అన్ని ప్రాంతాల్లోను తగినంత లైటింగ్ ఉండాలని, అన్ని ముఖ్యప్రాంతాల్లోను సిసిటివి కెమేరాలు ఏర్పాటుచేయాలని, రాత్రి పదినుంచి ఉదయం ఆరు గంటలవరకూ వైద్యనిపుణులకు రవాణా సదుపాయం ఖచ్చితంగా ఉండాలని, సమస్యలు, ఫిర్యాదులు, సంక్షోభాల పరిష్కారానికి వర్క్‌షాపుల నిర్వహణ, త్రైమాసికం వారీగా ఆసుపత్రిలోని భద్రతపై సమీక్షలు చేయాలని, పోలీస్‌ఫోర్స్‌ను అదనంగా ఏర్పాటు చేయాలని, వైద్యసంస్థలకు పోష్ చట్ట వర్తించేవిధంగా ఐసిసి ఏర్పాటు కావాలని వైద్య నిపుణులకోసం అత్యవసర నెంబరు కేటాయించాలని ఆదేశించింది. శాంతియుతంగా నిరసన చేస్తున్న ఆందోళనకారులపై దాడులు చేయడాన్ని సహించబోమని పోలీసులపైనా, ప్రభుత్వంపైనా నిరసనలు చేసినంతమాత్రాన వారిపై దాడులను ఉపేక్షించేదిలేదని హెచ్చరించింది. ఎట్టిపరిస్థితుల్లోను ప్రభుత్వ శక్తియుక్తులు వారిపై పనిచేయ కూడదని సుప్రీం హెచ్చరికలు జారీచేసింది. ఎన్టీఎఫ్‌లో సర్జన్ వైస్ అడ్మిరల్ ఆర్ సారిన్, డా. నాగేశ్వర్‌రెడ్డి, డా. ఎం.శ్రీనివాస్, డాక్టర్‌ప్రతిమా మూర్తి, డాక్టర్ గోవర్ధన్ దత్‌పూరి, డాక్టర్ సౌమిత్ర రావత్, ప్రొఫశ్రీసర్ అనితా సక్సేనా, ప్రొఫెసర్ పల్లవి సప్రే, డీన్ గ్రాండ్ మెడికల్ కాలేజ్ ముంబయి, ఎయిమ్స్ న్యూరాలజీ విభాగం నుంచి డాక్టర్ పద్మా శ్రీవాస్తవలను కమిటీలో ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమించింది. కేంద్ర ప్రభుత్వ కేబినెట్ కార్యదర్శి, హోంశాఖ కార్యదర్శి, ఆరోగ్యశాఖ కార్యదర్శి, నేషనల్ మెడికల్‌మిషన్ ఛైర్మన్; నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ ప్రెసిడెంట్‌లు కూడా సభ్యులుగా ఉంటారు. ఈనెల 22వ తేదీకల్లా ప్రగతి నివేదిక అందచేయాలని సుప్రీం సిబిఐని ఆదేశించింది.

పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తర పున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ మాట్లాడుతూ మొత్తం 37 మంది నిందితులను అరెస్టు చేసారని, 50 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసినట్లు తెలిపారు.

## సంక్షేమ హాస్టళ్లలో నిర్లక్ష్యం సహించం

>> చేశారు. ప్రభుత్వ ఆదే శాలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చ రించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, బీసీ గురుకులం కార్యదర్శి కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.



రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం న్యూఢిల్లీలోని వీర్‌భూమి వద్ద నివాళులర్పిస్తున్న రాహుల్ గాంధీ

## మంకీ పాక్స్‌పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తం

>> వరకు ఉంది. డబ్ల్యూహెచ్ ఓ ప్రకారం మంకీపాక్స్ వైరస్ మనిషి శరీరం లోపలికి ప్రవేశించిన తర్వాత 1 నుంచి 21 రోజుల్లో ఎప్పుడైనా లక్షణాలు బయటపడవచ్చు. పొక్కులు, జ్వరం , గొంతు ఎండిపోవడం తల, కండరాల నొప్పులు వెన్ను నొప్పి నిస్సత్తువ వంటివి సాధారణంగా కనిపిస్తాయి. ఇవి దాదాపు 2 నుంచి 4 వారాలపాటు కొనసాగవచ్చు. ఇది సదరు వ్యక్తి ఇమ్యూనిటీ పవర్‌పై ఆధారపడి ఉంటుంది. కొంతమందికి నోరు, కళ్లు, గొంతు, ప్రైవేట్ భాగాలపై పొక్కులు రావొచ్చు. మంకీపాక్స్ లాగా కనిపించే దద్దుర్లు ఉన్న వ్యక్తుల దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్త పడాలి. మంకీపాక్స్ వైరస్ సోకిన జంతువు లేదా వ్యక్తితో సంబంధం ఉన్న బట్టలు దుప్పట్లు లేదా ఇతర వస్తువులను తాకకుండా చూసుకోవాలి. అదేవిధంగా ఎప్పటికప్పుడు సబ్బు నీటితో చేతులను శుభ్రంగా వాష్ చేసుకుంటూ ఉండాలి. ఒకవేళ చేతులు కడుక్కోవడానికి ఆల్కహాల్ ఆధారిత హ్యాండ్ శానిటైజర్‌ని యూజ్ చేయాలి. చివరగా దీని బారిన పడకుండా ఉండాలంటే ఈ వ్యాధి లక్షణాలను తెలుసుకొని, అప్రమత్తంగా ఉండాలి. మంకీపాక్స్‌కు సంబంధించిన లక్షణాలు కన్పించినా, తక్షణం సమీప వైద్యశాలల్లోను, వైద్యఆరోగ్యశాఖ కార్యకర్తలకు సమాచారం అందించాలని ఏపీ వైద్యఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముప్వా తిరుమల కృష్ణబాబు తెలిపారు.

## పోలవరానికి కొత్త డీపీఆర్ ఆమోదమే కీలకం

>> ఉంది. తొలి దశ డీపీఆర్‌ను ఆమోదించే క్రమంలో గత ప్రభుత్వంలో చర్చల సందర్భంగా నాటి కేంద్ర ఆర్థికశాక కార్యదర్శి సోమనాథ్ పోలవరం ప్రాజెక్టుకు ఒక ముందు కొత్తగా మరో డీపీఆర్ ఆమోదించబోమని పేర్కొన్నట్లు తెలిసింది.

## తుమ్మా విజయ్‌కుమార్‌పై విచారణ పూర్తి

**విజయవాడ.ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సమాచార పౌర సంబంధాల శాఖ మాజీ కమీషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డిపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ విభాగం విచారణ పూర్తి చేసింది. సంబంధిత ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అధికారాన్ని దుర్వినియోగం చేసి గత అయిదేళ్లలో ఆయన పలు అవకతవకలకు పాల్పడ్డారని, నిబంధనలు ఉల్లంఘించారని నివేదిక ఆరోపించినట్లు సమాచారం. అప్పటి ప్రభుత్వ అనుకూల సామాజిక మాధ్యమ విభాగాల్లో పనిచేసిన వారికి ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు చెల్లించడం, నిధుల దారి మళ్ళింపు తదితరంశాలపై నివేదికల పొందుపరిచినట్లు తెలిసింది. విజయ్‌కుమార్‌రెడ్డితో పాటు మరి కొందరు అధికారుల ప్రమేయంపైనా నివేదికలో వివరించారు. తుమ్మా విజయకుమార్‌రెడ్డి ప్రభుత్వం హరిచాణా ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్నట్లు సమాచారం. తుమ్మాపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా తగిన దర్యాప్తు జరిపి, కఠినచర్యలు తీసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా ఆదేశించినట్లు సమాచారం.

సమాచార శాఖలో తమ్మా పని తీరుపై అసెంబ్లీ సమావేశాల్లో అధికార పార్టీ శాసనసభ్యుడు తెనాలి శ్రావణ్‌కుమార్ పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ సందర్భంలో తుమ్మాపై విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 101463
2nd Prize Rs.7000/- 02064
3rd Prize Rs.3500/-
13704 38450 46529 66113 66193
72889 80114 82908 84565 92443
4th Prize Rs.200/-
0060 0407 3015 3584 3977
5383 5751 7290 8307 9597
5th Prize Rs.100/-
0448 1184 1537 1546 4602
5132 5438 7134 8519 9780
6th Prize Rs.50/-
0095 1230 2827 4746 6760 8597
0150 1406 2888 4947 6805 8600
0179 1620 2912 4977 6846 8824
0331 1636 3014 5200 6974 9140
0348 1741 3205 5205 7107 9260
0396 2035 3405 5325 7268 9294
0530 2065 3473 5347 7319 9371
0589 2312 3484 5410 7411 9466
0606 2344 3532 5727 7546 9475
0618 2374 3633 5743 7566 9501
0674 2511 3723 5861 7633 9569
0785 2614 4134 6028 7635 9572
0834 2639 4229 6053 7780 9689
1000 2775 4275 6085 7843 9715
1018 2776 4465 6392 8073 9991
1045 2781 4613 6624 8300
1174 2805 4724 6688 8304

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 606877
2nd Prize Rs.7000/- 19992
3rd Prize Rs.3500/-
00190 15146 26395 31466 62603
65948 85834 91194 96960 99512
4th Prize Rs.200/-
0012 0290 0372 1608 2939
3459 6101 6574 7853 8534
5th Prize Rs.100/-
1031 1640 2731 3224 4348
5462 6119 8273 8510 9143
6th Prize Rs.50/-
0128 1812 3567 5683 7390 8681
0253 1835 3568 5746 7409 8771
0311 1878 3665 5779 7448 8850
0429 2028 3808 5853 7539 8880
0617 2113 3880 5930 7624 8935
0619 2223 3982 6297 7803 8967
0677 2440 4401 6374 7899 9028
0783 2454 4430 6462 8059 9267
0956 2480 4485 6561 8060 9348
1010 2520 4495 6573 8097 9473
1049 2656 4789 6657 8241 9574
1058 2850 4990 6664 8283 9589
1167 2903 5143 6841 8423 9607
1221 3112 5277 6857 8477 9775
1413 3160 5549 7167 8505 9912
1661 3243 5584 7365 8661
1693 3402 5632 7368 8666

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 098941
2nd Prize Rs.7000/- 09523
3rd Prize Rs.3500/-
05901 43847 52570 52753 63767
64514 66033 82850 92114 93982
4th Prize Rs.200/-
0146 1536 2096 2678 3602
5345 5878 6135 6669 9872
5th Prize Rs.100/-
0177 0270 1953 3018 3313
3341 3668 3881 6951 7524
6th Prize Rs.50/-
0083 2503 3896 5452 6271 8312
0195 2549 4012 5488 6570 8314
0562 2863 4094 5515 6642 8479
0620 3100 4152 5549 6887 8574
1252 3214 4252 5637 7243 8715
1271 3274 4423 5787 7708 8900
1293 3275 4507 5818 7747 8965
1296 3367 4522 5844 7922 8974
1470 3415 4824 5879 7926 9190
1474 3500 4938 5899 7937 9250
1707 3575 4980 5924 8024 9300
1735 3578 5106 5942 8067 9381
1829 3587 5227 5991 8172 9738
1850 3596 5232 6176 8220 9924
1958 3599 5347 6238 8262 9935
2402 3673 5394 6260 8263
2448 3812 5442 6268 8266

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 195289
2nd Prize Rs.7000/- 91233
3rd Prize Rs.3500/-
10182 11980 26607 30756 38242
55972 60015 78402 85021 96044
4th Prize Rs.200/-
0603 0734 2006 2805 3553
3683 4495 8589 8603 9435
5th Prize Rs.100/-
0344 2032 2250 2737 5542
6072 6110 6811 7182 8836
6th Prize Rs.50/-
0346 1567 2912 4998 6767 8612
0348 1631 2954 5118 6781 8859
0441 1650 3158 5335 7053 8948
0456 1719 3192 5389 7059 9123
0751 1773 3569 5494 7325 9368
0752 1838 3571 5659 7433 9418
0796 1839 3888 5727 7583 9423
0822 1974 3926 5730 7585 9443
0829 1975 3959 5864 7597 9446
0965 2125 4074 5917 7828 9569
1059 2170 4280 6128 7854 9633
1116 2208 4282 6364 8007 9659
1175 2290 4456 6375 8206 9907
1188 2315 4642 6387 8316 9932
1240 2492 4686 6449 8413 9939
1286 2536 4863 6551 8416
1390 2797 4869 6650 8531

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 741744
2nd Prize Rs.7000/- 09436
3rd Prize Rs.3500/-
12116 31502 31618 38259 43676
46406 50896 55138 56171 78851
4th Prize Rs.200/-
0562 2084 2889 3040 4387
4435 4570 6070 7425 9469
5th Prize Rs.100/-
0759 0875 1241 4119 5529
6283 7230 7751 8991 9003
6th Prize Rs.50/-
0249 2242 4194 5516 7333 8909
0368 2249 4339 5605 7371 9005
0423 2617 4382 5806 7374 9031
0449 2681 4455 5875 7415 9059
0459 2951 4478 5998 7518 9243
0543 3235 4506 6160 7681 9255
0557 3254 4521 6188 7726 9288
0858 3303 4608 6242 7737 9355
1009 3306 4688 6337 7771 9592
1035 3474 4691 6469 7938 9596
1529 3588 4740 6527 8119 9736
1791 3592 5002 6618 8258 9803
1870 3716 5055 6649 8345 9815
1894 3721 5177 6916 8630 9856
2009 3796 5238 6977 8646 9948
2012 3803 5243 7109 8815
2043 3957 5336 7287 8837

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 997943
2nd Prize Rs.7000/- 20747
3rd Prize Rs.3500/-
20872 37821 41793 43820 61703
64456 78473 78566 87268 96999
4th Prize Rs.200/-
2227 2333 2526 3461 4971
5410 7297 7422 8878 9058
5th Prize Rs.100/-
3012 4387 5163 5416 5629
6334 8462 8478 8787 8969
6th Prize Rs.50/-
0270 2580 4223 5869 6850 8595
0324 2795 4425 6015 6920 8640
0329 2877 4467 6091 6949 8698
0485 2897 4563 6095 7075 8715
0699 3015 4630 6120 7155 8844
1174 3102 4669 6127 7458 8893
1548 3243 4731 6152 7486 9090
1561 3395 4760 6208 7519 9096
1646 3471 4803 6268 7561 9142
1660 3539 4843 6341 7577 9143
1982 3604 4877 6424 7594 9240
2134 3688 4991 6428 7846 9330
2139 3717 5012 6517 7961 9336
2198 3984 5122 6528 8049 9702
2270 4141 5400 6542 8192 9901
2346 4151 5548 6661 8233
2508 4208 5819 6745 8490

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 869916
2nd Prize Rs.7000/- 84956
3rd Prize Rs.3500/-
05864 45441 59433 63895 70430
70699 79814 90116 90580 96180
4th Prize Rs.200/-
0005 0963 1124 2164 2725
3887 4833 6185 7234 7910
5th Prize Rs.100/-
0164 0662 0696 1341 3080
3686 4304 6409 7119 7979
6th Prize Rs.50/-
0109 1364 2982 5130 7241 8705
0128 1381 3160 5252 7363 8784
0212 1422 3197 5432 7399 8840
0224 1472 3222 5511 7477 8872
0295 1474 3393 5676 7553 8956
0453 1477 3583 6195 7603 9048
0619 1599 3627 6203 7768 9097
0723 1715 3689 6212 7785 9256
0742 1831 4046 6599 8137 9440
0834 1970 4157 6871 8228 9443
0844 2142 4277 6960 8342 9488
0873 2177 4453 6973 8380 9599
0913 2363 4599 7051 8398 9923
0973 2502 4622 7134 8409 9962
1133 2677 4652 7184 8455 9969
1148 2912 4867 7214 8469
1167 2930 4894 7216 8581

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 939331
2nd Prize Rs.7000/- 43822
3rd Prize Rs.3500/-
11248 21685 29175 41777 59052
81589 83617 85038 90062 91406
4th Prize Rs.200/-
0379 1143 3086 4550 6104
6144 6574 7951 8582 9202
5th Prize Rs.100/-
1076 1155 3287 4513 4521
7315 8655 8910 9038 9185
6th Prize Rs.50/-
0168 1843 3488 4866 6267 7690
0205 1853 3559 4880 6311 7773
0267 1944 3654 5093 6432 7940
0367 1986 3797 5196 6626 7947
0612 2128 3895 5292 6685 7975
0719 2206 4091 5405 6697 8353
0742 2234 4160 5407 6736 8471
0964 2733 4172 5472 6817 8533
1068 2829 4183 5488 6952 8760
1194 2952 4221 5584 7094 8880
1378 3113 4237 5826 7138 8888
1429 3131 4354 5934 7248 9246
1463 3245 4433 5960 7507 9305
1481 3248 4795 6085 7533 9471
1521 3413 4813 6134 7571 9806
1550 3437 4824 6137 7609
1765 3443 4865 6168 7631

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 346804
2nd Prize Rs.7000/- 54901
3rd Prize Rs.3500/-
00842 01010 05816 37436 45872
50106 53617 58684 67686 82960
4th Prize Rs.200/-
1274 1931 2351 2380 3198
4661 7068 7589 8248 9571
5th Prize Rs.100/-
1265 1403 1458 3530 3925
4164 4869 5827 5921 9101
6th Prize Rs.50/-
0143 1759 2987 4410 7198 8841
0253 1866 3379 4848 7297 8912
0415 1883 3512 4881 7505 8920
0485 1905 3536 4943 7517 8991
0596 1974 3567 4990 7522 9238
0646 2021 3578 4998 7569 9258
0819 2037 3706 5074 7696 9304
0891 2058 3812 5257 7791 9429
0921 2127 3848 5616 7819 9503
0943 2281 3941 5708 8016 9564
1229 2307 4000 6018 8103 9573
1348 2373 4059 6466 8243 9576
1388 2392 4073 6776 8528 9702
1397 2512 4169 6872 8544 9788
1452 2602 4194 7055 8582 9932
1533 2734 4270 7082 8625
1630 2809 4353 7155 8722

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 352146
2nd Prize Rs.7000/- 10687
3rd Prize Rs.3500/-
09294 25612 28142 33556 40331
43131 56161 74411 85273 88585
4th Prize Rs.200/-
1113 1494 3726 4808 5401
7201 7836 8187 8971 9442
5th Prize Rs.100/-
0580 0696 1047 1587 2681
2813 4631 8188 8372 9553
6th Prize Rs.50/-
0176 1716 2809 5279 6866 8621
0303 1775 3100 5319 7031 8661
0343 1906 3376 5385 7103 8673
0391 1998 3466 5470 7121 8871
0448 2040 3779 5540 7154 9051
0648 2061 3829 5546 7170 9160
0735 2080 3831 5730 7307 9287
0777 2228 4072 5780 7366 9451
0782 2331 4078 6273 7488 9507
0795 2341 4602 6409 7712 9518
0992 2455 4691 6441 7973 9711
1134 2495 4799 6531 8117 9717
1188 2601 4915 6532 8137 9733
1205 2602 4993 6534 8140 9774
1249 2657 5130 6551 8153 9872
1362 2694 5259 6620 8295
1692 2753 5274 6639 8325

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 598697
2nd Prize Rs.7000/- 87693
3rd Prize Rs.3500/-
19373 19842 21742 32483 32756
43189 54947 65363 65966 76456
4th Prize Rs.200/-
1275 2134 5074 5441 7261
7703 7781 8202 8530 9154
5th Prize Rs.100/-
0233 0242 3902 4563 4935
5536 6194 7739 9570 9605
6th Prize Rs.50/-
0071 1840 3997 5617 7446 8402
0250 2016 4025 5836 7466 8517
0401 2054 4137 5866 7570 8593
0512 2238 4368 5941 7588 8617
0651 2291 4562 6151 7657 8658
1027 2377 4573 6152 7698 8877
1033 2431 4599 6201 7765 8932
1044 2453 4871 6217 7803 9101
1076 2621 4917 6271 7815 9190
1140 2690 4922 6429 7969 9319
1144 2790 4928 6847 7985 9391
1199 2794 5049 6970 8055 9577
1325 3195 5156 6990 8108 9617
1391 3364 5173 7109 8261 9682
1652 3398 5359 7175 8332 9864
1689 3506 5439 7194 8335
1718 3596 5489 7417 8342

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 153327
2nd Prize Rs.7000/- 75917
3rd Prize Rs.3500/-
18209 29595 29730 31885 42634
53728 64949 75312 86650 97540
4th Prize Rs.200/-
1330 2021 2116 3570 4318
5892 7173 9223 9436 9843
5th Prize Rs.100/-
0329 2664 3219 3826 4308
5151 5961 6160 6462 8820
6th Prize Rs.50/-
0003 1776 3791 5144 6634 8873
0119 1979 3883 5198 7015 9029
0273 2050 3899 5253 7058 9038
0398 2354 4024 5297 7211 9103
0438 2430 4238 5400 7478 9228
0625 2451 4261 5524 7496 9233
0636 2584 4468 5578 7597 9276
0677 2602 4493 5640 7727 9317
0733 2680 4530 5777 7740 9507
0782 2824 4591 6011 7809 9557
0856 2885 4598 6116 7842 9591
1019 2968 4701 6118 7948 9738
1030 3109 4796 6435 8042 9768
1215 3273 4845 6489 8083 9828
1253 3534 4971 6498 8185 9895
1524 3646 5043 6599 8456
1586 3750 5112 6621 8798

## ఎపి హైకోర్టులో డీఎస్‌జీగా పసల పొన్నారావు



**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ హైకోర్టులో కేంద్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించేందుకు డిప్యూటీ సొలిసిటర్ జనరల్ గా న్యాయవాది పసల పొన్నారావు నియమితులయ్యారు. కేంద్ర న్యాయశాఖ సోమవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. పొన్నారావు మూడేళ్లపాటు ఈ పదిలో కొనసాగుతారు. సోమవారం సాయంత్రం హైకోర్టు ప్రాంగణంలోని తన ఛాంబర్లో పొన్నారావు సతీమణి మహాలక్ష్మితో కలిసి పూజలు చేసి, బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పలువురు న్యాయవాదులు పొన్నారావును శాలువాతో సత్కరించారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి డీఎస్‌జీగా నియమితులవడం హైకోర్టు చరిత్రలో ఇదే తొలిసారి. పొన్నారావు స్వగ్రామం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం వీఎం పల్లి. పసల మహాలక్ష్మమ్మ మోహన్‌రావు దంపతులకు జన్మించారు. 2005లో న్యాయవాదిగా పేరు నమో దు చేసుకొని అప్పటి నుంచి ప్రాక్టీసులో క్రియాశీలకంగా ఉన్నారు. పలు సంస్థలకు స్టాండింగ్ కౌన్సిల్‌గా వ్యవహరించారు.

## ఎపిలో సిబిఐ విచారణకు సాధారణ అనుమతి,గెజిట్ నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సీబీఐ విచారణ పరిధిని విస్తరిస్తూ ప్రభుత్వం కొనసాగింపు ఉత్తర్వులు పెంచింది. ఇందుకు అనుగుణంగా నోటీఫికేషన్‌ను జారీ చేసిది ఢిల్లీ ప్రత్యేక ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం 1946 సెక్షన్ ప్రకారం విచారణ పరిధిని పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ విచారణకు సాధారణ సమ్మతినిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. సీబీఐ పరిధిలో నిర్దేశించిన నేరాల విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సాధా రణ అనుమతినిచ్చింది. కేంద్ర ప్రభుత్వ ఉద్యో గులు, ప్రభుత్వ రంగసంస్థల్లో అవినీతికి పాల్ప డిన ఉద్యోగులపై నేరుగా విచారణ చేసేందుకు అనుమతినిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు విషయంలో ప్రభుత్వ అనుమతితోనే విచారణ చేపట్టేలా నోటిఫికన్ విడుదల చేసింది.

## ఆసుపత్రుల్లో విజిటర్ల సంఖ్యపై పరిమితి విధించండి

### వైద్యుల భద్రతపై సుప్రీం కీలక సూచనలు!

**న్యూఢిల్లీ,ఆగస్టు 20:** బెంగాల్ హత్యాచార ఘటన వేళ వైద్యుల భద్రతపై ఆసుపత్రులకు సుప్రీం కీలక సూచనలు చేసింది. దేశవ్యాప్తంగా సంచనలం సృష్టించిన కోల్‌కత్తా వైద్యురాలి హత్యాచార ఘటన కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది భద్రత విషయమై ఆసుపత్రులు తీసుకోవాల్సిన చర్యలు ప్రతిపాదించింది. అలాగే నిరసన వ్యక్తం చేస్తోన్న వైద్యులు తిరిగి వీధుల్లోకి రావాలని ఈ సందర్భంగా కోరింది. సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు ఘటన జరిగిన ఆర్‌జీ కార్ ఆసుపత్రి వద్ద భద్రత కల్పించాలని ఆదేశించింది. ఆసుపత్రుల్లో అత్యవసర సేవలలు అందించే గది వద్ద అదనపు భద్రతా ఏర్పాట్లు అవసరం కావొచ్చు, ఆసుపత్రుల్లో ప్రమాదకరవస్తువులు రాకుండా బ్యాగేజీ స్క్రీనింగ్ చేయలి. పేషంట్లు కాకుండా లోపలికి వచ్చే విజటర్స్ సంఖ్యపై పరిమితి ఉండాలి. రద్దీని నిర్వహించడానికి సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి, లింగంలో సంబంధం లేకుండా వైద్యులు, నర్సులకురెస్ట్ రూమ్‌ల వసతి కల్పించాలి. అక్కడ బయోమెట్రిక్, షేషియల్ రికగ్నిషన్ ఏర్పాట్లు ఉండాలి, ఆసుపత్రి ప్రాంగంలోని అన్ని ప్రాంతాల్లో సరిపడా వెలుతురు ఉండాలి. అలాగే సీసీ కెమెరాలను అమర్చాలి, రాత్రి పది నుండి తెల్లవారు జామున ఆరుగంటల మధ్య రవాణా సదుపాయం కల్పించాలి. బాధ ,సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వర్క్‌షాపులను నిర్వహించాలి.

భద్రతా ఏర్పాట్లకుసంబంధించి ప్రతిమూడు నెలలకొకసారి ఆడిట్ చేపట్టాలి. వైద్యసంస్థలకు వర్తిస్తుంది కాబట్టి అంతర్గత ఫిర్యాదు కమిటీని ఏర్పాటు చేయాలి. వైద్య నిపుణులకు అత్యవసర పరిస్థితుల కోసం హెల్ప్‌లైన్ నెంబర్స్ అందుబాటులో ఉంచాలి. 'మహిళలు ఉద్యోగాలకుప వెళ్లే పరిస్థితి లేకపోతే.. పనిచేసే ప్రదేశంలో భద్రత లేకపోతే వారికి మనం సమానత్వాన్ని నిరాకరిస్తున్నట్టే. ఈ రోజుల్లో చాలా మంది యువ డాక్టర్లు 36 గంటలు ఏకధాటిగా పనిచేస్తున్నారు. వారికి పని ప్రదేశంలో భద్రత కల్పించడం కోసం ఓ జాతీయ ప్రొటోకాల్‌ను రూపొందించడం అత్యవసర్షం అని విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. వైద్యుల భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై మూడు వారాల్లోగా మధ్యంతర నివేదిక ఇవ్వాలని ధర్మాసనం ఈ కమిటీని సూచించింది. అలాగే రెండు నెలల్లోగా తుది నివేదిక సమర్పించాలని వెల్లడించింది.

## వారం - వర్జ్యం

తేది : 21-08-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
విదియ సా.5.07,
పూర్వాభాద్ర రా.12.33,
వర్జ్యం ఉ.8.51-10.17,
దు.ఉ.11.54-12.45,
శుభసమయం : ఉ.5.30-6.15,
సా.5.20-6.00,
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**వృషభం :** కళాకారులు, రాజకీయ నాయకులు సన్మానాలు, సత్కారాలు పొందుతారు. వస్తులాభం.

**మిథునం:** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. ఆర్థిక పరిస్థితి గతం కంటే మెరుగు పడుతుంది.

**కర్కాటకం :** వివాదాలకు, కోప తాపాలకు దూరంగా వుండటం అన్ని విధాల మంచిది. సోదరుల కలయిక.

**సింహం:** సన్నిహితుల సాయంతో పనులు పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకవ చాలా అవసరం.

**కన్య :** సంతానానికి అన్ని విధాలా బాగుంటుంది. సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** విద్యార్థులకు, నిరుద్యోగులకు అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

**వృశ్చికం:** సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** పారిశ్రామిక, కళారంగాల లోని వారికి ప్రభుత్వం నుండి కీలక సమాచారం అందుతుంది.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. భూములు క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కుంభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**మీనం:** సంతానం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సంఘంలో గౌరవ మర్యాదలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

21-8Pg3exHMNWJQE.qxd:21-8Pg3exHMNWJQE.qxd 01/01/01 7:48 AM Page 1



# బిసి వెల్ఫేర్ హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



**- రాష్ట్ర బిసి సంక్షేమ,చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత**

**సచివాలయం,ఆగస్టు 20,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బిసి వెల్ఫేర్ హాస్టళ్ళు, గురుకులాల నిర్వహణలో అధికారులు,వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బిసి సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. రాష్ట్ర సచివాలయంలోని నాలుగో బ్లాక్‌లో ఉన్న తన కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖాధికారులతో మంగళవారం ఆమె సమావేశమయ్యారు. హాస్టళ్ళల్లో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఆహారం హాస్టల్లోనికి రానివ్వొద్దన్నారు.విద్యార్థులను కూడా బయటకు వెళ్ళకుండా చూడాలన్నారు.హాస్టళ్ళ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.సురక్షితమైన నీటినే తాగునీటిగా అందించాలన్నారు.ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం...రుచికరమైన భోజనం,అలాహారం అందించాలన్నారు. పాడైపోయిన, పాచిపోయిన ఆహారాన్ని విద్యార్థులకు అందివ్వొద్దన్నారు. వార్డెన్లు రాత్రిళ్ళు హాస్టళ్ళలోనే బస చేయాలని మంత్రి తెలిపారు. జిల్లా అధికారులు అధికారులు ఎప్పటికప్పుడు హాస్టళ్ళను సందర్శిస్తూ...కిందిస్థాయి సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఉండాలని మంత్రి స్పష్టంచేశారు.ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యాంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు.ఈ సమావేశంలో బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున,బిసి గురుకులం కార్యదర్శి కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.

## బావిలో దూకి ఇద్దరు యువతులు ఆత్మహత్య

**పాచిపెంట (ఉమ్మడి విజయనగరం జిల్లా) ఆగస్టు 20 ప్రభాతవార్త :** ఉమ్మడి విజయనగరం జిల్లా పాచిపెంట మండల పరిధిలోని బొర్రమామిడి పంచాయతీ బొడ్డపాడు గ్రామంలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. నేల బావిలో దూకి ఇద్దరు యువతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బొడ్డపాడు గ్రామానికి చెందిన సి.బి నంబరమ్మ (24) అనే మహిళకు అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో కొద్ది రోజుల క్రితం వివాహం కుదిరింది. అయితే ఇటీవల ఆ వివాహ సంబంధం తప్పిపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన సంబరమ్మ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని తనతో పాటు తన ఇంట్లో నివాసం ఉంటున్న వరసకు చెల్లి అయిన లక్ష్మి (18)తో చెప్పింది. నువ్వు లేకపోతే నేను కూడా బతకలేనని ఇద్దరం కలిసి చనిపోదామని లక్ష్మి చెప్పడంతో సోమవారం అర్ధరాత్రి ఒక చున్నీని చేతులకు కట్టుకుని బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతదేహాలను వెలికి తీసి శవ పంచనామా నిమిత్తం సాలూరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్.ఐ నారాయణరావు పేర్కొన్నారు. గిరిజన యువతుల ఆత్మహత్యతో చుట్టుపక్కల గిరిజన గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## 30లోపు పెండింగ్ పత్రాలు సమర్పించాలి

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** బీఎస్సీ నర్సింగ్ జీఎన్ఎం విద్యార్థులు పెండింగులో ఉన్న సర్టిఫికెట్‌లను ఈ నెల 30 లోపు సమర్పించాలని ఏపీ నర్సెస్, మిడ్‌వైఫ్ కౌన్సిల్ ఓ ప్రకటనలో కోరింది. హిమ్స్. ఎపి.ఎన్ఐసి.ఇన్ వెబ్‌సైట్‌లోని జాబితాను పరిశీలించి అవసరమైన పత్రాలను ఏపీఎన్ఎంసీ కార్యాలయానికి వ్యక్తిగతంగా లేదా పోస్టుద్వారా పంపించాలని పేర్కొంది.

## డ్వాక్రా సంఘాల ద్వారా చెత్తతో బయోగ్యాస్

### మంత్రి కొండపల్లి ఆదేశం



**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వివిధ రకాలుగా వచ్చే చెత్త నుంచి డ్వాక్రా సంఘాల ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారిత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. ఇందుకోసం ముందుగా ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని, బయోగ్యాస్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అక్కడ ప్రాథమికంగా ఎదురయ్యే సవాళ్లను అధిగమించిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో డ్వాక్రా సంఘాల ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తి చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ మేరకు విజయవాడలోని సెర్ప్ కార్యాలయంలో మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహిళా ప్రయోజనాలను అన్నింటిని సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమలు చేస్తామని తెలిపారు.డ్వాక్రా సంఘాల పటిష్టతతో ప్రభుత్వ మహిళలకు అందించనున్న సంక్షేమ కార్యక్రమాలను అమలులోకి తీసుకొస్తామన్నారు.

## రాష్ట్ర చలనచిత్ర, నాటక, టివి రంగాభివృద్ధిసంస్థ చైర్మన్‌గా నాగబాబు!

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ చలనచిత్ర,నాటక,టీవీరంగాభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి కొణిదేల నాగేంద్రబాబు(నాగబాబు)వరించే అవకాశాలు అధికంగా ఉన్నట్లు సమాచారం. ఏపీలో నామినేట్ పదవుల కేటాయింపు సీఎం నారా చంద్రబాబు సమక్షంలో కీలక కసరత్తు జరిగింది. నామినేట్ పదవుల్లో టీడీపీ.జనసేన, బీజేపీలకు ప్రాధాన్యతను కల్పించాలని నిర్ణయించారు. జనసేన అధినేత,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,బిజెపి ఏపీ చీఫ్ పురందేశ్వరి,మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు కొన్ని పేర్లను ప్రతిపాదించారు.ఒక రకంగా నామినేటెడ్ పోస్టుల తొలి జాబితా పూర్తయినట్లేనని చెబుతున్నారు.జాబితాను సీఎం చంద్రబాబు ఈ రాత్రికి, రేపు విడుదల చేసే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో జనసేన ప్రధాన కార్యదర్శి,గుణచిత్ర నటుడు నాగేంద్రబాబు కీలకపదవి లభించనున్నట్లు ఎన్‌డీఏ వర్గాల్లో కథనాలు వెలుగులోకి వస్తున్నాయి.ఏపీ చలనచిత్ర,నాటక,టీవీరంగాభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి నాగబాబును వరించనున్నట్లు ఆ కథనాలు చెబుతున్నాయి.నాగబాబు మెగా స్టార్ ఒకప్పటి కేంద్రమంత్రి చిరంజీవి సోదరుడు.పవన్ కల్యాణ్ ఆయనకు తమ్ముడు,2014లో జనసేన పార్టీ ఏర్పడిన దగ్గర నుంచి పవన్ కల్యాణ్‌కు అండగా ఉంటున్నారు.2019లో నరసాపురం నుంచి లోక్‌సభకు పోటీ చేసి.
కొద్దిపాటి తేడాతో ఓటమి పాలయ్యారు.మొన్నటి సార్వత్రి ఎన్నికల్లో ఆయన అనకాపల్లి నుంచి జనసేన అభ్యర్థిగా లోక్‌సభకు పోటీ చేయాలనుకున్నారు.పొత్తుల్లో భాగంగా ఆ సీటు బిజెపికి కేటాయించడంతో పోటీకి దూరంగా ఉన్నారు.నామినేటేడ్ పదవుల్లో ఆయనకు ప్రాధాన్యత ఉంటుందని,తొలి నుంచి కథనాలు వున్న ఇప్పుడు ఎపీ చలనచిత్ర, నాటక,టీవీ రంగాభివృద్ధి సంస్థ చైర్మన్ పదవికి ఆయనను ఎంపిక చేసారంటున్నారు.

## మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అభ్యర్థనను తోసిపుచ్చిన హైకోర్టు

### నేటికి కేసు విచారణ వాయిదా

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఒంగోలులో ఈ నెల19వ తేదీన నిర్వహించదలచిన మాక్ పోలింగ్ ప్రక్రియను నిలుపుదల కోరుతూ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన అభ్యర్థనపై హైకోర్టు ప్రతికూలరీతిలో స్పందించింది.ఆయన అభ్యర్థనను తోసిపుచ్చింది. ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులివ్వలేమని తేల్చిచెప్పింది. పూర్తి వివరాలు సమర్పించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ విచారణను నేటికి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. అయితే ఈ కేసును నేడు విచారించే సమయంలో ఎన్నికల కమీషన్ తరపు న్యాయవాది పిటిషనర్ వాదన సరికాదన్నారు.దీనిపై ఇప్పటికే ఎన్నికల కమీషన్ మాక్ పోలింగ్‌కు ఆదేశాలు ఇచ్చిందని స్పష్టం చేసారు.ఎన్నికల ఫలితాల్లో రెండు మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థుల వినతి మేరకు ఈవీఎం, వీవీప్యాట్ల తనిఖీ, పరిశీలన చేయవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు బిన్నంగా మాక్ పోలింగ్ నిర్వహించేందుకు వీలుగా 2024 జులై 16న ఈసీ టెక్నికల్ స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను జారీచేసిందని పేర్కొంటూ బాలినేని హైకోర్టులో వ్యాజ్యం వేశారు. దానిని రద్దు చేయాలని కోరారు. పిటిషనర్ తరపు న్యాయవాది ఆలపాటి వివేకానంద వాదనలు వినిపించారు. మాక్ పోలింగ్ నిర్వహణ సుప్రీం తీర్పునకు విరుద్ధంగా ఉందని అన్నారు. ఒంగోలులో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్నారని, ఆ ప్రక్రియను ఆపాలని మంగళవారం పిటిషనర్ తరపు న్యాయవాదులు హైకోర్టును కోరారు. న్యాయమూర్తి స్పందిస్తూ ఈసీ వైఖరి తెలుసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పారు. సుప్రీం కోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరిస్తుంటే దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచించారు.

## రాష్ట్రంలో చలన చిత్రాభివృద్ధికి ముందుకొచ్చిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్

**మంత్రి కందుల దుర్గేష్**



**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగు చలనచిత్రాభివృద్ధికి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు నిర్మాతల మండలి ముందుకొచ్చిందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమ నుంచి ఒక బృందం త్వరలో అమరావతిని సందర్శించనుంది. చిత్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావలసిన సహకారం, ప్రోత్సాహకాలు, అనుమతులు తదితర అంశాలపై ఆ బృందం చర్చించనుంది. ప్రకృతి రమణీయతకు, సుందరమైన ప్రదేశాలకు నెలవైన ఏపీలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, రాష్ట్రానికి రావాలని ఇటీవల తాము లేఖపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సానుకూలంగా స్పందించిందని పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ వివరించారు..

ఏపీలో తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధికి సంసిద్ధతను వ్యక్తం చేస్తూ మంత్రికి సమాధానంగా తిరిగి లేఖ రాసింది. మీ ఆహ్వానం సంతోషాన్ని కలిగించింది. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఎపెక్స్ కమిటీ త్వరలో అమరావతికి రానుంది. ఏపీలో పరిశ్రమ అభివృద్ధికి చర్చించి, ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళదాం. చిత్ర నిర్మాణాలకు ఏకగవాక్ష విధానంలో వివిధ అనుమతులు తదితర అంశాలపై చర్చిద్దాం అని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాసిన లేఖలో వివరించారు. ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

## మరణించిన ఏకలవ్య టీచర్ల కుటుంబాలకు రూ.15లక్షల ఆర్థికసాయం, ఉద్యోగం

**- గుర్తింపులేని పాఠశాలలు,వసతి గృహాలను నడిపే వారిపై కఠిన చర్యలు**

**- రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి

**సచివాలయం,ఆగస్టు 20,ప్రభాతవార్త :** సాలూరు నియోజకవర్గం పాచిపెంట మండలంలో ఏకలవ్య పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు వాగుదాటుతూ మృతి చెందడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపాన్ని తెలియ జేస్తూ ఒక్కొక్క కుటుంబానికి రూ.15లక్షల ఆర్థికసాయం, ఉద్యోగాన్ని ప్రకటించడం జరిగిందని రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ,గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ని పబ్లిసిటీ సెల్లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ మూడురోజుల క్రితం సాలూరు నియోజకవర్గం పాచిపెంట మండలంలో ఏకలవ్య పాఠశాలకు చెందిన మహేష్ (29),ఆర్తి(26) అనే ఉపాధ్యాయులు వాగు దాటుతూ దురదృష్టవశాత్తు మృతి చెందడం జరిగిందన్నారు.నిన్నరాత్రి ఆర్తి పార్థీవ దేహం,ఉదయం మహేష్ పార్థీవ దేహం దొరికాయన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయా పార్థివ దేహాలను విమానంలో తీసుకెళి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు.కేంద్ర సాయంగా రూ.10లక్షలు, రాష్ట్రసాయంగా రూ.5లక్షలు మొత్తం రూ.15 లక్షలను ఒక్కొక్క కుటుంబానికి అందజేయడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఆయా కుటుంబాలకు చెందినవారికి ఉద్యోగం కూడా ఇవ్వడంతోపాటు అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు.అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలోని ప్రైవేటు వసతి గృహంలో ముగ్గురు చిన్నారులు కలుషిత ఆహారానికి మృతిచెందిన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ బాధిత కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఆర్థికసాయాన్ని ప్రకటించడం జరిగిందని మంత్రి తెలిపారు.ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు.

ఆ ప్రైవేటు వసతి గృహంలో ఉన్న విద్యార్థులందర్ని దగ్గర్లోని ప్రభుత్వ వసతి గృహంలో చేర్పించి విద్య నభ్యసించే అవకాశాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు.

## దేశంలో పెరుగుతున్న 'డ్యుయల్ ఇన్‌కం నో కిడ్స్' జంటలు

**విజయవాడ ఆగస్టు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** భార్య భర్తలు ఇద్దరూ ఉద్యోగులు చేస్తూ, సంపాదిస్తూ పిల్లలు వద్దు అనుకుని జంటలు దేశంలోను,రాష్ట్రంలో అధికమవుతున్నాయి.స్దుల జనోత్తత్తి బాగా తగ్గుతుంది.ఇది పెరగాలని రాజకీయ నాయకులు పిలుపునిస్తున్న నేపథ్యంలో అసలు పిల్లలను కనాలి అని అనుకోని జంటల సంఖ్యపెరగడం ఆందోళనకరంగా మారుతుందని సామాజిక సేవా సంస్థలు వ్యాఖ్యానిస్తున్నాయి.భార్య,భర్త ఆదాయపరులై పిల్లలే వద్దుకునే జంటలను డ్యుఅల్ ఇన్‌కం నో కిడ్స్ అని పిలుస్తారు. ఈ జంటలు తమ వ్యక్తిగత లక్ష్యాలు, ఆర్థిక స్వాతంత్ర్యం, ప్రయాణాలు వంటి ఇతర అంశాలపైననే ఎక్కువగా దృష్టి పెడతారు. విదేశాల్లో ఈ జీవనశైలి చాలా కాలంగా ప్రాచుర్యంలో ఉంది. అయితే, తాజాగా లెన్సెట్ సంస్థ చేసిన అధ్యయనం ప్రకారం, భారతదేశంలో కూడా డ్యూఅల్ ఇన్‌కం నో కిడ్స్ జంటల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్టు తెలుస్తోంది. జననాల రేటులో తగ్గుదల ఈ పరిణామం దేశంలోని జననాల రేటును ప్రభావితం చేస్తోంది. 1950 లో భారతదేశంలో సగటున ఒక మహిళకు 6.18 మంది పిల్లలు జన్మించేవారు. అయితే 2021 నాటికి ఈ సంఖ్య 1.91 కి తగ్గింది. ఈ తగ్గుదలకు డ్యూఅల్ ఇన్‌కం నో కిడ్స్ జంటల పెరుగుదలతో పాటు, విద్యా స్థాయి పెరగడం, మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం పెరగడం వంటి అనేక అంశాలు ఉన్నాయి. లాన్సెట్ నివేదిక హెచ్చరిక: లాన్సెట్ నివేదిక ఈ పరిణామం భవిష్యత్తులో భారతదేశానికి పలు సవాళ్లను తీసుకువచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తోంది. వృద్ధ జనాభా పెరగడం కార్మిక శక్తి తగ్గడం, ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరగడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. సామాజిక ఆర్థిక పరిణామాలు డ్యూఅల్ ఇన్‌కం నో కిడ్స్ జంటల పెరుగుదల సామాజిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపుతోంది.

## మహిళలకు రక్షణ కల్పించాలి - రైల్వే ఎంప్లాయిస్ సంఘ్



మహిళా డాక్టర్ అత్యాచార ఘటనను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న రైల్వే ఎంప్లాయిస్ సంఘ్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 20 ప్రభాతవార్త** ప్రభుత్వ కార్యాలయాల్లో, వైద్యాలయాలలో పని చేస్తున్న మహిళా సిబ్బందికి పూర్తి రక్షణ, భద్రతలను కల్పించాలని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి కె.ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ నెల 09న కలకత్తాలోని ఆర్‌జికర్ఓ ఆసుపత్రి లో జరిగిన హత్యాచారం ఘటన కు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాల ని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక రైల్వే డివిజనల్ ఆసుపత్రి వద్ద ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్భయ, దిశ వంటి చట్టాలు అమలులో ఉన్నప్ప టికీ మహిళల పై హత్యాచారాలు ఆగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పని చేస్తున్న కార్యాలయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని రక్షణ భద్రతలను కల్పించాలని ఆయన కోరారు. దోషులకు శిక్ష పడే వరకు తమ పోరాటం, ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు.

# తిరుమల సమాచారం

## కలియుగవైకుంఠంలో 27న గోకులాష్టమి ఆస్థానం - 28న ఉట్లోత్సవం



**తిరుమల,ఆగస్ట్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ద్వాపరయుగంలో శ్రీకృష్ణభగవానుడుగా ఆనాడు తన జన్మదినాన్ని గోపికలు, ద్వారకవాసుల మధ్య వేడుకగా జరుపుకున్నట్లు, కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి చెంత గోకులాష్టమి ఆస్థానం అత్యంత కన్నులపండువగాజరగనుంది. ఈనెల 27వతేదీ మంగళవారం శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. గోగర్భమ్‌డ్యామ్ సమీపంలోని ఉద్యానవనంలో కాళీయమర్ధనుడికివిశేష అభిషేకాలు జరిపిస్తారు. అదేరోజు రాత్రి వెంకన్న ఆలయంలోని బంగారువాకిలిలో ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆరోజు బంగారుసర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పిస్తారు. ఉగ్రశ్రీనివాసమూర్తికి,శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేస్తారు.

**-28న ఉట్లోత్సవం:**

గోకులాష్టమి మరుసటిరోజు ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఆలయ నాలుగుమాఢవీధుల్లో ఉట్లను ఏర్పాటుచేస్తారు. స్థానికులతోబాటు ఆలయ అర్చకులు, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి వేర్వేరు తిరుచ్చిలపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో 28వతేదీ బుధవారం సాయంత్రంఉట్లను కొడుతూ స్వామికి ఆనందం కలిగిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితసేవలు ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది.

## చంద్రబాబు పాలనలో టిటిడి విశేషమైన సేవలు

**- నవంబర్‌లో దివ్యాంగజన్ దివ్యదర్శనానికి టిటిడి సానుకూలత**



**తిరుమల,ఆగస్ట్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మళ్ళీ ముఖ్యమంత్రిగా అనుభవజ్ఞులు, పరిపాలనదక్షత కలిగిన చంద్రబాబునాయుడు రావడంతో ధార్మికసంస్థ టిటిడిలో విశేషమైన సేవలు భక్తులకు అందుతున్నాయని అష్టోత్తరశత చుక్కల చారిటబుల్‌ట్రస్ట్ సంస్థాపక అధ్యక్షుడు వేనుచుక్కల తెలిపారు. టిటిడిలో సామాన్యభక్తులకు సేవలందించడంలో అధికారులు మరింత ముందంజలో ఉంటడం ఆనందంగా ఉందన్నారు. అన్నప్రసాదాల నాణ్యతే గాక లడ్డూప్రసాదం నాణ్యత ఎంతో మెరుగైందన్నారు. హైదరాబాద్‌కు చెందిన అష్టోత్తరశత చుక్కల చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో నవంబర్ 26నుండి 30వతేదీ వరకు జరిగే "దివ్యాంగజన్ దివ్యదర్శనం-నాడునాడు వెంకన్న కడకు"399మంది నిరుపేదలు, దివ్యాంగులతో చేపట్టే యాత్రలో తిరుమలకు వచ్చిన వారికి వసతి, దర్శనం కల్పించాలని టిటిడి ఇఓ జె.శ్యామలరావును కలిసి విజ్ఞప్తిచేయడం జరిగిందన్నారు. వినతిని శ్రద్ధగా వినిపించుకున్న ఇఓ తగిన విధంగా సహకారం అందిస్తామని, ఈ యాత్రలో పాల్గొనేవారికి వసతి, దర్శనం కల్పిస్తామని భరోసా కల్పించారన్నారు. మా యాత్రకు టిటిడి సహకారం అందించనుండటం ట్రస్ట్ అంకితభావ సేవలకు నిదర్శనమని వేనుచుక్కల తెలిపారు. ప్రతినిధులతో కలసి మంగళవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వెలుపల యాత్ర ఏర్పాట్లు గురించి మీడియాప్రతినిధులకు తెలిపారు.

## త్వరలో కర్నూలులో హైకోర్టు బెంచ్

**- రాష్ట్రానికి చంద్రబాబే బ్రాండ్ అంబాసిడర్: మంత్రి భరత్**



**తిరుమల, ఆగస్ట్ 20ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అభివృద్ధివైపు అడుగులు వడివడిగా ముందుకు కదులుతున్నాయని, ఆ దిశలో కర్నూలులో హైకోర్టుబెంచ్ త్వరలోనే ఏర్పాటవుతుందని రాష్ట్రమంత్రి భరత్ తెలిపారు. ఆంధ్రకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచారన్నారు. బాబు ఎక్కడ ఉంటే అభివృద్ధి అక్కడ జరుగుతుందని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే పారిశ్రామికవేత్తలు ఏపిలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తిచూపుతున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ అభివృద్ధి చంద్రబాబు ముందుచూపేనని, ఆయన నాటిన విత్తనమేనని ఉద్ఘాటించారు. మంగళవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు దర్శనం ఏర్పాట్లుచేసి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
నెం. 57/2024-25 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 19.08.2024
2024-25 సం॥నకు ఆపరేషన్ మరియు నిర్వహణ క్రింద పామర్రు నియోజక వర్గం, మొవ్వ మండలం, కాజా గ్రామ పరిధిలో అత్యవసర మరమ్మతులు క్రింద "ఐనంపూడి మేజర్ డ్రైన్ కి.మీ.6.555 పూడికతీత మరమ్మతులు" పనిని చేపట్టుటకుగాను రూ.21.48 లక్షలతో టెండర్లు కోరడమైనది. టెండర్లను తేది: 20.08.2024 ఉ.11.00గం.ల నుండి 03.09.2024 ఉ.11.00గం.ల వరకు దాఖలు చేయగలరు. వివరములను : www.apeprocurement.gov.in లో పొందగలరు. ఫోన్: 9440343540.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, డ్రైనేజ్ డివిజన్, గుడివాడ.
DIPR.No. 13913/CL/Advt/1/1/2022-23 తేదీ: 20.08.2024

ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
INDOSTAR
స్వాధీనత ప్రకటన (నిబంధన 8(1) మరియు (2))

వార్త

దారిద్ర్యం రక్కసి పాదాల కింద అణగారిపోయిన వారి నైపుణ్యం అంత సులభంగా ప్రజ్వరిల్లదు.

-జెవెనిల్

# నిస్పృహలో యువజనం

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీ యువకులే దేశభవిత నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ ఉపన్యాసాలిస్తూ కోట్లాది రూపాయలు వారి సంక్షేమం, అభ్యుదయం కోసం వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు అసంతృప్తి, నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో, నగరాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి రానురాను అత్యంత దయనీయంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగినట్టు ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్లాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేట్ పూర్తి చేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలికి వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టంచేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. నగరాలకు చేరుకొని అర్ధాకలితో జీవనం గడుపుతూ పోటీపరీక్షలకు తయారవుతున్న కోట్లాది మంది విద్యార్థుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. పరీక్షలు ఎప్పుడు జరుగుతాయో తెలియదు, ఫలితాలు ఎప్పుడు వస్తాయో అర్థంకాదు. పరీక్షలు రకరకాల కారణాలతో రద్దు కావడం, వాయిదాలు పడడం, మరింత ఇబ్బందులపాలు చేస్తున్నాయి. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో కొద్దోగొప్పో మేధాశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహంఉంది. సంఘంలో తమకు ఒక స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంగా అర్ధాకలితో అల్లాడిపోతున్నారు. ఏ చిన్న ఆధారం దొరికినా కష్టపడి పనిచేయడానికి వెనుకాడడం లేదు. మొన్న ముంబయిలో చిన్న ఉద్యోగాలకు ప్రకటనలు వస్తే వేలాది మంది క్యూ కట్టారు. ఎందరో పట్టభద్రులైన యువతీయువకులు గ్రామాల్లో రోజువారి కూలీకి పోతున్నారు. అక్కడ వారి స్వగ్రామాల్లో నామోషీగా భావించేవారు నగరాలకు చేరుకొని రాత్రిపూట కూలిపని చేస్తున్నారు. ఇకపోతే మెడికల్ ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చదివిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశీబాట పడుతున్నారు. ఇందుకోసం తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు వ్యయం చేస్తున్నారు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింతగా పెంపొందించుకొని అక్కడే సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్న వారిలో ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానంలో ఉంటే అందులో తెలుగు రాష్ట్రాలు మొదటివరుసలో ఉన్నాయని చెప్పొచ్చు. వీరంతా ఎందుకు వెళ్తున్నారనేది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరు ఇక్కడే సేవలు అందిస్తారనుకున్నా వారికి తగిన వసతులు,వేతనాలు చెల్లించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఇటీవల అమెరికా, ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో పరిస్థితులు ఏమాత్రం ఆశాజనకంగా లేవు. ఐటి రంగంలో ఏర్పడిన సంక్షోభం అక్కడికి వెళ్లినవారు ఉద్యోగాలు లేక సకల అవస్థలు పడుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. అయినా ఆయా దేశాలకు వెళ్లడానికి ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. ఇక దేశంలో నిరుద్యోగుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వయం ఉపాధి పథకాల కింద కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. యువజనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఆ ఉపన్యాసాలు, చేస్తున్న ప్రకటనలను పరిశీలిస్తుంటే దేశంలో యువజన సంక్షేమం ఆశ్చర్యాన్ని గొలిపేలా పయనిస్తున్నదనిపిస్తున్నది. ఎన్ని కోట్ల రూపాయలు వెచ్చించినా యువజనుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నాఇంత నిరుత్సాహం, నిరాశానిస్పృహలు ఎందుకు కలుగుతున్నాయనే అనుమానం రాక తప్పదు. అటు గ్రామాల్లోని యువత, నగరాల్లోని యువత కుల, మత,వర్గ, బేధాలని లేకుండా అందరిలోనూ ఇవి వ్యక్తమవుతున్నాయి. కాగితాల్లోనే కాక వాస్తవాల్లోకి వెళ్లితే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూస్తాయి.ఇవి పాలకులకు తెలియవంటే నమ్మశక్యం కాదు. అసలు యువజన సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలు ఏమేరకు నిజమైన అర్హులకు అందుతున్నాయి? అందులో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రిత పక్షపాతం వంటివి ఎందుకు నిరోధించలేకపోతున్నారు? ఫలితంగా ఎన్నో పథకాలు నిజమైన అర్హులకు అందడం లేదు. డబ్బు, పలుకుబడి ఉన్నవారికే దక్కుతున్నాయనే ఆరోపణలను కొట్టివేయలేం. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న ఏ పథకాలైనా ఏ మేరకు అర్హులకు చేరాయో పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగుచూస్తాయి.ఇటు ఉద్యోగాలు రాక, స్వయం ఉపాధి పథకాలు కళ్లముందే అనర్హుల పాలవుతుంటే నిరాశానిస్పృహలకు లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారు కూడా లేకపోలేదు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచాలి. ప్రధానంగా ప్రభుత్వ వైఖరిలో మార్పు రావాలి. ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నిర్దిష్టకాల పరిమితి, పరీక్షలు ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి. యువజన సంక్షేమ పథకాలను త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు కృషి చేయాలి.

నేను చెప్పవలసింది ఏదో ఉంటే తప్ప నా పెదవులను విప్పను. నాకు ఏదైనా గౌరవం ఉందంటే అందువల్లనే.



స్టీవెన్ సన్

ఇంద్రియపరమైన విషయాలతో ఎంతగా మనిషి తెగతెంపులు చేసుకుంటాడో అంతగా అతడు భగవంతుని పట్ల ఆకర్షితుడవుతాడు.



రమణ మహర్షి

## ప్రజావాక్కు



### పెచ్చుమీరుతున్న మృగజాతులు

ఎన్ని చట్టాలున్నా,కొత్తచట్టాలు వస్తున్నా ఎన్ని ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఉన్నా సత్వర న్యాయానికి నోచుకోని ఎన్నో అత్యాచారాలు ఎన్నో హత్యలు ఎన్నో కనుమరుగవుతున్న ఆత్మహత్యలు మనం చూస్తున్నాం. కోల్‌కత్తా మెడికల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ ఉదంతం నిజంగా మనుషులలో మానవత్వాలు నశించిపోయి క్రూరమృగాలే చాలా మేలేమోఅన్నట్లు ఉందిప్రపంచం. చదువుకున్న క్రూర మృగజాతులు మనుషులలో పెచ్చుమీరిపోతున్నారు.ప్రతీ దారుణ సంఘటనలలోరాజకీయ,వ్యాపార,కుల,మత, ప్రాంతీయ, అభిమానాలు పెరిగిపోయి దారుణంగా హింసకు గురైవారి తల్లిదండ్రుల బాధ్యత న్యాయంకోసం పోరాటం ఎంత దారుణంగా ఉంటుందో ఆ భగవంతునికే ఎరుక. దేశం అంతా ఒక్కటై కూస్తున్నా పట్టించుకోని తీరు మన పాలకులకు తగదు.ప్రతీ భారతీయుడు తన కుటుంబానికి ఇది జరిగితే అన్న ఆలోచన వచ్చి చలిస్తే వాడు మనిషి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### మహిళలకు రక్షణ కల్పించాలి

పనిచేసేప్రదేశాలలోమహిళలకు భద్రతకల్పించాలి. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసులలో పనిచేసే ప్రతి చోట ఉద్యోగినులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది. పనిచేసే ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలి. మహిళలపై దాడులకు పాల్పడితే విధించే కఠినమైన శిక్షలను విస్తృతంగా ప్రచారంచేయాలి. పోలీసుశాఖ కాలేజీల్లో, స్కూళ్లల్లో, మహిళలు పనిచేసే ప్రదేశాలల్లో మహిళలకు రక్షణకు యాజమాన్యాలు తీసుకోవాల్సిన చర్యల గురించి విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి.

-తోట యోగేందర్, నల్గొండ జిల్లా

### ఆధ్యాత్మిక బోధనలకు సమయం కేటాయించాలి

ప్రతిపాఠశాల, కళాశాలస్థాయిలో ప్రతీరోజుకొంత సమయాన్ని ఆధ్యాత్మిక బోధనలకు కేటాయించాలి. తద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సమాజంపై జాలి,దయ బాధ్యత పెరుగుతుంది. ఆధ్యాత్మిక బోధనలు వలన నేరప్రవృత్తి తగ్గుతుంది. కార్పొరేట్ విద్యాలయాల్లో ఐఐటి జేఈఈ నీట్ వంటి పోటీ పరీక్షల్లో ర్యాంక్‌లే లక్ష్యంగా పెట్టుకొన్ని కేవలం సైన్స్ మాథ్స్‌లబోధిస్తున్నారు. నిర్బంధ ఆధ్యాత్మికవిద్య బోధించేలాచర్యలు తీసుకోవాలి.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

### టిజిపిఎస్‌సి నిర్ణయం సరికాదు

తెలంగాణ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ అక్టోబర్‌లో నిర్వహించే గ్రూప్-1 మేయిన్స్ పరీక్షలను ఒక్క హెచ్‌ఎమ్‌డిఎ పరిధిలోనే నిర్వహించాలని నిర్ణయించడంసరికాదు. ఈపరీక్షలకు హాజరయ్యే 32వేల అభ్యర్థులు వివిధ హాస్టళ్లలో, హోటళ్లలో వారం రోజులు ఉంటూ పరీక్షలు రాయడం అనేది ఆర్థికంగానే కాక మానసికంగా, శారీరకంగా కూడా ఇబ్బందులు కలిగించేదే. దీని వల్ల అందరిఅభ్యర్థుల సమాన అవకాశాలు అనేవి దెబ్బతింటాయి. యుపిఎస్ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలను కేవలం పదమూడు వేలమందికి దేశవ్యాప్తంగా పరీక్షలను నిర్వహిస్తుండగా టిజి యుపిఎస్ కేవలం హైదరాబాద్‌లో మాత్రమే పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం?

-శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

### కార్యాలయాల్లో భద్రతను పెంచాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకొన్నిప్రభుత్వ కార్యాలయాల్లో పత్రాలను కాల్చివేసే సంఘటనలు ఇటీవల పెరుగుతున్నాయి. ఈ సంఘటనలు ప్రధానంగా రాజకీయ ప్రేరేపిత, ఇతర కారణాల వల్ల జరుగుతున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ఇటీవల విజయవాడలోని ఒక మున్సిపల్ కార్యాలయంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకుంది. ఇక్కడ కొన్ని కీలక పత్రాలు కాలిపోవడంతో ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించింది. కర్నూలులోని రెవెన్యూ కార్యాలయంలో దాడి జరిగిన ఘటనలో పలు కీలక పత్రాలు దగ్ధమయ్యాయి.ఇలాంటి సంఘటనలను నిరోధించడానికి ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలి.అల్లర్లు సృష్టించే సంఘవిద్రోహక శక్తులపై పోలీసు శాఖ, ఇతర నిఘా సంస్థలు దృష్టిని మరింత కేంద్రీకరించాలి. ఈ సంఘటనల్లో పాల్గొన్న వ్యక్తులపై సత్వరమే కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### శిక్షణ ఇవ్వాలి

ఒలింపిక్స్ ముగియగానే దేశంలో క్రీడారంగ దుస్థితి పట్ల చర్చ మొదలవుతుంది. మాజీక్రీడాకారులు లోపాలను వెతికి బట్టబయలు చేస్తారు. కొన్నాళ్లుచర్చ జరిగాక అందరూ ఆ విషయాన్ని మర్చిపోతారు. నిజం చెప్పాలంటే మన పెద్దలు క్రికెట్‌కు ఇస్తున్న ప్రోత్సాహం,ప్రచారం ఏఇతర క్రీడలకు ఇవ్వడం లేదు. ఈసారి పతకానికి చేరువగా వచ్చిన నాలుగో స్థానంలో దాదాపు పది మంది క్రీడాకారులు నిలిచారు. అలాంటి వారిని సానబెట్టి వారిలో ఆత్మవిశ్వాసం నింపేటట్లు శిక్షణ ఇవ్వాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాల జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# బంగ్లా సంక్షోభానికి పరిష్కారం దొరికేనా!

**భారతదేశాన్ని దెబ్బతీయడానికి భారత్ అనుకూల బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, మాల్దీవులు లాంటి దేశాలలో సంక్షోభాలకు చైనా కారణమనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో భారత్ దక్షిణాసియాలో మరింత వ్యూహాత్మ కంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. బంగాళాఖాతంలోని సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని అమెరికాకి అప్పగించకపోవడం వల్లనే అమెరికా నా ప్రభుత్వంపై కక్ష కట్టిందని బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా అన్నట్లుగా వార్తలు కూడా వచ్చాయి. ఏదిఏమైనా బంగ్లా మంటలలో అమెరికా, చైనా, పాకిస్థాన్ దేశాలతోపాటు ఐఎస్ఐ లాంటి ఉగ్రవాద సంస్థలు ఆజ్యం పోశాయనే అనుమానాలు బలపడుతున్నాయి.**



డాక్టర్ తిరునహరి శేషు

దక్షిణాషియాలో మరొక దేశం సంక్షోభంలో చిక్కుకుపోయింది. రెండు సంవత్సరాల క్రితం ఆర్థిక సంక్షోభంతో శ్రీలంక అధ్యక్షుడు గోటభాయే రాజపక్ష అధ్యక్ష భవనంపై ప్రజలు తిరుగుబాటుతో ఏవిధంగా దేశం విడిచి వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడినాయో బంగ్లాదేశ్‌లో కూడా రిజర్వేషన్ల కోటా ఉద్యమం కాస్త ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా మారి డాకా మార్చ్‌తో బంగ్లాదేశ్ అధ్యక్ష భవనం ఘనపై ఉద్యమకారుల తిరుగుబాటుతో 15 సంవత్సరాలుగా ప్రధానమంత్రిగా పనిచేస్తున్న షేక్‌హసీనా దేశం విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారతదేశం నుండి పాకిస్థాన్‌ఎలా వేరుపడిందో 1971లో అప్పటి భారతప్రధాని ఇందిరాగాంధీ సహకారంతో బంగ్లా విముక్తి పోరాట నేత షేక్ ముజిబుర్ రెహమాన్ నేతృత్వంలో పాకిస్థాన్ నుండి తూర్పు పాకిస్థాన్ వేరుపడి బంగ్లాదేశ్ ఒక స్వతంత్ర దేశంగా ఏర్పడింది. 17కోట్లకుపైగా జనాభా ఉన్న ఈ దేశం గత 50సంవత్సరాలలో సైనిక పాలన, రాజకీయ అస్థిరత, పేదరికం లాంటి ఎన్నోసవాళ్లని ఎదుర్కొని షేక్‌హసీనా రెండోసారి 2009లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాజకీయ ఆర్థిక సుస్థిరతవైపు అడుగులు వేస్తున్న తరుణంలోనే బంగ్లాదేశ్ సంక్షోభంలో చిక్కుకోవటం ఆ దేశానికి పెద్ద ఉపద్రవంగానే చెప్పాలి. ప్రస్తుత బంగ్లాసంక్షోభానికి కారణం బంగ్లాదేశ్ విముక్త పోరాటంలో పాల్గొన్న కుటుంబాలకి వారి వారసులకి 30శాతం రిజర్వేషన్ల కోటా అని భావిస్తున్నప్పటికీ దాని వెనుక ఉన్న పరిణామాలపై కూడా అనేక అనుమానాలు, సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. 1972లో బంగబంధు షేక్ ముజిబుర్ రెహమాన్ కల్పించిన 30 శాతం రిజర్వేషన్ల కోటాని 2018లో షేక్ హసీనా ప్రభుత్వం రద్దు చేసింది. కానీ బంగ్లా విముక్తి ఉద్యమకారుల వారసులు 2021లో డాకా హైకోర్టుకు వెళ్లడంవలన 2024 జూన్ 5న రిజర్వేషన్లు రద్దు చేయడం చట్టవిరుద్ధమని డాకా హైకోర్టు తీర్పు చెప్పిన నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో విద్యార్థుల నుండి ప్రారంభమైన కోటా వ్యతిరేక ఉద్యమానికి దేశంలోని ప్రధాని ప్రతిపక్షాలైన బంగ్లా నేషనలిస్ట్ పార్టీ, జమాతేఇస్లాం పార్టీల మద్దతుతో దేశంలో అల్లర్లు ప్రారంభమవటం వందలాది మంది చనిపోవడం జరిగింది. బంగ్లాదేశ్‌లో అల్లర్లకు కారణమైన కోటాని సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని రిజర్వేషన్లను 56 శాతం నుండి ఏడు శాతానికి తగ్గించి 93 శాతం ఉద్యోగాలు ప్రతిభఆధారంగా నియమిస్తాని చెప్పినా, బంగ్లా విముక్తి ఉద్యమకారుల వారసుల రిజర్వేషన్ కోటాని 30 శాతం నుండి ఐదు శాతానికి తగ్గించినా ఆందోళనకారులు ఎందుకు ఆందోళన విరమించలేదనే విషయాన్ని గమనించాలి. ఇండియాకి అనుకూలంగా వ్యవహరించే షేక్ హసీనా 2024 జనవరిలో ఐదోసారి అధికారం చేపట్టిన తర్వాత ఇండియా బాయికాట్ వెనుకాల కోటా ఉద్యమం వెనకాల పాకిస్థాన్ చైనా లాంటి దేశాలు ఐఎస్ఐ లాంటి ఉగ్రవాద సంస్థలున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2009లో రెండవసారి అధికారం చేపట్టిన షేక్‌హసీనా దేశంలో రాజకీయ సుస్థిరతను సాధించడంలో ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడంలో విజయం సాధించారనే చెప్పాలి. రిజర్వేషన్ల కోటా అవామీ లీగ్‌పార్టీ కార్యకర్తలకి ఉపయోగ



పడుతున్నాయనే అభిప్రాయలు యువతలో కలగటం, రిజర్వేషన్ల కోటా ఉద్యమాన్ని అంచనావేయడంలో షేక్ హసీనా వైఫల్యం, నియంతృత్వంగా వ్యవహరించడం ప్రత్యర్థి పార్టీలు, హక్కుల కార్యకర్తల పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం ముఖ్యంగా తన ప్రధాన ప్రత్యర్థి బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ నాయకురాలు మాజీ ప్రధాని బేగం ఖలీదా జియాని అవినీతి ఆరోపణలతో జైలుపాలు పచేయడంతో షేక్ హసీనాపై దేశంలో వ్యతిరేకత పెరిగి సంక్షోభానికి దారితీసింది. షేక్ హసీనా ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేసి దేశం విడిచి వెళ్లిన తర్వాత దేశం మిలటరీ నియంత్రణలోకి వెళ్లిన తరువాత కూడా అల్లర్లు కొనసాగాయి. బంగ్లాదేశ్ మిలటరీ బేగం ఖలీదా జియా నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భావించింది. కానీ రిజర్వేషన్ల కోటా ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న డాకా విశ్వవిద్యాలయం విద్యార్థులు నాహిద్ ఇస్లాం లాంటి విద్యార్థులు మిలటరీ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ 2006లో నోబెల్ బహుమతి పొందిన మహమ్మద్ యునెస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు తలొగ్గి ప్రొఫెసర్ మహమ్మద్ యూనస్ నేతృత్వంలో 15 మంది మంత్రులుగా తాత్కాలిక ప్రభుత్వం బంగ్లాదేశ్‌లో ఏర్పాటు అయింది. మంత్రులలో కోటా ఉద్యమానికి నాయకత్వం వహించిన డాకా విశ్వవిద్యాలయం సోషియాలజీ విద్యార్థి నాహెద ఇస్లాంకి కూడా మంత్రివర్గంలో అవకాశం కల్పించారు. బంగ్లాదేశ్ గ్రామీణ బ్యాంకు ఏర్పాటు చేసి స్వయం సహాయక బృందాలకు సూక్ష్మ పరపతిని అందచేయడం ద్వారా పేదరిక నిర్మూలనకి ప్రయత్నం చేసి నోబెల్ శాంతి బహుమతి పొందిన మహమ్మద్ యునెస్ ఎంత మేరకు బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితులను చక్కబెట్టగలరు, రిజర్వేషన్ల కోటా సమస్యపై ఏ విధమైన పరిష్కారం చూపగలుగుతారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలు భారతదేశంపై చూపెడతాయనడంలో సందేహం లేదు. భారత్ బంగ్లా ద్వైపాక్షిక సంబంధాలపైన,వాణిజ్య సంబంధాలపైన బంగ్లా పరిణామాలు ప్రభావం పడుతుంది.బంగ్లా మిలటరీ చీఫ్ వాకర్ ఉజ్ జమాల్, బేగం ఖలీదాజీయాలు పాకిస్థాన్, చైనా అనుకూలురు అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో భారత్‌తో సంబంధాలు ఎలా ఉండబోతున్నాయనే చర్చ కూడా జరుగుతుంది. బంగ్లాదేశ్‌లో దరిదాపు కోటిన్నర మంది భారతీయులు 7.5శాతం ఉన్నారు. బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వం రాజీనామా చేసిన తరువాత బంగ్లాదేశ్‌లో ఉన్న హిందువులపై పెద్దఎత్తున దాడులు జరుగుతున్నాయి. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతున్నటువంటి దాడుల నుండి వారికి రక్షణ కల్పిస్తామనే హామీ కూడా ఇచ్చారు. బంగ్లాదేశ్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనడానికి భారతదేశం సహకరిస్తుందని మోడీ హామీఇచ్చారు. కాటన్,ఆహార ఉత్పత్తులు,జూట్, చేపలు లాంటి వాణిజ్యంపై బంగ్లా పరిణామాలు ప్రభావం చూపుతున్నాయి. దక్షిణాసియాలో బంగ్లాదేశ్ భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి మాత్రమే కాదు రక్షణపరంగా వ్యూహాత్మక అనుకూల భాగస్వామి కూడా. భారతదేశాన్ని దెబ్బతీయడానికి భారత్ అనుకూల బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, మాల్దీవులు లాంటి దేశాలలో సంక్షోభాలకు చైనా కారణమనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో భారత్ దక్షిణాసియాలో మరింత వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. బంగాళాఖాతంలోని సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని అమెరికాకి అప్పగించకపోవడం వల్లనే అమెరికా నా ప్రభుత్వంపై కక్ష కట్టిందని బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా అన్నట్లుగా వార్తలు కూడా వచ్చాయి. ఏదిఏమైనా బంగ్లా మంటలలో అమెరికా, చైనా, పాకిస్థాన్ దేశాలతోపాటు ఐఎస్ఐ లాంటి ఉగ్రవాద సంస్థలు ఆజ్యం పోశాయనే అనుమానాలు బలపడుతున్నాయి. బంగ్లాదేశ్‌లో పరిస్థితులు అదుపులోకి వచ్చి పౌర జీవనానికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా మహ్మద్ యునెస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం చర్యలుచేపట్టాలి. ●

# వృద్ధులను జాతి సంపదగా గుర్తించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

బాల్యం, కౌమార, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికైనా తప్పనిసరిగా సంభవించే జీవన రేఖలు. ఎండుటాకును చూసి పచ్చటాకు నవ్వింది అని తెలుగులో ఒక సామెత ఉంది.పండిపోయిన చెట్టు నుంచి రాలే ఎండుటాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడి పచ్చటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పిచ్చిమొహమా రేపు నీకు కూడా నాగతే కదేఅని పకపకమంటూ ఆ ఎండుటాకు రాలిపోయిందట. మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం,యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతివ్యక్తి తుదిశ్వాస ఉన్నంతవరకు, ప్రతి దశలోనూ ఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్ధాప్యం లేదా ముసలితనం మానవ జన్మలో చివరిదశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి మనిషి శరీరం రోగనిరోధక శక్తిని క్రమక్రమంగా కోల్పోయి చివరకు మరణించే స్థితికిచేరే దశను వృద్ధాప్యంగా చెప్పవచ్చు. నేడు పిల్లలుగా, యువజనులుగా, నడివయస్కులుగా పాత్రలు పోషిస్తున్న అందరూ వృద్ధుల బృందంలోకి అడుగుపెట్టే పరిస్థితి తప్పక వస్తుంది. యవ్వన దశలో వారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తుకు తమవంతు కృషి చేసిఉంటారు.పనులు మాని, లక్ష్యాలు పూర్తి చేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతి తీసుకుంటూ జీవన చరమదశను ముగిద్దామని దీర్ఘసెలవులో ఉన్న జాతి నిర్మాతలే వృద్ధులు. అందుకే వారికి ఓ రోజును కేటాయించి సమాజానికి వారు అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ ప్రపంచవ్యాప్తంగా యేటాఆగస్టు 21న అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్‌డే జరుపుకుంటున్నారు. ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి పది మందిలో ఒకరు ఇప్పుడు 60యేళ్ల వయసును కలిగిఉన్నారు. 2050 నాటికి ప్రపంచంలోని ప్రతి అయిదు మందిలో ఒకరు 60 యేళ్ల ఆపైబడి వయసు కలిగిఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతిముగ్గురు వ్యక్తుల్లో ఒకరుముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరు పడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చేకృషిలో వ్యక్తులూ, సమాజపు పునరంకితం అయ్యేందుకు గాను ప్రపంచవ్యాప్తంగా అన్నిదేశాలూ అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపుతున్నాయి. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికను,కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసం పోషణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే ఈ చట్టాలు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతిఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశకావడంతో వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరంకాదు.వృద్ధాప్యం అన్నది శారీరానికే కానీ మనసుకు కాదని ప్రతి వారూ తెలుసుకోవాలి. ప్రస్తుతం అరవైయేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్ల మేరకు ఉంటారని అంచనా. వీరిలో సుమారు కోటిన్నర మందికిపైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్యసదుపాయాలు, ఔషధాలు అందుబాటులోకి రావడంతో ఆయుర్దాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదేస్థాయిలో అధికమవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మందివృద్ధులు ఉన్నదేశంగా చైనా మొదటి స్థానంలోఉంది. ఇక్కడ 60యేళ్లకుపైబడినవారు 16.7 కోట్ల మంది, 80యేళ్లకుపైబడిన వారు పదిలక్షల మంది ఉన్నారు. 80 యేళ్లకుపైబడిన వారి 'సూపర్ సీనియర్ సిటిజన్స్' అంటారు. జపాన్‌లో నూటికి 30శాతం మంది 60 యేళ్ల పైబడిన వారున్నారు. 2050నాటికి 64దేశాలు 30 శాతం వృద్ధులతో నిండిపోతాయట. అంటే వృద్ధుల జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురవుతున్నారు.'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారిపిల్లల కనీస బాధ్యత. వయసుడిగిన దశలో తమ వారసుల నుంచి వారు కోరుకునేది ప్రేమపూర్వక పలకరింపు, ఆదరణ, అభిమానాలే తప్ప ఆడంబరాలు, విలాసాలు కాదు. వృద్ధాప్యంలో ఆరోగ్యసమస్యలే కాదు ఆర్థిక, సామాజిక సమస్యలు వారిని చుట్టు ముడుతాయి. ఇలాంటి సమయంలో వారికి అండగా నిలవాల్సి ఉండాలి. 60 యేళ్ల పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవసారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. ●

# లైంగిక కుంభకోణాలతో తలవంపులు!



అన్నవరపు బ్రహ్మయ్య

ఇటీవల కాలంలో కొందరు రాజకీయ నేతల శృంగారాలకు సంబంధించిన విషయాలువెలుగు చూడడం ప్రజలలో చర్చనీయాంశమైంది. ఇది నిజమని రుజువైతే వారికే కాదు వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ కూడా అప్రతిష్టపాలవుతుంది.గతఅనుభవాలను గమనిస్తే సెక్స్ కుంభకోణాల కారణంగా అనేక మంది రాజకీయ నాయకుల జీవితాలు చిందరవందరమయ్యాయి. స్త్రీ స్వేచ్ఛగా పురుషునితో సమానంగా జీవించవచ్చునని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కొంతమంది తమకు ఇష్టం వచ్చిన రీతిలో వారు వ్యాఖ్యానాలు చేస్తూ స్త్రీ, పురుష సంబంధాన్ని, భార్యభర్తల అనుబంధాన్ని అవహేళన చేస్తున్నారు. మానసిక దుర్భలత్వంతో వ్యవహరించిన ఇటువంటి అంశాలను కూడా రాజకీయంలో భాగంచేయాలని కొంతమంది నేతలు ప్రయత్నించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. గతంలో కర్ణాటక అసెంబ్లీ నీలి చిత్రాలు చూస్తూ పట్టుబడిన సంఘటన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి ఒకరు సంఘటనను ఖండించడానికి బదులుగా 'నీలి చిత్రాలు మీఇంట్లో చూడటం లేదా'అంటూ తాము చేసిన తప్పును మొత్తం సమాజానికి ఆపాదించడం ద్వారా నిస్సిగ్గుగా ప్రయత్నం చేశారు. నైతికసూత్రాలు, భారతీయత గురించి నిత్యం జపంచేసే భారతీయ జనతా పార్టీ నేతలు ఈవ్యవహారంపై మౌనం వహించారు. అమెరికా వంటి పాశ్చాత్య దేశాలతో పోల్చుకొన్నప్పుడు భారతదేశంలో సెక్స్ కుంభకోణాలు తక్కువేఅయినప్పటికీ, ఏదేశంలో అయి నా సెక్స్ కుంభకోణంలో చిక్కుకొన్ననేతలు మాత్రం భారీ మూల్యమే చెల్లించాల్సివస్తోంది. సెక్స్ కుంభకోణాలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగిననేతలు కొందరైతే వారి కుటుంబ సభ్యుల సెక్స్‌కుంభకోణం కారణంగా నష్టపోయిననాయకులు మరికొంత మంది ఉన్నారు. భారతదేశం చరిత్రలో దళిత వర్గాల నుంచి ఒకరు తొలి ప్రధానమంత్రి పదవి స్వీకరిస్తారని భావిస్తున్న తరుణంలో ఆయన కుమారుడు ఒక మహిళతో శృంగారం జరుపుతున్నట్టు ఒక మాసపత్రికలో వచ్చిన వార్త దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది.ఆయన ప్రధానమంత్రి కాలేకపోవడానికి ఇతరత్రా రాజకీయ కారణాలతోపాటు కుమారునిపై సెక్స్‌పరంగా వచ్చిన ఆరోపణలు కూడా ఒక కారణంగా రాజకీయ పరిశీలకులు విశ్లేషించారు. 1998లో నాటి ఒడిశా ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకుడు తమను లైంగికంగా వేధించినట్టు ఇరువురు మహిళా ఉద్యోగినులు చేసిన ఆరోపణలు ఆయన వ్యక్తిగత జీవితంలో మాయని మచ్చగానిలిచింది. ఉత్తరప్రదేశ్ మాజీముఖ్యమంత్రి ఒకరు 2009లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా పనిచేస్తూ రాజ్‌భవన్‌లోనే అనైతిక శృంగార కార్యంలో ఉండగా తీసిన వీడియో టెలివిజన్‌లో ప్రసారం కావడంతోఆయన పదవికి రాజీనామా చేశారు. ఇక విదేశాలలోరాజకీయ నాయకుల శృంగార జీవితాలు ప్రపంచవ్యాప్తంగా సంచలనం కలిగించాయి.1992లో నాటి అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్ తన కార్యాలయ ఉద్యోగిని మోనికా లెవెన్స్‌కీ జరిపిన రాసలీలకు ఆయన రాజకీయంగానే కాకుండా ఆర్థికంగా భారీగా మూల్యం చెల్లించాల్సి వచ్చింది. 2011లో సంవత్సరంలో ఒక మహిళకు అర్ధనగ్నంగా ఉన్న మరో మహిళ ఫోటో పంపిన ఘటన నేపథ్యంలో చెరిస్‌లీఅనే అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 2008లో న్యూయార్క్ గవర్నర్‌గా పనిచేసిన ఎలోట్ స్పిట్జర్ వేశ్యలకు వేలడాలర్లు ఖర్చుచేసినట్టు వచ్చిన ఆరోపణలకుగాను పదవికి రాజీనామా చేశారు. అమెరికాతోపాటు బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో రాజకీయ నేతలు సెక్స్ కుంభకోణాల కారణంగా అభాసుపాలయ్యారు.రాజకీయ నాయకుల చీకటి కోణాలను వెలుగులోకితెస్తూ వారి జీవితాలపై అనేకసినిమాలు కూడా రూపొందాయి. బెల్లంచుట్టూ ఈగలు మాదిరిగా అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులచుట్టూ అనేకమంది చేరతారు. రాజకీయ నాయకులకు ఏ మాత్రం తీసిపోని విధంగా అనేక మంది అధికారులు కూడా సెక్స్ కుంభకోణాలలో చిక్కుక్కొని కోర్టులచుట్టూ తిరగడమేకాకుండా ఉద్యోగాలు కూడాపోగొట్టుకొన్నారు. తమ వద్దకు చేరే వారిలో స్వార్థంతో వచ్చేవారితోపాటు సహాయం కోరివచ్చే సామాన్యులు ఉంటారు. వచ్చే వారు ఎటువంటి వారైనా నాయకత్వస్థానంలో ఉన్న నేతలు విచక్షణతో వ్యవహరించాలి. అందుకు భిన్నంగా తమవద్దకు వచ్చిన అమాయకుల అవసరాలను లేదా వారి బలహీనతలను ఆసరా చేసుకొని తమకున్న అధికార దర్పంతో అనైతిక లైంగిక చర్యలకు పాల్పడటం క్షమించరాని నేరం.ఇటువంటి నేరాలకు పాల్పడే చెపలచిత్తులను, మానసిక లోపం కలిగిన వారిని ప్రజలు చైతన్యంతో సామాజికంగా బహిష్కరించాలి. అనైతికంగా వ్యవహరించినవారు ప్రజాప్రతినిధులైతే వారి ప్రజాప్రాతినిధ్యం రద్దుఅయ్యే విధంగా, ప్రభుత్వ అధికారులైతే వారిని ఉద్యోగ బాధ్యతలనుంచి భర్తరఫ్ చేసే విధంగా ప్రజాప్రాతినిధ్యచట్టాన్ని, క్రిమినల్ ప్రొసిజర్ కోడ్‌ను సవరించాల్సిన అవసరం ఉంది. సమాజంలో ఆదర్శంగా ఉండవలసిన రాజకీయ నాయకులు,ఉన్నతాధికారులు సెక్స్‌విషయంలో దుర్భలత్వంతో వ్యవహరించడానికి కారణాలపై పరిశోధనలు జరిపారు. నాయకత్వ లక్షణాలు కలిగినవారే రాజకీయాలలో రాణించి అధికారంలోకివస్తారు. దాంతో అటువంటి వారిలో తాము ఏదైనా చేయగలమని, తమకు తిరుగులేదనే స్వభావవస్తుందని,ఆ స్వభావంతోనే సెక్స్ కుంభకోణాలలో ఇరుక్కుంటారని అమెరికాకు చెందిన రాబర్‌స్మితర్ అనే సైకాలజిస్ట్ వ్యాఖ్యానించారు. ఈయన సెక్స్ కుంభకోణాలలో అప్రతిష్టపాలైన రాజకీయనేతల వ్యక్తిత్వాలపైపరిశోధనలుచేశారు.శృతిమించిన ఆత్మవిశ్వాసంతో మీడియాతో సహా ఏ నిఘావ్యవస్థనైనా తాను చక్కబర్చగలననే భావన వారిలో ఉంటుంది.అనవసర ప్రసంగాలు చేయడం, ఇతర వ్యక్తిగత అంశాలపట్ల అమితాశక్తి ప్రదర్శించడం, ఇతరులను మోసగించాలనే భావన,విచక్షణ లేకుండా వ్యవహరించడం వంటి లక్షణాలు కూడా వీరిలో ఉంటాయి. అమెరికాలోనే కాదు మనదేశంలో కూడా సెక్స్ కుంభకోణాలలో ఇరుక్కున్న నేత వ్యవహారశైలి గమనిస్తే ఈపరిశోధన నిజమేననిపిస్తోంది. రాష్ట్రచరిత్రలో మున్నెన్నడూ లేనివిధంగా అవినీతి అక్రమాలతోనే కాకుండా లైంగికపరమైన కుంభకోణాలతో ప్రఖ్యాతిగాంచుతున్న పలువురు నేతలుఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక మాయనిమచ్చగా నిలిచిపోతారని చెప్పవచ్చు. ●

MN 5 PAGE-VIJ:MN 5 PAGE-VIJ 01/01/01 10:00 AM Page 1



# విజయవాడ వార్త

## కంచికచర్ల సమస్యలపై ఎంపీ చెక్

**కంచికచర్ల ఆగస్టు 20 ప్రభాతవార్త:** ఇటీవల వైకాపాను వీడినూతనంగా టిడిపి పార్టీలోకి చేరిన సర్పంచ్ వేల్పుల సునీతతో పాటు పలువురు వార్డు సభ్యులు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో విజయవాడలోని ఎంపీగా గారి కార్యాలయం నందు ఎంపీ కేశినేని శివనాథ్ ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులుగా ఏకగ్రీవ ఎన్నికైన సందర్భంగా కోగంటి బాబు సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావుతో పాటు పలువురు వార్డు సభ్యులు నాయకులు



అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్, కోగంటి బాబును కంచికచర్ల పట్టణంలో సమస్యలు ఏమైనా ఉన్నాయా అని కోగంటిని ప్రశ్నించగా కోగంటి బాబు కంచికచర్ల పట్టణంలో ప్రధానంగా త్రాగు నీటి సమస్యతోపాటు జుజ్జూరు రోడ్డు గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు అధ్వానంగా మారాయి అని కంచికచర్ల పట్టణంలో పలు సమస్యలు నెలకొన్నాయని కోగంటి ఎంపీకి తెలియజేయడం జరిగినది. ఎంపీ వెంటనే కోగంటి బాబుతో మాట్లాడుతూ మీరు చెప్పిన ఆ పనులను ప్రభుత్వ నిధులతో త్వరితగతిన పూర్తి చేద్దాం అని ఎంపీ కోగంటి కి హామీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రతి నెల ఇచ్చే పింఛను కార్యక్రమం నందు ప్రతి ఒక్క కార్యకర్త తో పాటు నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని ఎంపీ అన్నారు. విజయవాడ పార్టీ కార్యాలయం నందు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటాను అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆదర్శంగా తీసుకొని మీరు పార్టీ కోసం కార్యకర్తలు నాయకులను సమన్వయం తో పనిచేసే పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటిబాబు సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాసరావు వార్డు సభ్యులు దాసరి పుణ్యవతి, శేషం సుధారాణి, షేక్ కరిమా, కావాటి ఉషారాణి ఉప్పు స్వామి గొరిపాటి సతీష్, ఒర్సు నరసింహారావు, గూడపల్లి తాడపనేని లక్ష్మణరావు నన్నపనేని నరసింహారావు టౌన్ పార్టీ అధ్యక్షులు పంచాయతీ వార్డు సభ్యులు గుత్త ఓంకార్ వేమా కిషోర్ పుల్లగూర బాబు గుత్త రంగారావు కోగంటి నాని వాసు ఖరె మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బాణావత్ సైదులు షేక్ జానీ శేషం కనకరత్నం నరికంటి ఏసోబు దాసరి రాజా గ్రంధి వెంకటేశ్వరరావు శేషం మధు, చాప మోహన్, వనపర్తి వెంకటేశ్వరరావు శేషం మధు, చాప మోహన్, వనపర్తి వెంకటేశ్వరరావు నియోజకవర్గ ఐటీడీపీ నాయకులు భాగవతుల ప్రదీప్ కోపూరు ఫణి, ఒర్సు రాజేష్, వల్లెపు శ్రీనివాస రావు, కావాటి రాంబాబు, తాడపనేని దుర్గప్రసాద్.పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ 80వ జయంతి వేడుకలు

**పెనమలూరు ఆగష్టు 20 ప్రభాతవార్త :** 73,74వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా స్థానిక సంస్థలకు నిధులు, అధికారాలు కట్టబెట్టి పంచాయతీరాజ్ వ్యవస్థని పటిష్టం చేసి దేశాభివృద్ధికి దిశానిర్దేశం చేసి దేశం కోసం ప్రాణాలర్పించిన నాయకుడు రాజీవ్‌గాంధీ అని పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వెలిశెల సుబ్రహ్మణ్యం తెలిపారు. భారతరత్న దివంగత నేత స్వర్గీయ రాజీవ్‌గాంధీ 80వ జయంతి వేడుకలు మండలంలో మంగళవారం ఘనంగా జరిగాయి. రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశాన్ని టెక్నాలజీ రంగంలో పరుగులు తీయించిన స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. మహమ్మద్ ముస్తాక్, రఫీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు భుజంగనాయక్, మండలపార్టీ అధ్యక్షులు సురేష్, రాజశేఖర్ వర్మ, బాలాజీ, అబ్దుల్, రాంబాబు, ఉదయ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## డాక్టర్ మెగస్టార్ చిరంజీవి జన్మదిన వారోత్సవ వేడుకలు

**నందిగామ ఆగస్టు 20 ప్రభాతవార్త:** పద్మవిభూషణ్ డాక్టర్ మెగాస్టారం చిరంజీవి జన్మదినం పురస్కరించుకుని నందిగామ నియోజకవర్గ అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో చిరంజీవిపేరు మీద జన్మదిన వారోత్సవాలను వివిధ సమాజ సేవా కార్యక్రమాల ద్వారా ఈ నెల 16.08.2024 నుంచి 22.08.2024 వరకు నిర్వహించడం జరుగుతున్నాయని. ఈ వారోత్సవాలలో భాగంగా మంగళవారం అన్న చిరంజీవి పేరు మీద నందిగామ పట్టణంలోని జిల్లాపరిషత్ పేరు మీద నందిగామ పట్టణంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 10 వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల తరగతులకు వెళ్లి రాబోవు రోజులలో పై తరగతులకు ఉన్నత చదువులకు వెళ్లి మంచి ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల సమాజం పట్ల దేశ పట్ల గొప్ప భక్తి శ్రద్దలు కల్గి ఉండాలని దేశం కోసం భక్తుల జీవిత గాధలను చదివి వారిని స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని తెలిపి టంగుటూరి ప్రకాశం పంతులు, స్వామి వివేకానంద, బాలగంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీ, ఉద్దమ్ సింగ్, అబ్దుల్ కలామ్ వార్ల దేశ నాయకుల జీవిత చరిత్ర పుస్తకాలను 200 వందల మంది విద్యార్థినీ విద్యార్థులకు నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు పోలిశెట్టి వరుణ్ ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ అధ్యక్షులు పోలిశెట్టి వెంకటేశ్వరరావు, పూజారి రాజేష్, షేక్ అజారుద్దీన్, పఠాన్ రజాక్, రామిసెట్టి లక్ష్మణరావు, కంచి వెంకటరావు, టీ నరేంద్ర, కొత్త రాంగోపాల్ పలువురు పాల్గొన్నారు.



## ఆటో ప్రమాద బాధితులకు చేయూత

**ఎ కొండూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త :** విజయవాడ తిరువూరు జాతీయ రహదారి-30పై ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం చీమలపాడు హరిజనవాడ వద్ద ఆటో మినీ లారీ ఢీకొన్న ప్రమాదంలో 10మంది మహిళ వ్యవసాయ కూలీల్లో ఒక మహిళ వ్యవసాయ కూలీ మృతి చెందిన సంగతి పాఠకులకు విధితమే ఈ ప్రమాదంలో మిగతా 9 మంది కూలీలు మైలవరం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఇళ్లకు చేరుకోగా ఆ 9మంది క్షతగాత్రులకు చీమలపాడు కల్వరి సియోను ప్రార్ధన మందిరం పాస్టర్ కొచ్చర్ల విజయరావు, చంద్ర దంపతులు వారికి బ్రెడ్, పండ్లు అందచేసి కొంత ఆర్థిక సాయం అందించి, త్వరలో కోలుకోవాలని పాస్టర్ కె.విజయరావు, చంద్ర దంపతులు దేవుడిని ప్రార్థించారు. మొక్కల కత్తి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి , పవన్‌కళ్యాణ్ బర్త్‌డే వేడుకలు

**ఎ కొండూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త :** పద్మవిభూషణ్ కొణిదెల చిరంజీవి, ఏపి స్టేట్ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌ల ముందస్తు బర్త్‌డే వేడుకలు ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ మనుబోలు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం ఎ కొండూరు జడ్పీ హైస్కూల్లో పలు సేవా



కార్యక్రమాలను శ్రీనివాసరావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జెఎస్‌పి నియోజకవర్గ కన్వీనర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ చిరంజీవి, డిసిఎం పవన్ కళ్యాణ్ బర్త్‌డే ముందస్తు వేడుకల్లో భాగంగా ఆగష్టు 15 నుండి సెప్టెంబరు 2 వరకు రాష్ట్ర వ్యాప్తంగా చిరంజీవి యూత్ జనసేన పార్టీ సేవా కార్యక్రమాల్లో భాగంగా హైస్కూల్లో 108మంది విద్యార్థినీ, విద్యార్థులకు శుభ భోజన్ కార్యక్రమాల్లో భాగంగా సహ పంక్తి భోజన కార్యక్రమం నిర్వహించినట్లు సెప్టెంబరు 2న నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు అలాగే ఈ నెల 21న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో పలు ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం ఈ నెల 25న తిరువూరు, ఎ కొండూరు, విసన్నపేట గంపలగూడెం మండలాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 8,9,10 తరగతుల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ఆరోగ్య సంరక్షణ అనే కార్యక్రమంపై వ్యాసరచన, క్విజ్ కాంపిటేషన్, 1 నుండి 5 స్థానాలు వచ్చిన విద్యార్థులకు బహుమతులు సెప్టెంబరు 1న విజయవాడలో జిల్లా స్థాయి డ్యాన్స్ పోటీలు చిరంజీవి యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తారని శ్రీనివాసరావు తెలిపారు. ఎంఈవో-2 కేశవరావు, హెచ్ఎం నాగవేణి, మీరున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

## సోనీనుండి బ్రావియా 4కె సిరీస్

విజయవాడ, ఆగష్టు 20, ప్రభాతవార్త : ఆధునిక సాంకేతికతతో ఎక్స్ఆర్ బ్యాక్‌లైట్ మాస్టర్ డ్రైవ్‌తో లోడ్ చేయబడిన తాజా ఫ్లాగ్‌షిప్ మినీ ఎల్ఈడి టెలివిజన్ బ్రావియా9 సిరీస్‌ను ఆవిష్కరించినట్లు సోనీ ఇండియా వెల్లడించింది. అధునాతన ఏఐ ప్రాసెసర్ ఎక్స్ఆర్ శక్తివంతమైన బ్రావియా9 సిరీస్‌ను 189 సెం.మీ (75), 215 సెంమీ (85) స్క్రీన్ పరిమాణంలో అందుబాటులో ఉంది.

## వ్యర్థాల నిర్వహణ పర్యవేక్షణకు సీసీ కెమేరాలను అమర్చండి : కమీషనర్

**విజయవాడ కార్పొరేషన్,ఆగష్టు 20 ,ప్రభాతవార్త:** వ్యర్థాల నిర్వహణను పర్యవేక్షించేందుకు సిసి కెమేరాలను అమర్చి నిరంతరం వ్యర్థాల నిర్వహణను పర్యవేక్షిస్తుండాలని,అనధికారంగా వ్యర్థాలను వేయకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం జక్కంపూడి లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్,అజిత్ నగర్ లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తొలుత దానిని పరిశీలించి అక్కడున్న వ్యర్థాలను లెవెల్ చేసి పునరుద్ధరణ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అజిత్‌సింగ్‌నగర్‌లో ఉన్న ఎక్సెల్ ప్లాంట్,గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యర్థాలు వేరుచేసేలా శానిటరీ ఇనస్పెక్టర్లు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి,చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ పి.రత్నావళి,ప్రాజెక్ట్స్ ఎస్ఇ రామ్మోహన్,చెఇ ఏఎస్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు 2029నాటికి పక్కా ఇల్లు: మంత్రి కొలుసుపార్థసారథి

పెనమలూరు/కంకిపాడు ఆగష్టు 20 ప్రభాతవార్త : రాష్ట్రంలో ఇల్లులేని నిరుపేదలందరికీ 2029వ సంవత్సరం నాటికి ఇల్లు కట్టించి ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసుపార్థసారథి పేర్కొన్నారు. కంకిపాడు మండల వ్యవసాయమార్కెట్ కమిటీ ప్రాంగణంలోని హౌసింగ్ గోదామును మంగళవారం ఆయన తనిఖీ చేసారు. గోదాములో ఉన్న గృహనిర్మాణ సామాగ్రి నిల్వ రిజిస్టర్లు తనిఖీ చేసారు. పంపిణీ రసీదులు, రికార్డులను పరిశీలించారు. లబ్ధిదారులకు పంపిణీ చేయవలసిన హౌసింగ్ సామాగ్రి భద్రతను గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదాముకు అందిన సామాగ్రిని సజావుగా నమోదు చేసి



హౌసింగ్‌గోదాము అధికారులను ప్రశ్నిస్తున్న గృహనిర్మాణ శాఖామంత్రి కొలుసుపార్ధసారది

అర్హులైన లబ్దిదారులకు పంపిణీ చేయాలని, నిల్వ వివరాలు ఏ మాత్రం తేడా లేకుండా రికార్డులు పక్కాగా నిర్వహించాలని మంత్రి అధికారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో గృహనిర్మాణాల కోసం నిర్ణీత కాలవ్యవధిలోనే ఈ సంవత్సరం 1.25లక్షల గృహాల నిర్మాణం పూర్తి చేయాలని తెలిపారు. ఈ సంవత్సరం టిడ్కో ఇళ్ళ ను పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ కార్యదర్శి మెయిదిన్‌దివాన్,ఇంఛార్జ్ కలెక్టర్ గీతాంజలిశర్మ, పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్,హౌసింగ్ సి.ఇ.జి.వి. ప్రసాద్,కృష్ణా,ఎన్‌టిఆర్ జిల్లాల హౌసింగ్ పీడీలు,ఏఈ అబ్దుల్‌జిలానీ పాల్గొన్నారు.

## అన్న క్యాంటిన్లను నిరంతరం పర్యవేక్షించండి

### మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,ఆగష్టు 20 ,ప్రభాతవార్త:** అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చూసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని ఆయన నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 11 అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన 11 నోడల్ ఆఫీసర్లు,11 పరిశీలన ఆఫీసర్లు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, అన్న క్యాంటీన్లో వసతులు కాని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కానీ ఎటువంటి సమస్య అయినా వెంటనే సంబంధిత శాఖలకు తెలియపర్చాలని, సమస్యను సంబంధిత శాఖాధిపతులు, 15 నిముషాలలో పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.ప్రతి రోజు ఉదయం పరిశీలనాధికారులు ఆహారంలో నాణ్యత, ఇస్తున్న టోకెన్లు,క్యాంటీన్లో ప్రజలకు కల్పించిన సదుపాయాలలో సమస్యలేమైనా ఉంటే గమనించి వెంటనే తెలియచేయాలన్నారు. హెచ్‌బి కాలని అన్న క్యాంటీన్,ఆర్టీసి వర్క్‌షాప్ రోడ్ అన్న క్యాంటీన్ల నోడల్ ఆఫీసర్‌గా డిఇఇ సతీష్‌కుమార్, పరిశీలనాధికారిగా,వెల్ఫేర్ సెక్రటరీలు రమ్యకృష్ణ, సురేష్‌లు,గాంధీజీ మహిళా కళాశాల అన్న క్యాంటీన్ల నోడల్ ఆఫీసర్‌గా టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ జి.ప్రసాద్,పరిశీలనాధికారిగా వెల్ఫేర్ సెక్రటరీ అశోక్‌రాణి,ధర్నా చౌక్ అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్‌గా అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు,పరిశీలనాధికారిగా వెల్ఫేర్ సెక్రటరీ పతంగి రామకృష్ణ,బావాజీపేట అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్‌గా ఈఈ వి.శ్రీనివాస్, వెల్ఫేర్ సెక్రటరీ కాసింబీషేక్,అయోధ్యనగర్ అన్న క్యాంటీన్‌కు నోడల్ ఆఫీసర్‌గా ఎసిపి-2 జగదీష్, పరిశీలనాధికారిగా వెల్ఫేర్ సెక్రటరీ రాంబాబు, సింగ్‌నగర్ అన్న క్యాంటీన్‌కు నోడల్ ఆఫీసర్‌గా శానిటరీ సూపర్‌వైజర్‌గా రమేష్‌బాబు ,పరిశీలనాధికారిగా వెల్ఫేర్ సెక్రటరీ బాబు ప్రభాకరరావు,ఏపిఎస్ఆర్ఎంసి హైస్కూలు అన్న క్యాంటీన్ నోడల్ ఆఫీసర్‌గా డిప్యూటీ సిటీ ప్లానర్



మాట్లాడుతున్న మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర

జుబెన్,పరిశీలనాధికారిగా వెల్ఫేర్ సెక్రటరీ పద్మ,నేతాజీ బ్రిడ్జి వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌కు నోడల్ ఆఫీసర్గా శానిటరీ సూపర్‌వైజర్ సలీం అహ్మద్,పరిశీలనాధికారిగా వెల్ఫేర్ సెక్రటరీ రాగిణిలు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి అన్న క్యాంటీన్ నివేదికను ప్రతి పూట ఎన్ని టోకెన్లు ఇచ్చారు,ఆహారం ఎన్నింటికి క్యాంటీన్ వద్దకు వచ్చింది, ఏ సమయం నుండి ప్రజలకు టోకెన్ల ద్వారా ఇస్తున్నారు,త్రాగునీరు,మరుగుదొడ్ల నిర్వహణ,హ్యాండ్ వాష్,సదుపాయాలు ఎలా ఉన్నాయి అని నిరంతరం పర్యవేక్షిస్తూ నివేదికను సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జన్మదిన వేడుకలు

**నందిగామ ఆగష్టు 20 ప్రభాతవార్త:** నందిగామలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ 80వ జన్మదిన వేడుకలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ గాంధీ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న మహోన్నత నాయకులని కొనియాడారు. రాజీవ్ గాంధీ పాలన హయాంలో దేశం అభివృద్ధి పథంలో నడిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న ఏస్ఐ సత్కరించిన సిబ్బంది

**వత్సవాయి ఆగస్టు 20 ప్రభాతవార్త:** వత్సవాయి పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వెళుతున్న ఎస్ఐ అభిమన్యు ను పోలీస్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అభిమానులు మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి ఎస్ఐ పి.ఉమామహేశ్వ రరావు మరియు సిబ్బంది పాల్గున్నారు.



## 'కండ్లకలక పట్ల అవగాహనతో ముందస్తు జాగ్రత్తలు'

**విజయవాడ, ఆగస్టు 20, ప్రభాతవార్త:** కండ్లకలక పట్ల అవగాహన పెంచుకుని ముందస్తు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని ఎల్వీ సీఈఐ నేత్ర వైద్యులు డాక్టర్ అనాహిత కాటే సూచించారు. ఈమేరకు మంగళవారం విజయవాడలోని ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ కోడే వెంకటాద్రి చౌదరి క్యాంపస్‌లో జరిగిన వైద్యసదస్సుల్లో నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ అనాహిత కాటే వివరాలు తెలిపారు. కండ్లకలక సంభవించుటకు వైరస్‌లు, బ్యాక్టీరియా అలర్జీలు అవేని ప్రధాన కారణమని, కండ్లకలకను సాధారణంగా పింక్ఐ అని పిలుస్తారని తెలిపారు. దీని నుంచి త్వరగా కోలుకోవటానికి చికిత్స దోహదపడుతుందని అన్నారు. కండ్లకలక వ్యాప్తిని నివారించటానికి పరిశుభ్రత చాలా అవసరమని, ఆయా లక్షణాలు కన్పిస్తే నేత్రవైద్యులను సంప్రదించాలని కోరారు



డాక్టర్ అనాహిత

## ప్రమాదభతంగా వైరా రహదారి..

వత్సవాయి ఆగస్టు 20 ప్రభాతవార్త: ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలంలోని ప్రధాన రహదారి అయినా చిల్లకల్లు వైరా రహదారి అత్యంత ప్రమాదపరితంగా ముఖ్యంగా లింగాల నుంచి వత్సవాయి వెళ్లే మార్గంలో మలుపు దగ్గర అత్యంత ప్రమాదకరంగా ఉండటం చేత వేగంగా వచ్చే వాహనాలు అదుపుతప్పి ప్రమాదం జరిగేలా ఉన్నాయి. గతంలో ఇక్కడ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు రోడ్డు మధ్యలో గుంట తీసి మరమ్మతులు చేశారని, ఆ తర్వాత ఆర్ అండ్ బి వారు దానిపైన తారు రోడ్డు వేయకుండా వదిలి వేశారని స్థానికులు తెలియపరిచారు. ఇదే మార్గంలో మండల అధికారులు ప్రతిరోజు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ కూడా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని, ఆర్ అండ్ బి మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు స్పందిస్తే ముందస్తు జరగబోయే ప్రమాదం నుంచి ప్రాణాలను కాపాడవచ్చునని, ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు గాని, వేగ నియంత్రకాలు గాని ఏర్పాటు చేయాలని, అలాగే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ఇదేవిధంగా లింగాల మునేటి వంతెన కూడా అత్యంత ప్రమాదకరంగా తయారయింది. వంతెన చివర చిల్యాల వైపు పలుచోట్ల రహదారిపై పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఈ గోతుల్లో మట్టి పెద్ద పెద్ద రాళ్ళు వేయడంతో రాత్రిపూట ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల గురువతున్నారు. ఇదేవిధంగా మక్కపేట చిలకలు గ్రామాల మధ్య కూడా రహదారి పలుచోట్ల దెబ్బతిన్నది. వత్సవాయి బోనకల్లు గ్రామాల మధ్య ఇటీవల నిర్మించిన కల్వర్టు వద్ద కూడా రహదారి దెబ్బతినడంతో ఇప్పటికే పలువురు మృతి చెందారు. ఈ రహదారిపై ప్రమాదాలు జరగకుండా పలువురు ప్రాణాలు పోకుండా ఉండాలంటే తక్షణమే సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయవలసిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.



## దోమ రహిత సమాజం ఆరోగ్యానికి సోపానం : ఎంపిహెచ్‌సి

ఎ కొండూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త : ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల ఆరోగ్య కేంద్రం (ఎంపిహెచ్‌సి) డాక్టర్ వి.స్వాతి, సిబ్బంది మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి.స్వాతి ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల దోమల వృద్ధిని నివారించవచ్చని దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, మెదడు వాపు వ్యాధులు రాకుండా వాటి నివారణకు కృషి చేయాలని, దోమ రహిత సమాజం ఆరోగ్యానికి సోపానమని డాక్టర్ వి.స్వాతి తెలిపారు. ఈ ర్యాలీలో మండల పిహెచ్‌సి సూపర్‌వైజర్ ఎం.బాలమురళీకృష్ణ, హెచ్‌వి పద్మావతి, ల్యాబ్ టెక్నిషియన్ శ్రీనివాసరావు, ఎఎన్ఎ శిరీష, ఎంపిహెచ్‌సి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు


**తిరువూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు జనసేన పార్టీ కార్యాలయంలో మరియు స్థానిక పరిపూర్ణ అనాధ బాలల ఆశ్రమంలో బస్టాండ్ దగ్గరలో ఉన్న ఐడియాస్ సేవా సంస్థ మరియు అమ్మ ఆశ్రమం, రమణ మహర్షి ఆశ్రమాల్లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను తిరువూరు జనసేన పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించి అన్నదాన వితరణలు గావించారు. ఆశ్రమాల్లోని చిన్నారులు చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉయ్యూరు జయప్రకాష్ (డుంబు), రామిశెట్టి జగన్, పసుపులేటి రవీంద్ర, లింగనేని సుధాకర్, ఉయ్యూరు మీనా కుమారి, తరుణ్, ఉయ్యూరు శరత్ కుమార్, ప్రసాద్, చిలకా వినోద్ కుమార్, చంద్రశేఖర్, తోట రామకృష్ణ, పెరుమాళ్ల మనోజ్, వీరేంద్ర, బెల్లంకొండ సుధీర్, కోట రాధా, బత్తుల వెంకటేశ్వరరావు, పరిపూర్ణా సేవా సంస్థ నిర్వాహకులు సిరికొండ నాగేశ్వరరావు, ఐడియాస్ డైరెక్టర్ సారీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



మెగాస్టార్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అనాధాశ్రమ చిన్నారులు

## అభ్యుదయ కవిగా అడిగోపుల నిలుస్తారు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 20,ప్రభాతవార్త : అడిగోపుల వెంకటరత్నం అభ్యుదయ కవిగా నిలుస్తారని విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూ పరాణి పేర్కొన్నారు. వర్సిటీలోని తెలుగు,ప్రాచ్య భాషా విభాగం,పెన్షనర్స్ సంక్షేమ



సంఘం సంయుక్తాధ్వర్యంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ ఇంజనీర్‌గా పనిచేసిన అడిగోపుల వెంకటరత్నం సంస్మరణ సభ మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆచార్య స్వరూపారాణి మాట్లాడుతూ అడిగోపుల వెంకటరత్నం సాహిత్యాన్ని వ్యక్తిత్వాన్ని కొనియాడారు. ఆయన రచించన 28కవితా సంపుటాలు,ఒక కథ సంపుటిలపై ప్రశంసలు కురిపించారు. నేటి విద్యార్థి,పరిశోధకులు ఆయన రాసిన కవితా సంపుటాలను కథ సంపుటాలను పరిశీలన చేసి వాటిపై అధ్యయనం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమానికి తెలుగు విభాగాధిపతి ఆచార్య ఈ.మాధవి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మాజీ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్ మూర్తి,మాజీ రిజిస్ట్రార్లు ఆచార్య ఎన్.రంగయ్య, రావెల సాంబశివరావు,ఎకనామిక్స్ విభాగం పూర్వ అధ్యాపకులు ఆచార్య సిఎస్ఎన్ రాజు,మాజీ జాయింట్ రిజిస్ట్రార్ వి.మాణిక్యాల రావు,యూజీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్వీ కృష్ణారావు,ఫైనాన్స్ ఆఫీసర్‌గా పనిచేసిన జగన్నాధ రావు,తదితదరులు అడిగోపుల వెంకటరత్నం గొప్పతనాన్ని కొనియాడుతూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విభాగం అతిధి అధ్యాపకులు, పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిలాసఫర్స్ పార్కు అభివృద్ధి చేయాలి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 20,ప్రభాతవార్త :** వర్సిటీలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ గ్రంథాలయం వద్ద ఏర్పాటుచేసిన ఫిలాసఫర్ పార్కు,సైంటిస్ట్ పార్కులను అభివృద్ధి చేయాలని మాజీ విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ కోరారు.ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ఫిలాసఫర్స్,సైంటిస్టుల గురించి భావితరాలకు తెలియచెప్పే ఉద్దేశ్యంతో వాటిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.న్యాక్ కమిటీ వర్సిటీలో పర్యటించినప్పుడు లైబ్రరీతోపాటు థింకర్స్ పార్కును, సైంటిస్టుల పార్కును సందర్శించి అభినందించారని గుర్తుచేశారు.ఇప్పటికే వర్సిటీలో స్వాతంత్ర్య సమరయోధులు,మహానీయులు మహాత్మాగాంధీ,డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్,బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతిరావు ఫూలే,భగత్‌సింగ్,కొమరం భీమ్,సుభాష్ చంద్రబోస్,రవీంద్రనాథ్ ఠాగూర్,అబ్దుల్ కలాం వంటి విగ్రహాల ద్వారా విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందుతుందని పేర్కొన్నారు. అలాగే ఫిలాసఫర్స్ పార్కు ద్వారా అంతర్జాతీయంగా ఆయా రంగాల్లో నిష్ణాతులుగా పేరొందిన పిలాసఫర్‌ల గురించి యూనివర్సిటీ యువతకు తెలియజేయాల్సిన బాధ్యత వర్సిటీపై ఉందన్నారు.

# పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు

నరసరావుపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మంగళవారం పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. టౌన్‌హాల్లోనూ, ప్రకాష్‌నగర్‌లోనూ, ఇస్సపాలెం గ్రామంలోనూ, ఏలాబజార్‌లోనూ జరిగిన వివిధ శుభకార్యాలలో ఆయన పాల్గొన్నారు. నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. అదే విధంగా గుంటూరు రోడ్డులోని స్వర్గపురిని అధికారులు, పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గపురి అభివృద్ధిని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేయడం జరిగిందన్నారు. స్వర్గపురితో పాటు స్మశానవాటికలను గ్రామాలలో సైతం ఏర్పాటు చేశామన్నారు. గతంలో మనిషి చనిపోతే అంత్యక్రియలు నిర్వహించడం కుటుంబసభ్యులకు ఎంతో ఇబ్బందిగా ఉండేదన్నారు. గతంలో పలు గ్రామాల్లో స్మశానవాటికలోకి వెళ్ళేందుకు సైతం మార్గం లేకుండా ఉండేదన్నారు. అదే విధంగా అవసరమైన నీరు ఎక్కడో దూర ప్రాంతం నుండి నిర్వాహకులు తెచ్చుకునేవారని గుర్తు చేశారు. అదే విధంగా స్మశాన స్థలాలు సైతం కబ్జాలకు గురయ్యాయని తెలిపారు. ఇటువంటి పరిస్థితులలో సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో స్మశానవాటికల అభివృద్ధిని చేపట్టడం జరిగిందన్నారు. కుల, మతాలకు అతీతంగా మైనార్టీ సోదరులకు, హిందువులకు, క్రైస్తవులకు వారికి సంబంధించిన స్మశానవాటికల చుట్టూ ప్రహరీ గోడలు ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా వెళ్ళేందుకు మార్గంలో సి.సి.రోడ్లు, నీటి సౌకర్యం కోసం బోరింగ్ కల్పించామని గుర్తు చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో స్మశానవాటికలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురి కావడంతో తిరిగి పిచ్చిమొక్కలు పెరిగి ఇబ్బంది వచ్చిందన్నారు. అధికారులు ప్రస్తుతం వీటిపై దృష్టి పెట్టి సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు

## అప్పికట్ల సాయిబాబా దేవాలయంలో ఎమ్మెల్యే వేగేశన పూజలు

**బాపట్ల, ఆగస్టు20,ప్రభాతవార్త:** బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో చిన్న సాయిబాబా దేవాలయంలో బాపట్ల శాసన సభ్యులు మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబ దేవాలయం 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా , బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు గెలిచి నందుకు గ్రామస్తులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వేగేశన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల అధ్యక్షులు ముక్కాముల సాంబశివరావు, ఇనగంటి గాంధీ, గుత్తికొండ రాజేష్, కుర్రా మాధవరావు, సర్పంచ్ రజని, ఆచంట అమరేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

## వసతి గృహాల్లో సమస్యలు ఉంటే కఠిన చర్యలు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు20, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ వసతిగృహాలలో సమస్యలు, సౌకర్యాల లేమి ఉంటే సంబంధిత భాద్యులపై



వసతి గృహంలో రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

ప్రభుత్వం కఠిన చర్యలు ఉంటాయని, మాజీమంత్రి, సీనియర్ టిడిపి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. అనకాపల్లి హస్టల్ ఘటన నేపద్యంలో రాష్ట్రంలోని మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను, వసతిగృహాలు, అనాధాశ్రమాలపై నిశిత దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని ప్రత్తిపాటి తెలిపారు. మంగళవారం స్థానిక పురుషోత్తమపట్నంలో ఉన్న గిరిజన సంక్షేమ పాఠశాల వసతిగృహాన్ని ప్రత్తిపాటి తనిఖీచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. వసతుల కల్పనలో నిర్లక్ష్యం గురించి విద్యార్థులు ప్రత్తిపాటికి ఏకరువు పెట్టారు. కొంతకాలంగా పలు సమస్యలతో పడుతున్న తీవ్ర ఇబ్బందుల గురించి ఆయన దృష్టికి విద్యార్థులు తీసుకువచ్చారు. మరుగుదొడ్ల దుస్థితి, భవనం పై కప్పు పెచ్చులూడి కిందపడుతున్నాయని, వానవస్తే నీరు కారి సతమతం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలన్నీ సావధానంగా విన్న ప్రత్తిపాటి వసతి గృహంలో సమస్యలు, వసతుల కల్పనపై గిరిజన సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి దృష్టికి తీసుకెళ్లారు. ఆమెతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని వారి సంఖ్యను పెంచడంపై దృష్టి పెట్టాలని సిబ్బందికి ప్రత్తిపాటి సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్‌లో ఉన్నతి శిఖరాలు అధిరోహించాలని ప్రత్తిపాటి వారికి సూచించారు. అంతేకాక ఇకపై క్రమం తప్పకుండా నియోజకవర్గం పరిధిలోని అన్ని వసతి గృహాలను తరచు సందర్శిస్తూ ఉంటానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. సమస్యలు ఏం ఉన్నా ధైర్యంగా తన దృష్టికి తీసుకురావొచ్చని, భాద్యులపై చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతి

**సత్తెనపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ 81వ జయంతిని మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మతసామరస్యాన్ని ఆయన బలంగా పెంచారని తెలిపారు. జాతీయ సమైక్యతతో శాంతిని సాధించారన్నారు. దేశం అభివృద్ధికి శాస్త్ర సాంకేతిక రంగాలు ఎంతో అవసరమని భావించి కంప్యూటర్లకు నాంది పలికారని తెలిపారు. భారతదేశం అంతా ఉన్నత విద్యను పెంపొందించారని తెలియ జేశారు. మహిళలకు 37 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. దేశ అభివృద్ధిలోనూ, ప్రజా సంక్షేమంలోనూ ఆయన తెచ్చిన సంస్కరణలు అందరికీ ఆదర్శమని నాయకు లు తెలియజేశారు. కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్.చాంద్‌బాషా, ముప్పాళ్ళ మండల నాయకులు కోట ఆనంద్, బీసీ సెల్ నాయకులు మంగళపురి శంకరరావు, శేఖర్, మోహన్‌రావు, మస్తాన్‌వలి, హైదర్, కోటపాటి సాంబశివరావు, గుజ్జర్లపూడి అబ్రహం, మెకానిక్ శివ, మీసాల శంకర్, బొడ్డేటి రవితేజ తదితరులు పాల్గొన్నారు.



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఘనంగా ముగిసిన వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహోత్సవాలు

**వినుకొండ, ఆగస్టు20, ప్రభాతవార్త:** స్థానిక శ్రీనివాసనగర్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహోత్సవాలు మంగళవారం ఘనంగా



ముగిశాయి. ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగశ్రీను రాయల్ తదితర నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో రాష్ట్రంలో సంవృద్ధిగా వర్షాలు పడి జలాశయాలు నిండుకుండలా మారాయన్నారు. సీఎం చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వం లో రాష్ట్రం, ఎమ్మెల్యే జీ.వీ నాయ కత్వంలో వినుకొండ ప్రాంతం అన్ని విధాలుగా అభివృద్ధి చెంది అన్ని రంగాల్లో ముందుండాలని స్వామివారి ఆశీర్వా దాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు.

## ఎస్‌ఐకు ఘన సత్కారం

దుర్గి, ఆగస్టు 20, ప్రభాతవార్త : దుర్గి ఎస్సైగా నూతన బాధ్యతలు చేపట్టిన యల్.సుదీర్‌కుమార్‌కు దళిత సంఘ నాయకులు మంగళవారం ఘన సత్కారం చేశారు. ఎమ్మార్పీయస్, దళిత బహుజన సంక్షేమ సేవాసంఘం ఆధ్వర్యంలో ఎస్సై సుధీం కుమార్‌కు శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా ఉత్తమ సేవా పురస్కార అవార్డు గ్రహీత కుక్కమూడి ప్రసాద్‌ను ఎమ్మార్పీయస్ నాయకులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ జిల్లా ఉపాధ్య క్షులు కందుకూరి రమేష్‌మాదిగ, పల్నాడు జిల్లా బివియంసి సభ్యులు, రాష్ట్ర నాయకులు కొత్తపు మరియదాసు, రాయపాటి కృపాదానం, రాయపాటి మరియదాసు, వింజమూరి సంజయ్, వింజమూరి శ్యామ్, రాయపాటి సైదులు, రాయపాటి మరియదాసు, విఆర్వో కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సైను సన్మానిస్తున్న దళిత సంఘాల నాయకులు

## ప్రభుత్వాసుపత్రికి ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ అరుణ్‌బాబు

గురజాల, ఆగస్టు 20 ప్రభాతవార్తః పట్టణంలోని కారంపూడి రోడ్డులో గల ప్రభుత్వాసుపత్రిని



మంగళవారం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని సౌకర్యాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. గదుల్లో లైట్లు, ఫ్యాన్లు లేకపోవడంతో సిబ్బంది పిలిచి వెంటనే వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోగులను ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యసేవలపై అడిగి తెలుసుకున్నారు. ప్రజలు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సిపిఆర్‌పై విద్యార్థులు అవగాహన అవసరం

### -రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ షేక్ జానీ రసూల్

**పొన్నూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:** విద్యార్థులు సీపిఆర్‌పై అవగాహన పెంచుకోవాలని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ షేక్ జానీ రసూల్ సూచించారు. స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో మంగళవారం రక్తదానం, ప్రాణాపాయ పరిస్థితిలో సిపిఆర్ గురించి వివరించారు. రసూల్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో వున్నవారికి ప్రాణ రక్షణ కల్పించడం సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించి ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని చేయడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో వున్నవారికి కాపాడవచ్చన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించి రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రవి రాకేష్ దేవ్ మాట్లాడుతూ యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. చదువుతోపాటు సామాజిక సేవ చేయాల్సిన అవసరాన్ని విద్యార్థులు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి ఎన్.బాల కృష్ణ, రోటరీక్లబ్ సభ్యులు, కొల్లిపర ఆంజనేయులు, జీఎంఎస్ గుప్తా, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.




## త్వరలోనే స్థానిక సంస్థల సమస్యలన్నింటికి పరిష్కారం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగష్టు 20, ప్రభాతవార్త: ఆర్థికంగా ఉన్న సమస్యలు తొలగించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు, జవాబుదారితనంతో రాష్ట్ర స్థానిక సంస్థలను ముందు వరుసలోనిలపడమే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం అని మా జీమంత్రి, సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



పట్టణంలో అడ్డరోడ్డు సెంటర్ వద్ద నిల్వఉంచిన చెత్తా చెదారాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

అన్నారు. గత వైకాపా ప్రభుత్వం దారి మళ్లించిన స్థానిక సంస్థలకుచెందిన రూ 1,452 కోట్లు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో వాటికి విడుదల చేయడమే ఇందుకు నిదర్శనం అని ప్రత్తిపాటి తెలిపారు. మంగళవారం పట్టణంలోని మెయిన్ బజార్‌కెబిరోడ్, మార్కెట్ రోడ్‌లోని మురుగు కాల్వలను ప్రత్తిపాటి పరిశీలించారు. మురుగు కాలువలలో వ్యర్థాలు పేరుకుపోయి నీరు రహదారిపై పారుతుందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వర్షాలు కురిసినప్పుడు మురుగు కాలువలలో నీరు నిలిచి చాలా అసౌకర్యంగా ఉంటుందని తెలిపారు. మురుగుకాలువలలో తక్షణమే వ్యర్థాలను తొలగించాలని మున్సిపల్ అధికారులను ప్రత్తిపాటి ఆదేశించారు. కాల్వలపై ఉన్న ఆక్రమణలను తొలగించాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెట్ సెంటర్‌లో పార్కింగ్ స్థలం లేక రహదారి పైనే నిలుపుతున్నారని దాంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఈ సమస్యపై కూడా దృష్టి సారించాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. అధికారులంగా గత ప్రభుత్వ వాసనలను పూర్తిగా వదిలించుకొని ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్న విషయాన్ని నిరంతరం దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని ప్రత్తి పాటి అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవింద రావు, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, కనమర్ల పూడి రమేష్, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కౌన్సి లర్లు, పారిశుధ్య అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## భూమి మా జీవనాధారం - మాకు న్యాయం చేయండి

**- సుగాలి తెగకు చెందిన భూమిని ఆక్రమించేందుకు కన్నేసిన స్థానిక నాయకులు**

**- ఫిర్యాదు అనంతరం కేసు నమోదు చేసిన అచ్చంపేట సి.ఐ.**

**పెదకూరపాడు, (అచ్చంపేట) ఆగస్టు 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సల్లగరిక గ్రామంలో గత 20 సంవత్సరాల నుంచి అటవీ భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని సుగాలి తెగకు చెందిన సఫావత్ రవీంద్రభాయ్ సఫావత్ మార్వాడి భాయ్ తెలిపారు. ఎంతో కాలంగా కష్టపడి శ్రమించి భూమిని సాగు చేస్తున్న మాపై స్థానిక నాయకులు అడ్డుకుని ప్రభుత్వం మాకు ఇచ్చిన భూములను స్వాహా చేసేందుకు పూనుకున్నారని వారు తెలిపారు. గత సంవత్సరం వ్యక్తిగత అటవీ హక్కు పత్రాన్ని కూడా అందించాలని అందులో మెట్ట సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న తమపై స్థానిక నేతలు దాడికి యత్నించి తాము సాగు చేసుకున్న భూమిని లాక్కునేందుకు పన్నాగాలు పన్నుతున్నారని తమకు రక్షణ కల్పించాలంటూ కోరారు. ఈ విషయమై అచ్చంపేట పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. తమ ప్రాణానికి హాని ఉందంటూ ఆ మహిళలు ఆరోపించారు. పోలీసులు రక్షణ కల్పించి రెవిన్యూ శాఖ తమ భూమిని కాపాడాలని లేకుంటే ఆత్మహత్య శరణ్యమని వారు వాపోయారు. ఊరు చివర ఉంటున్న తమ నివాసాలలో తమకు రక్షణ కరువైందని ఏ సమయంలో స్థానిక నాయకులు దాడి చేసి తమకు ప్రాణహాన్ని కల్పించే అవకాశాలు ఉన్నాయని పోలీస్‌శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తమకు ప్రాణ రక్షణ కల్పించాలని రవీంద్రభాయ్ మార్వాడి భాయ్ కోరారు.



బాధితులు

**అచ్చంపేట సి.ఐ. వివరణ**

బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం వారికి ఎలాంటి ప్రాణహాని ఉండదు. నిందితులపై పలు కేసులు నమోదు చేయడం జరిగింది. పూర్తి వివరాలు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు అందజేత

**నూజెండ్ల, ఆగస్టు20, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దవరం ఎంపిపి పాఠశాల పూర్వ విద్యార్థి దూపాటి కిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కాపీ



రైటింగ్ పుస్తకాలు అందించారు. ఈ సందర భంగా స్కూల్ హెచ్‌ఎం ఘంటా నాగేశ్వరరావు కిరణ్‌ను అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతంగా ఎదగాల న్నారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పెద్దల చేతుల్లోకి పేదల భూములు : జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు పెంటేల బాలాజీ

చిలకలూరిపేట, ఆగష్టు 20, ప్రభాతవార్త: భూమిలేని నిరుపేదల జీవనోపాదికి గత ప్రభుత్వాలు పంపిణీ చేసిన అసైన్డ్ ల్యాండ్స్‌ను కూడా వైసిపి నేతలు వదలలేదని, ప్రతి అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకొన్న వైసిపి నేతల నుంచి భూములను స్వాధినం చేసుకోవాలని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాజమాన్య హక్కుల కల్పనపై గత వైకాపా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి ముందే అమాయక పేదలనుంచి భూములను చౌకగా కొనేసి ఈమ అధినంలోకి తెచ్చుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయంతో 20 ఏళ్లు నిండిన అసైన్డ్ భూములను లబ్ధిదారులైన ఎస్సీ, ఎస్టీ, బీసిల నుంచి వైసిపి నేతలు కారు చౌకగా కొట్టేశారన్నారు. షుమారు 9లక్షల ఎకరాలను నిషిద్ధ జాబితా నుంచి తప్పించగా ఇందులో షుమారు 20 వేల ఎకరాల భూములను వైసిపి నేతలు తమ పేరిట, బినామీల పేరిట చకచకా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నా రన్నారు. కూటమి ప్రభుత్వం రావడంతో ఫ్రీహోల్డ్ వ్యవహరంలో పెద్దల పాత్ర ఉందని గ్రహించి ఆ భూమలు రిజిస్ట్రేషన్లు మూడు నెలలు విత్ హోల్డ్‌లో పెట్టాలని ఆదేశించడంతో వైసిపి పెత్తం దార్లు పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉంద న్నారు. గ్రామాలలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సెప్టెంబర్ 1నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిం చనుందని, ఆ సమయంలో మరిన్ని వాస్తవలు వెలుగు చూస్తాయన్నారు. పేదలనుంచి వైసిపి నాయ కులు కొల్లగొట్టిన భూములను స్వాధినం చేసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలాజీ కోరారు.

## బిఎల్వోలు ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలి

### -నియోజకవర్గ ఓటు నమోదు అధికారి హరిహరనాథ్

**పొన్నూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ప్రతి బిఎల్వో వారికి నిర్దేశించిన పోలింగ్ స్టేషన్ పరిధిలో ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాను సరిచూడాలని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబరు 29వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. ప్రకటించిన ముసాయిదా జాబితాపై అభ్యంతరాలుంటే నవంబరు 28వ తేదీ లోపు తెలియజేవచ్చున్నారు. వచ్చిన క్లెయిములను పరిశీలించి జనవరి 6వ తేదీన ఓటర్ల తుది జాబితా విడుదల చేయడం జరుగు తుందన్నారు. రాజకీయ పార్టీల నాయకులకు సందేహాలు న్నట్లయితే నేరుగా తనను సంప్ర దించవచ్చన్నారు. ఓటర్ల జాబితా నూరుశాతం పక్కాగా ఉండే విధంగా తయారు చేయాలన్నదే ఎన్నికల కమిషన్ ముఖ్య ఉద్దేశమన్నారు. రాజ కీయ పార్టీల నాయకులు కూడా ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చడానికి, తీసివేయడానికి, సవర ణలకు దరఖాస్తులను సంబంధిత వ్యక్తులతో అందించేవిధంగా చూడాల న్నారు. సమావేశంలో తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, టిడిపి నాయకుడు మాదల వెంకటేశ్వరరావు, బిజెపి నాయకుడు కలపాల శ్రీనివాసరావు, వైకాపా నాయకుడు గోపిశెట్టి వాసు తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్

## రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**చిలకలూరిపేట, ఆగష్టు20, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశానికి చిన్నవయసులోనే ప్రధానమంత్రిగా అత్యధిక మెజారిటీతో ఎన్నికై అత్యుత్తమ పాలన అందించిన ఆదర్శ ప్రజా పాలకుడు



రాజీవ్‌గాంధీ అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించా రు. షేక్ నసిరుద్దిన్, షేక్ సలాం, చేరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకర హరిబాబు, ఇంటూరి భవాని వెంకటేష్, పూర్ణచంద్రరావు, కె స్వప్నకుమార్, షేక్ భాషా, అంజిరెడ్డి, శ్రీనివాస్, హరిబాబు, వెంకటరత్నం, శ్యాంబాబు, రఫీ, ఖాజా బుడే, శ్రీనివాసరావు, రామాంజనేయ సింగ్, షేక్ సుభాని పాల్గొన్నారు.

## కొండ్రముట్లలో పశు వైద్య శిబిరం

**ఈపూరు, ఆగస్టు20, ప్రభాతవార్త:** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో పశు వైద్యశిబిరం మంగళవారం ఏర్పాటు చేశారు. అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాజుపాలెం సహాయ సంచాలకులు జి.



వీరయ్య పాల్గొని పశువులకు గర్భకోశ వా ధులకు చికిత్స అందించారు. ఉచితంగా మందు లు పంపిణీ చేశారు. పశువులు ఆరోగ్యంగా ఉండి సరైన సమయంలో ఎదకు వస్తే పశు సంపద పెరిగేందుకు అవకాశం ఉంటుందని పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి గోపాల్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్ బంద్‌కు సహకారం అందించాలి : మాలమహానాడు

**నరసరావుపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :** భారత్‌బంద్‌కు సహకారం అందించాలని మంగళవారం మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్‌పాల్, నాయకులు కోటా నాయక్, ముసుగు రవి, బాల, జయరావు, వెంకట్రావులు ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, డిఆర్ఓ వినాయకం, బులియన్ మర్చంట్ నాయకులు, ఇతర వ్యాపార సంస్థల నాయకులకు వినతిపత్రాలు అందజేశారు. మాయావతి పిలుపు మేరకు వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న భారత్ బంద్‌లో అన్ని వర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్‌పాల్ ఈ సందర్భంగా కోరారు.



ఎమ్మెల్యేకు వినవిపత్రం అందజేస్తున్న దృశ్యం

## ఆరోగ్య భీమా మరియు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**యడ్లపాడు, ఆగస్టు 20, ప్రభాతవార్త :** ఐటిపి బంగారు భవిష్యత్తు కార్యక్రమంలో సెట్స్ సంస్థ అధ్వర్యంలో ఆరోగ్య భీమా మరియు ఆర్థిక అక్షరాస్యత అంశాలపై మండల స్థాయి అవగాహన కార్యక్రమం పై మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇవోపిఆర్‌డి వరూధిని విచ్చేసి మాట్లాడుతూ అయుష్మాన్ భారత్, పిఎమ్‌జెజెవై, పిఎమ్‌ఎస్‌బివై వంటి జీవిత భీమా కార్యక్రమాల ద్వారా గ్రామాలలో ఉన్న పేదలకు ఆరోగ్య మరియు భీమా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సెర్ప్ సంస్థ ప్రతినిధులు వివరిస్తూ ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధానమంత్రి సూరక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పధకాల ప్రయోజనాలను వివరించారు.

## మేనేజ్‌మెంట్ వారీగా ఉపాధ్యాయ పోస్టులు సర్దుబాటు చేయాలి

### -యంఈఓకు వినతిపత్రం అందించిన ఎస్టీయు నాయకులు

**చిలకలూరిపేట, ఆగష్టు20, ప్రభాతవార్త:** మున్సిపల్ మేనేజ్‌మెంట్ వారీగా ఉపాధ్యాయ పోస్టులు సర్దుబాటు చేయాలని ఎస్టీయు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం యంఈఓ కె లక్ష్మీకి వారు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలలను సర్దుబాటు ప్రక్రియనుంచి మినహాయించాలని, ఒకవేళ మున్సిపల్ పాఠశాలలో కూడా 117 ప్రకారం సర్దుబాటు చేయాలని అనుకుంటే వెంటనే ప్రమోషన్ ప్రక్రియ పూర్తిచేసిన తరువాత మాత్రమే సర్దుబాటు చేయాలన్నారు. ప్రస్తుతం మునిసిపాలిటీలలో ఉన్న మెరిట్ కం రోస్టర్ సీనియారిటి జాబితాలను సిద్ధం చేసి ఆ తర్వాత మాత్రమే ఉపాధ్యాయ పోస్టులు సర్దుబాటు చేయాలన్నారు. సీనియర్స్ విల్లింగ్ ఇస్తే తప్పక ఆమోదించాలని అన్నారు. జీఓ 84 వల్ల ఎటువంటి ఉపయోగం లేదని దానిని రద్దుచేసి మున్సిపల్ స్కూల్స్‌కు అర్బన్ యంఈఓను నియమించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వకుండా జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో నింపడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి శ్రీనివాసరావు, ఎస్టియు నాయకులు వినుకొండ అక్కయ్య, మేకల కోటేశ్వరరావు, బి జయప్రకాష్, షేక్‌జమీర్ భాష, షేక్ ఫరీసా, యం కాలేషా, అంకమ్మరావు, వెంకటస్వామి, ఏడుకొండలు, సాగర్‌బాబు, సోమ్లానాయక్, పెట్లూరి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**నరసరావుపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :** నరసరావుపేట పల్నాడు జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మంగళవారం డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్.షర్మిల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు. చిన్న వయస్సులో దేశానికి ప్రధానిగా సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.ఎం.బాషా, ఎస్.కృష్ణ, విజయ లక్ష్మి, రోజి, రాణి, కొండలు ు పాల్గొన్నారు.

## వికాస్ విఐఐటి క్యాంపస్ విద్యార్థులకు మోటివేషన్ క్లాస్

చిలకలూరిపేట, ఆగష్టు20, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ సైకాలజిస్ట్ సంద్ర సుధీర్ మంగళవారం పట్టణంలోని విఐఐటి క్యాంపస్‌లో 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు మోటివేషన్ క్లాస్‌లు నిర్వహించారు. ముఖ్యంగా ఐఐటిలలో చదవడం వలన విద్యార్థులు ఎలా ప్రయోజనం పొందుతారో, ప్రపంచంలోనే గొప్పగొప్ప ఇన్నోవేషన్స్ అన్నికూడా ఐఐటి విద్యార్థులనుంచి ఎలా వచ్చినవో సుధీర్ విద్యార్థులకు వివరించారు. సిగ్గి, జమోటో, లెన్స్‌కార్ట్, ఓయో మొదలగు ఇన్నోవేషన్స్ అన్నికూడా ఐఐటి విద్యార్థులనుంచి వచ్చినవేనని తెలియచేశారు. మైక్రోసాఫ్ట్, గూగుల్ మొదలైన పెద్దపెద్ద సంస్థలకు సిఈఓలుగా ఉన్నవాళ్లు ఐఐటి వాళ్లేనని సుధీర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వికాస్ సంస్థల డైరక్టర్లు దండా పవన్‌కుమార్, రోజశ్రీ, ప్రిన్సిపల్స్ కల్పన, శ్యాంబాబు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

MN 7 PAGE-GNT:MN 7 PAGE-GNT 01/01/01 8:24 AM Page 1



# సత్తెనపల్లి కూరగాయల మార్కెట్‌లో పడకేసిన పారిశుద్ధ్యం

**- మూడు రోజులుగా తొలగించని కూరగాయల వ్యర్థాలు**

**సత్తెనపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త :** సత్తెనపల్లి కూరగాయల మార్కెట్‌లో పారిశుద్ధ్యం పడకేసింది. మూడు రోజులుగా కూరగాయల వ్యర్థాలు తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుంది.



కూరగాయల మార్కెట్‌లో వ్యర్థాలు పేరుకుపోయిన దృశ్యం

అధికారుల పర్యవేక్షణ ఎంతమాత్రం లేకపోవడంతో క్రిందిస్థాయి సిబ్బంది ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారు. దుర్వాసన వస్తుండటంతో అటువైపుగా రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా మారింది. ప్రతి రోజూ ఒక్కొక్క దుకాణం నుండి 15 కిలోల వరకు వ్యర్థాలు వస్తూ ఉంటాయి. 40 దుకాణాల నుండి వచ్చే వ్యర్థాలు ఐదారు క్వింటాళ్ళకు పైగానే ఉంటాయి. వాటిని ఎప్పటికప్పుడు తొలగించకపోతే సమస్య తీవ్రంగా ఉంటుంది. మూడు రోజుల నుండి వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోయాయి. కూరగాయల కొనుగోలు చేయడానికి ప్రజలు మార్కెట్‌కు రావాలంటే భయపడుతున్నారని వ్యాపారులు చెప్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వ్యాపారులు, ప్రజలు కోరుతున్నారు.

# పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

**కర్లపాలెం, ఆగస్టు20, ప్రభాతవార్త:** కర్లపాలెం మండలంలోని ఏట్రావారిపాలెం, కొత్త నందాయపాలెం గ్రామల్లో పశువులకు గాలికుంటు మరియు బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా మద్దు హను మంతరావు, గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మీ ప్రారంభించారు. హనుమంతరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 4-8 నెలల లోపు వయస్సు గల ఆడ దూడలకు బ్రుసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలు మరియు 4 నెలలు పైబడిన ఆవులకు, గేదేలకు గాలికుంటు



వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని రైతులకు సూచించారు. ఈ టీకాల కార్యక్రమం ఈనెల 20వ తేది నుండి సెప్టెంబర్ 18వ తేది వరకు కొనసాగుతుందని కావున గ్రామాల్లో పర్యటించే పశు వైద్య సిబ్బందికి ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందించి అన్ని పశువులకు సామూహికంగా టీకాలు వేయించేందుకు తొడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా. టి. శంకర్ రావు, మండల పశువైద్యాధికారి డా ఎం. రేచల్ దివ్య, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామసిరి టిఐ సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా అనే కార్యక్రమం

**పిట్టలవానిపాలెం, ఆగస్టు20, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ మరియు గ్రామసిరి టిఐ సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా అనే కార్యక్రమం భవిత అకాడమీ జూనియర్ కాలేజ్ నందు నిర్వహించారు. గ్రామసిరి టిఐ ప్రోగ్రామ్ మేనేజర్ కె వెంకటరావు మాట్లాడుతూ మీకు తెలుసా కార్యక్రమంలో ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తిస్తుంది ఎలా వ్యాపించదు ఎయిడ్స్ వ్యాధి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశం వివరించారు. ఈ కార్యక్రమంలో భవిత అకాడమి డైరెక్టర్ ఎస్‌కె నజీర్, ప్రన్సిపల్ కె సునీల్, ఐసిటిసి కౌన్సిలర్ జి స్వాములు, పిపిటిసిటి కౌన్సిలర్ నాగరాజ కుమారి, డిఎస్ఆర్‌సి కౌన్సిలర్ ఎస్ కె బాజీ, ఓఆర్‌డబ్ల్యుఓ లక్ష్మీ, ఓఆర్‌డబ్ల్యు ఎస్‌కె సర్తజ్ బేగం మరియు కాలేజీ విద్యార్థులు భవిత కాలేజ్, గ్రామసిరి టిఐ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒరిస్సా కార్మికుడు మృతి

**యడ్లపాడు, అగష్టు 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని యడ్లపాడు గ్రామ సమీపంలోని ఎన్ఎస్ఎల్ కంపెనీ సమీపంలోని సర్వీస్ రోడ్డులో ఒరిస్సా కార్మికుడు మృతి చెందిన సంఘటన చోటు చేసు కుంది. సంఘటనకు సంబంధించి ఎస్సై వి బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ఎన్ఎస్ఎల్ నూలు మిల్లులో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన బద్రిక్ జిల్లా సీల్హంతి మండలం గ్రామ నివాసి అయిన సుదర్శన్ జైన్ తన కుమార్తె కంపెనీలో విధులు నిర్వహించుతుంటే అతను కూడా ఇక్కడకు వచ్చి పనులు చేసుకుంటున్నాడని, అయితే సోమవారం రాత్రి టీకని కంపెనీలో పనిచేసే భగవాన్ పతితో కలసి బయటకు వెళ్లి తిరిగి వస్తున్న తరుణంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనటం జరగటంతో అక్కడికక్కడే మృతి చెందటం జరిగిందని, పక్కనే ఉన్న భగవాన్ పతికి ఎటువంటి గాయాలు కాలేదని, సంఘటనకు సంబంధించి విషయాన్ని వెంటనే మిల్లులో ఉన్న సిబ్బందికి తెలపగా వారు వచ్చి పరిశీలించి వెంటనే స్టేషన్‌కు సమాచారం ఇవ్వటం జరిగిందన్నారు. మృతుడి కుమార్తె సుబస్మిత్ జైన్ ఇచ్చిన ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించుతున్నామన్నారు.



ప్రమాదంలో మృతి చెందిన ఒరిస్సా కార్మికుడు సుదర్శన్ జైన్

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కొండవీడు ఆధ్వర్యంలో ఉచిత శస్త్ర చికిత్స

**నరసరావుపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, కొండవీడు ఇ.యన్.టి.హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత శస్త్ర చికిత్సను మంగళవారం నిర్వహించారు. ఆగస్టు 15న చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. శిబిరంలో 210 మందిని పరీక్షించినట్లు వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు. వారిలో 55 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. 17, 18, 19, 20 తేదీలలో 40 మందికి చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు సంబంధించిన శస్త్ర చికిత్సలను నిర్వహించారు. సుమారు రూ.10 లక్షల మేరకు ఉచిత శస్త్ర చికిత్సలను నిర్వహించామన్నారు. ఫార్మ డిస్ట్రిబ్యూటర్ సహకారంతో రూ.3 లక్షల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. మరో రెండు రోజుల్లో 15 మందికి ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు

# ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

నరసరావుపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త : నరసరావుపేట పరిసర ప్రాంతాల్లో ప్రధానంగా మల్లమ్మసెంటర్‌లో మంగళవారం ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు



కౌన్సిలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ పోలీసులు

అడిషనల్ ఎస్పీ లక్ష్మిపతి సూచనల మేరకు డ్రైవ్ జరిగింది. ట్రాఫిక్ సి.ఐ. రమేష్‌బాబు ఈ సందర్భంగా మాట్లాడారు. కొంతమంది మైనర్లు డ్రైవింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. అదే విధంగా ర్యాష్ డ్రైవింగ్‌కు సంబంధించి తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నెంబర్లు లేని పది వాహనాలను స్వాధీనం చేసుకొని అపరాధ రుసుం విధించడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దన్నారు. వాహనాలు నడుపుతూ పట్టుబడితే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం నుండి అన్ని అనుమతి పత్రాలు ఉండాలని ఈ సందర్భంగా సి.ఐ. రమేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ.లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయశాఖ అధికారులు

నరసరావుపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త : మండలంలోని పలు గ్రామాల పరిధిలో గల పంట పొలాలను మంగళవారం జిల్లా వ్యవసాయశాఖ అధికారి మురళీ ఆధ్వర్యంలో అధికారులు పరిశీలిం



పంట పొలాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారులు

చారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పత్తి పంటలో గులాబిరంగు పురుగు యాజమాన్యం గురించి తెలిపారు. లింగాకర్షక బుట్టలను ఎకరాకు ఐదు చొప్పున అమర్చాలన్నారు. వాటి ఉపయోగాల ను తెలియజేశారు. వర్షాభావ పరిస్థితుల వలన పత్తి పంటపై పై పాటుగా లీటరు నీటికి పది గ్రాముల పొటాషియం నైట్రేట్ పిచికారి చేసుకోవాల న్నారు. తెల్లదోమ, పచ్చదోమ నివారణ కు ఎకరా కు వాడుకోవాల్సిన మందుల గురించి సూచిం చారు. తామర పురుగుల నివారణకు ఫిప్రో నిల్ 3 ఎంఎల్ లీటరుకు కలిపి పిచికారి చేసుకోవా లన్నారు. గ్రామంలోని కౌలు రైతులకు ఇచ్చిన సాగు హక్కు పత్రాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి మురళీతో పాటు ఎం. శివకుమారి, ఏడిఏ పి. మస్తానమ్మ, ఏవో నరేంద్రబాబు, కె. బ్రహ్మయ్య, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

# సముద్ర తీర గ్రామాల్లో వరి పంటకు నీరందేనా?



కర్లపాలెం ,ఆగస్టు20, ప్రభాతవార్త: కర్లపాలెం మండల పరిధిలో సాగునీటి కోసం రైతులు అల్లాడిపోతున్నారు. కళ్ళ ముందే నీరు లేక పంట ఎండిపోతూ ఉండటంతో చేసేదిలేక దు:ఖాన్ని దిగమింగుకుంటున్నారు. మండల పరిధిలోని సముద్రతీర గ్రామాలైన నర్రావారిపాలెం, కట్టవాద, పెదపులుగువారిపాలెం, మర్రికట్టవ, తుమ్మలపల్లి, పేరలి తదితర గ్రామాలకు సాగునీరు అందక రైతులు అల్లాడిపోతున్నారు. కాలువల ద్వారా నీరు రాక వరుణుడు కూడ మోఖం చాటేయటంతో చేసేది లేక రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే వరినారు పోసి నెల గడుస్తున్న కూడా నాట్లు వేయలేని పరిస్థితి నెలకొంది. దాదాపుగా 25రోజులు దాటితే నారు నాటేయవచ్చు కాని నెల రోజులు అయినా కూడా నాటలేని పరిస్థితి వచ్చింది. ఇటు అధికారులు కూడా సముద్రతీర గ్రామాలకు నీరు అందించలేకపోతున్నారు. దీనిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంట కాలువులు కూడా అధ్వానంగా ఉన్నాయి. వెంటనే అధికారులు స్పందించి సముద్రతీర గ్రామాలకు సాగునీరు అందించి పంటను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

# కలెక్టర్ సారూ.. మా పిల్లలకు చదువు చెప్పడం లేదు

**-కలెక్టర్ ముందు గోలి గ్రామస్తులు ఆవేదన**
**-విచారణకు ఆదేశించిన కలెక్టర్ అరుణ్‌బాబు**

రెంటచింతల, ఆగస్టు 20 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులతో కూడిన నాణ్యమైన విద్య ప్రభుత్వం అందిస్తోందని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు అన్నారు. మండలంలోని గోలి గ్రామంలో మంగళవారం కలెక్టర్ అరుణ్‌బాబు ఆకస్మికంగా పర్యటించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు.



ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. పౌషకాహారం పేరుతో గోలిల్లా గుడ్లు సరఫరా చేస్తున్న క్షేత్రస్థాయిలో అధికారులు చూస్తూ ఎందుకు పట్టించుకోవడం లేదు.. చిన్నారుల తల్లిదండ్రులు, గర్భిణీలు ఇవేం గుడ్లు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నా మీరేం చేస్తున్నారంటూ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ పరిమాణంతో ఉన్న గుడ్లను చూసి ఆశ్చర్య పోయారు. గుడ్లు ఇలా ఉన్నాయేంటని స్కూల్ ఉపాధ్యాయులును, మండల విద్యా శాఖాధికారిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీ యూపీ పాఠశాలలో ఆర్వో ప్లాంటు పనిచేయకపోవడంతో బయట నుంచి మినరల్ వాటర్ అందించాలని ఆదేశించినప్పటికీ ఎందుకు చేయడం లేదని మండిపడ్డారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్వో ప్లాంట్లను త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలన్నారు. గ్రామస్తులు విద్యార్థులకు పాఠశాలలో సక్రమంగా విద్యనందిం చడం లేదని కలెక్టర్ ఎదుట వాపోయారు. స్పందించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖాధికారి, తహసీల్దార్‌లతో విచారణ జరిపి నివేదిక పంపించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంను పరిశీలించి పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు సూచించిన పరిమాణంలో గుడ్లు సైజు లేకపోవడంతో ఐసీడీఎస్ సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో మంచి ప్రతిభ కనబరిచేలా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. విద్యార్థులు చిన్న నాటి నుంచే లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువులో రాణించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేస్తూ బోధన నాణ్యతను అంచనా వేసేందుకు ప్రయత్నించారు. పాఠాలను సులువుగా అర్థం చేసుకునేలా బోధన మాధ్యమాలు ఉపయోగించాలని కలెక్టర్ కోరారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాకాంత్‌రెడ్డి, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, డీఈవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ కరుణకుమార్, ఎంఈవో 2 శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

# విద్యార్థులకు జిల్లా స్థాయి రెడ్‌రిబ్బన్ పోటీలు

**నరసరావుపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు యూత్‌ఫెస్ట్ -2024-2025 భాగంగా జిల్లాలోని విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. మంగళవారం విద్యార్థుల అవగాహన కోసం జిల్లా స్థాయి రెడ్‌రిబ్బన్ పోటీలు జరిగాయి. ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి ఆధ్వర్యంలో పట్టణం




లోని పురపాలక సంఘం బాలికోన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా ప్రభుత్వ స్కూల్స్ నందు 8,9 తరగతులు చదివే విద్యార్థులు జూనియర్ కళాశాలల నందు మొదటి సంవత్సరం విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. క్విజ్ పోటీలలో జెడ్పీహెచ్ఎస్ శంకరభారతీపురం విద్యార్థులు శ్రావణి, నాగశ్రీ ప్రథమ బహుమతిని సాధించారు. చల్లగుండ్లకు చెందిన విద్యార్థిని పల్లవి ద్వితీయ బహుమతిని, జెడ్పీహెచ్ఎస్ విప్పర్ల రెడ్డిపాలెం పాఠశాల విద్యార్థిని బాల అజయ్, విజయభాస్కరరెడ్డిలు తృతీయ బహుమతిని సాధించారు. ఈ కార్యక్రమంలో టి.బి. అధికారి డాక్టర్ మురళీకృష్ణ, క్లస్టర్ మేనేజర్ జానీబాషా, సైన్స్ ఆఫీసర్లు రాజశేఖర్, ఏఏ మధుకుమార్, హెచ్ఎం సురేఖ, ఎన్‌జిఓ సంస్థ ప్రతినిధులు గౌస్, ఉదయరాజు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

**నరసరావుపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్స పాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ



మహంకాళి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న పునర్ నిర్మాణ పనులకు గ్రామానికి చెందిన పెద్దలు రూ.లక్షా 116ల విరాళాన్ని అందజేశారు. వివరాలను ఆలయ ఈవో టి.సుధాకరరెడ్డి మంగళవారం తెలియజేశారు. గ్రామానికి చెందిన ఎం.నాగేశ్వరరావు జ్ఞాపకార్థం భార్య శివమ్మ, వారి కుమారుడు లక్ష్మినాగార్జున - ప్రమీలారాణి దంపతులు రూ.లక్షా 116లను అమ్మవారి ఆలయ పునర్ నిర్మాణానికి విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు అమ్మవారి దర్శనంతో పాటు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ఈవో సుధాకరరెడ్డి వారిని సత్కరించారు. ఈవో సుధాకరరెడ్డి మాట్లాడుతూ ఆలయ పునర్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అదే విధంగా దేవస్థానానికి విరాళాలు అందించే దాతలకు ఆదాయపన్ను మినహాయింపు ఉంటుందని, దాతలు గమనించి విరాళాలు ఇచ్చేందుకు ముందుకు రావాలని కోరారు.

## కళారంగానికి విశిష్ట సేవలు అందించిన నాసరయ్య ధన్యజీవి

**- కళాకారుల ఘన నివాళి**

**తెనాలి, ఆగస్టు 20 (ప్రభాతవార్త :** కళలకు నెలవైన తెనాలిలో సాంఘీక నాటక కళా రంగానికి విశిష్టమైన సేవలు అందించిన కన్నెగంటి నాసరయ్య ధన్యజీవి అనిపలువురు కళాకారులు ఆయనకు ఘన నివాళి అర్పించారు. స్థానిక ఇస్కఫ్ కార్యాలయంలో



మంగళవారం నాసరయ్య 17వ వర్థంతిని పురస్కరిం చుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాకారులు ఆయన చిత్రపటం చెంత పువ్వులుంచి కళారంగానికి నాసరయ్య అందిం చిన సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు. ప్రధానంగా తెనాలి పట్టణంలో కళాకారుల సంక్షేమాన్ని గుర్తించి పట్టణ రంగస్థల కళాకారుల సంఘం ఏర్పాటుకు నాసరయ్య చేసిన కృషి మరువలేనిదని నివాళి అర్పించారు. కార్యక్రమంలో గరికపాటి సుబ్బారావు, శ్రీరామమూర్తి, బొల్లిముంత కృష్ణ, కన్నెగంటి మధు, తన్నీరు శివశంకర్, పాతూరు సుబ్రమణ్యం, పందిటి సుబ్బారావు, లక్కరాజు లక్ష్మణరావు, కళాకారుల సంఘం కోశాధికారి దీపాల సుబ్రమణ్యం, రంగిశెట్టి రమేష్, చందు సుబ్బారావు, బెజ్జంకి నాగమణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# నేటి బంద్‌కు అందరూ సహకరించండి

**-మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు**



**పొన్నూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా ఈ నెల 21వ తేదీ నిర్వహించతలపెట్టి భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని మాలమహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు తెలిపారు. పొన్నూరు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు, హోటళ్ళు, వివిధ వ్యాపార, వాణిజ్య సంస్థలు, టీ స్టాల్స్, ప్రభుత్వ సంస్థలు, ఆర్టీసి యాజమాన్యం, ఆటో యూనియన్, కార్ ట్రావెల్స్ యూనియన్, లారీ అసోసియేషన్ ఈ భారత్ బంద్‌కు సహకరించాలని కోరారు.

# వ్యక్తి గత పరిశుభ్రతతో అంటు వ్యాధులను నియంత్రించాలి

**తెనాలి, ఆగస్టు 20 (ప్రభాతవార్త :** వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ అంటు వ్యాధులను నియంత్రించడంలో విద్యార్థినీ, విద్యార్థులు అవగాహనతో మెలగాలని జలజీవన్ మిషన్ జిల్లా కో ఆర్డినేటర్ పి.తేజ్‌సంగీత్ పేర్కొన్నారు. మండలంలోని పెదరావూరు జడ్పి పాఠశాలలో మంగళవారం స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.సరళ జలజీవన్ మిషన్ డిపిఎంయు ఆధ్వర్యంలో డయేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కో ఆర్డినేటర్ తేజ్‌సంగీత్



మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రపర్చుకోవడం, వేడిగా ఉన్న పౌష్టికాహారం, కాచి చల్లార్చిన నీటిని వినియోగించడం ద్వారా డయేరియా వంటి వ్యాధుల బారీన పడకుండా ఉంటారని తెలియజేశారు. క్రిమికీటకాలు వాలిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. డయేరియా వంటి సీజనల్ వ్యాధుల నుండి విముక్తి పొందేందుకు బ్లీచింగ్ పౌడర్ కలిపి క్లోరినేషన్ చేసినటువంటి రక్షిత మంచినీటిని తీసుకోవాలన్నారు. అతిసార వ్యాధి లక్షణాలు గుర్తించిన వెంటనే డాక్టర్‌ను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.రమాదేవి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇమ్రాన్, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ దోమల నియంత్రణ దినోత్స ర్యాలీ

**తెనాలి, ఆగస్టు 20 (ప్రభాతవార్త) :** మలేరియా వ్యాధి ఆడ అనాఫిలిస్ దోమ వల్ల సోకుతుందని 1897లో ఒనాల్డ్ రాస్ శాస్త్రవేత్త తన సుదీర్ఘ పరిశోధన ద్వారా ప్రపంచానికి తెలియజేయాలని అందుకు గాను ఆయనకు నోబెల్ బహుమతి లభించిందని ఆ సందర్భాన్ని ప్రపంచ దోమల నియంత్రణ దినోత్సవంగా జరుపు కుంటామని ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఇ. అన్న పూర్ణ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో మలేరియా అధికారి కార్యాలయం నుండి ప్రపంచ దోమల నియంత్రణ దినోత్స ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీకి ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈగుల అన్నపూర్ణ జెండా చూపించి ప్రారంభించారు. జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం మాట్లాడు తూ సర్‌రోనాల్డ్‌రాస్ 1883వ సంవత్సరంలో నీటి నిల్వల వల్ల దోమల సంతతి పెరుగుతుందని భావించి కథనంగా పరిశోధనలు చేశారన్నారు. 1897 ఆగస్టు 20న మలేరియా రోగ నిర్ధారణ చేశారని, మందులు కనుగొనేందుకు తొలి అడుగు కారణమైందని తెలిపారు. ప్రసు తం మలేరియా నిర్మూల నకు చేరువ దశలో ఉన్నామని, 2027 నాటికి భారతదేశంలో మలేరియా జీరో కేసులు ఉండా లని, 2030నాటికి మలేరియా రహిత భారతదేశం కావాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నామని ఇది ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్య పడుతుం దన్నారు. ఎంహెచ్ఓ డాక్టర్ హెలెన్ నిర్మల మాట్లాడుతూ దోమల ఉత్పత్తి నివారణ చర్యలను వివరించారు. పరిసరాల పరిశుభ్రత పాటించడం, దోమ లు కుట్టకుండా దోమ తెరలు వాడు



కోవడం అవసరం అన్నారు. మార్తా నర్సింగ్ కాలేజీ విద్యార్థి నులు, బాయిల్ హైస్కూల్ విద్యా ర్థులు, మలేరియా, ఫైలేరి యా సిబ్బంది, ఆశా కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. దారి పొడవునా చిన్న దోమ పెద్ద ప్రమాదం అంటూ దోమ కాటు ఆరోగ్యానికి చేటు, దోమల నియంత్రణ మనందరి బాధ్యత అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మలేరి యా సహాయ అధికారులు చిరసాని ప్రభాకర్‌రెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, వంగల పున్నారెడ్డి, శ్రీకంఠ ఉమా కాంత్, జి.రవి కుమార్, గణేష్, వివిధ విభాగాల ఆరోగ్య అధికారు లు పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీ చౌక్ సెంటర్‌లో మానవ హారంగా ఏర్పడి దోమల నియంత్రణ ప్రతిజ్ఞ చేశారు.

## న్యూరాలజీస్టు డి.వి.మాధవరావుకు గోల్డ్‌మెడల్ ప్రధానం

**తెనాలి, ఆగస్టు 20 (ప్రభాతవార్త :** స్థానిక ఐఎంఎ హాలులో మంగళవారం రాత్రి డాక్టర్ కొత్త రవీంధ్రబాబు జయంతిని పురస్కరించుకుని ఆయన పేరు మీద గుంటూరుకు చెందిన ప్రముఖ న్యూరాలజిస్టు డి.వి.మాధవరావుకు ఐఎంఎ అధ్యక్షురాలు ఎ.విజయలక్ష్మీ రవీంద్రబాబు కుటుంబ సభ్యులు గోల్డ్‌మెడల్ ప్రధానం చేశారు. ఈ సందర్బంగా డిపిహెచ్ శస్త్ర చికిత్స విధానంపై డాక్టర్ డి.వి.మాధవరావుకు స్మారకోపన్యాసం చేశారు. నేటి ఆధునిక వైద్య విధానంలో శస్త్ర చికిత్సలు సులభతరం అయ్యాయన్నారు. డిపిహెచ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ అనీల్‌కుమార్, కార్యదర్శి డాక్టర్ పావని ప్రియాంక, డాక్టర్ దక్షిణామూర్తి, బి.హెచ్.సాంబిరెడ్డి, డాక్టర్ శేషగిరిరావు, భానుప్రసాద్, నరసింహారావు, డాక్టర్ సరోజని, డాక్టర్ రామలింగేశ్వరరావు, డాక్టర్ రవికిరణ్, తదితర ఐఎంఎ డాక్టర్లు పాల్గొన్నారు.

## ఎంఈవో కాంతారావుకు సన్మానం

**మాచర్ల, ఆగస్టు 20 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఎంఈవోగా అవార్డు అందుకున్న మాచర్ల ఎంఈవో కాంతారావును మంగళవారం అపుస్మా (ప్రైవేటు పాఠశాలల) సభ్యులు ఘనంగా సన్మానించారు. దుశ్శాలువలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో అపుస్మా అధ్యక్షుడు కెవి రమణ, కార్యదర్శి ఎన్ శ్రీనివాస్, కిడ్స్ శాస్త్రి, కేటీఎస్ శ్రీధర్, ఆక్స్‌ఫర్డ్ సురేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**- మాచర్ల అర్బన్ సీఐ ప్రభాకర్**

**మాచర్ల, ఆగస్టు 20 ప్రభాతవార్త:** విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాచర్ల అర్బన్ సీఐ ప్రభాకర్ సూచించారు. మంగళవారం పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, మాదక ద్రవ్యాలపై



నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాలు, క్రికెట్ బెట్టింగ్‌ల వలన కలిగే దుష్పరిణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ అరుణ పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్‌లో సత్తా చాటిన రాకేష్ రణదీర్ యాదవ్

**మాచర్ల, ఆగస్టు 20 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల



విద్యార్థి రాచమంటి రాకేష్ రణధీర్ యాదవ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటాడు. ఈనెల 18వ తేదీన గుంటూరు జిల్లాలోని తక్కెళ్లపాడులో నిర్వహించిన ఉమ్మడి గుంటూరు జిల్లా వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో తన ప్రతిభను చాటాడు. సబ్ జూనియర్, జూనియర్ విభాగాల్లో 73 కేజీల విభాగంలో ద్వితీయస్థానం సాధించాడు. ఈ సందర్భంగా మంగళవారం రాకేష్ రణధీర్ యాదవ్‌ను కళాశాలలో ప్రిన్సిపాల్ యనమదల వెంకట్రామయ్య అభినందించారు.

## దాతల సహకారం మరువలేనిది

**గురజాల, ఆగస్టు 20 ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాల నిర్వహణకు దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని స్మైల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుండా కాశీ విశ్వనాథం అన్నారు. పట్టణంలోని శ్రీపాతపాటమ్మ అమ్మవారి



ఆలయానికి వచ్చే భక్తులకు, వృద్ధులకు, అనాదలకు, యాచకులకు మంగళవారం ఫౌండేషన్ ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. జంగమహేశ్వరపురం గ్రామానికి చెందిన యెనుముల రామకృష్ణారెడ్డ, లక్ష్మీప్రసన్నల కుమార్తె దివిజ్ఞ రెండో పుట్టిన రోజు సందర్భంగా అన్నదానంకు సహాయ సహకారాలు అందించారు. ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ నేత పులుకూరి కాంతారావు చేతుల మీదుగా అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరూ తమ వంతు సాయమందిస్తూ ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి చెన్నయ్య, శివనాగు, మద్దినేని లక్ష్మీనారాయణ, బండి రవి, కనకం హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

# 'మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం' ఇంటర్వ్యూ

రావు రమేష్, ఇంద్రజ జంటగా నటించిన సినిమా 'మారుతీనగర్ సుబ్రమణ్యం'. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించారు. ఇందులో రావు రమేష్ కుమారుడిగా అంకిత్‌కొయ్య, అతని సరసన రమ్య పసుపులేటి నటించారు. పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ సంస్థలపై బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య నిర్మించారు. క్రియేటివ్ జీనియస్ సుకుమార్ భార్య తబిత సమర్పణలో ఈ శుక్రవారం సినిమా విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రమ్య పసుపులేటి మీడియాతో మాట్లాడారు ఆవిడ చెప్పిన విశేషాలు..

**రమ్య మీ గురించి చెప్పండి?**

నాకు నాలుగైదేళ్ల వయసు ఉన్నప్పటి నుంచి యాడ్స్ చేస్తున్నారు. అనుష్క 'పంచాక్షరి'లో బాల నటిగా చేశా. సూపర్‌స్టార్ మహేష్ బాబు 'స్పైడర్' లోనూ ఓ రోల్‌చేశా. ఆ తర్వాత చదువు కోవాలని గ్యాప్ తీసుకున్నాను. బ్యాచిలర్స్ ఫినిష్‌చేసి సినిమాల్లోకి వచ్చాను. ప్రజలకు రీచ్ అవ్వడానికి ఇన్‌స్టాగ్రామ్ హెల్ప్ అయ్యింది.

**'మారుతీ నగర్ సుబ్రమణ్యం' మీకు అవకాశం ఎలా వచ్చింది?**

దర్శకుడు లక్ష్మణ్ కార్య నన్ను ఇన్‌స్టాగ్రామ్‌లో చూశారట. ఈ అమ్మాయిని పిలవండి, ఆడిషన్‌చేద్దామని టీమ్ మెంబర్స్ చెప్పారంట. ఆఫీసుకు వెళ్లాక ఆడిషన్ చేశారు. నా పెర్ఫార్మన్స్ నచ్చడంతో ఎంపిక చేశారు. చాలా రోజుల తర్వాత మంచి అవకాశం రావడంతో హ్యాపీ ఫీలయ్యను.

**'కథలో మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలు ఏమిటి?**

నవ్వించడం కష్టం. ప్రేక్షకుల్ని నవ్వించగలిగితే క్యారెక్టర్ పండినట్టు. ఇందులో నా పాత్ర ద్వారా నవ్వించే అవకాశం వచ్చింది. సినిమా చూసిన వాళ్లు అందరికీ నా రోల్ నచ్చుతుంది. 'మారుతినగర్ సుబ్రమణ్యం' ట్రైలర్ చూస్తే గ్లామర్, ట్రెడిషనల్..రెండు విధాలుగా కనిపిస్తున్నారు.'మేడమ్ సార్ మేడమ్' సాంగ్ చూస్తే.. నన్ను అన్ని విధాలుగా చూపించారు. నేను 18 ఇయర్స్ ఓల్డ్ అమ్మాయి రోల్ చేశా. క్యూట్‌అండ్ కింజ్ లవ్ స్టోరీ ఉంటుంది. గ్లామర్, ట్రెడిషనల్.. రెండు విధాలుగా కనిపిస్తా. బబ్లీ, క్యూట్ అండ్ ఇన్నోసెంట్ అమ్మాయి. కొంచెం తింగరితనం ఉంటుంది. కానీ, చాలానవ్విస్తా. నాకు కామెడీ చేయడం చాలాఇష్టం. ఎమోషన్స్ కూడా బాగా చేస్తా.




**అంకిత్ కొయ్యతో మీ వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్?**

వెరీ అమేజింగ్‌కో యాక్టర్. వ్యక్తిగతంగా మనిషికి హెల్ప్ చేసి పర్సనాలిటీ. నటుడిగా ఎలా చేస్తాడో 'ఆయ్'లో చూశాం. వండర్‌ఫుల్ యాక్టర్. మా ఇద్దరి మధ్య సన్నివేశాలు చాలా బావుంటాయి.


**'మేడమ్ సారీ మేడమ్' పాటకు ఈ స్థాయిలో రెస్పాన్స్ వస్తుందని ఊహించారా?**

అవును.. ముందు ఊహించాను. మా దర్శకుడు లక్ష్మణ్ కార్య ట్యూన్ వినిపించారు. పాట వినిపించమంటే.. విడుదల అయ్యే ముందు రోజు వరకు చూపించలేదు. ఆ పాట ట్యూన్ విన్నప్పుడు నచ్చింది. సిద్ శ్రీరామ్ పాడుతున్నారని తెలిశాక పెద్ద హిట్ అవుతుందని అనుకున్నాను.

**రావు రమేష్, ఇంద్రజ వంటి సీనియర్లతో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఎలా అనిపించింది?** మొదట భయం వేసింది. నేను కంఫర్టబుల్‌గా ఉండేలా వాళ్లు చూసుకున్నారు. ఓ రోజు సీన్ అయ్యాక రావు రమేష్ 'బాగా చేశావమ్మా' అన్నారు. ఆ తర్వాత నాకు కాన్ఫిడెన్స్ వచ్చింది. ఇంద్రజ ఎక్కువ సీన్స్ స్పేస్ లేదు.ఆవిడ చాలా ప్రెట్టిగా ఉంటారు. వెరీ నైస్ హ్యూమన్ బీయింగ్.

# నేచురల్‌గా తెరకెక్కిన 'కమిటీ కుర్రోళ్లు'

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిమెంట్ పిక్చర్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం 'కమిటీకుర్రోళ్లు'. సీనియర్ నటీనటులతో పాటు 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్ పరిచయం చేస్తూ ఈ చిత్రానికి యదు వంశీ దర్శకత్వం వహించారు. ఆగస్టు 9న ఈచిత్రం విడుదల అవ్వగా. డిఫరెంట్ కంటెంట్‌తో అన్ని వర్గాల వారిని ఆకట్టుకుని వసూళ్లను రాబడుతోంది. ప్రేక్షకుల ప్రశంసలతో పాటు విమర్శకుల ప్రశంసలను అందుకున్న ఈ సినిమాకు సెలబ్రిటీల నుంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ఇప్పటికే సూపర్‌స్టార్ మహేష్, గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి, స్టార్ డైరెక్టర్ సుకుమార్, క్రిష్, దేవిశ్రీ ప్రసాద్ ఇలా చాలా మంది కమిటీ కర్రోళ్ల టీమ్‌ను అభినందించారు.తాజాగా మెగాస్టార్ చిరంజీవి 'కమిటీకుర్రోళ్లు' సినిమాను ప్రత్యేకంగా వీక్షించి ఎంటర్ టీమ్‌ను ప్రత్యేకంగా కలుసుకున్నారు. నిర్మాత నిహారిక కొణిదెల, దర్శకుడు యదువంశీతో పాటు చిత్రంలోని నటీనటులుందరూ చిరంజీవిని కలుసుకున్నారు. వారందరితో చిరంజీవి ప్రత్యేకంగా ముచ్చటిస్తూ సక్సెస్‌లో భాగమైన ప్రతీ ఒక్కరిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా..చిరంజీవి మాట్లాడుతూ మా నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమాను చూశాను.. చాలా చక్కగా ఉంది. అందరూ కొత్తకుర్రాళ్లే. చాలా బాగా చేశారు. సినిమా చూస్తున్నప్పుడు కొత్తవాళ్లు యాక్ట్ చేస్తున్నారనే విషయాన్ని మరచిపోయాను. ఎమోషనల్ సీన్స్ చాలా చక్కగాపండాయి. నటీనటులందరూ కథానుగుణంగా మేకోవర్ అయిన తీరు అద్భుతం. సినిమాను నేచరల్‌గా చిత్రీకరించటం ఎంటైర్ టీమ్ పడ్డ కష్టం గురించి ఎంత చెప్పినా తక్కువే, అది తెరపై కనిపించింది. రీజనబుల్ బడ్జెట్‌లో సినిమాను తెరకెక్కించిన దర్శకుడు యదు వంశీకి ప్రత్యేకమైన అభినందనలు.దర్శకుడిగా తను చక్కగా ప్లానింగ్‌తో సినిమాలోని ప్రతీ సన్నివేశాన్ని ముందుగా డిజైన్ చేసుకోవడం వల్ల బాగా తెరకెక్కించగలిగారు. రీసెంట్‌గా విడుదలైన సినిమాల్లో కమిటీ కుర్రోళ్లు ముందంజలోఉంటూ మంచి వసూళ్లను రాబడుతుంది.




# సెప్టెంబర్ 7న 'జనక అయితే గనక'

దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న తాజా చిత్రం 'జనక అయితే గనక' శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత ఈసినిమాను నిర్మించాను. వెర్సటైల్ యాక్టర్ సుహాస్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని సందీర్ రెడ్డి బండ్ల డైరెక్టర్ చేశారు. సెప్టెంబర్ 7న ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కానుంది. హీరో సుహాస్ పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా నుంచి 'నా ఫేవరేట్ నా పెళ్లాం' సాంగ్‌ను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ మాట్లాడుతూ 'జనక అయితే గనక' సినిమాలో నాకు అవకాశం ఇచ్చిన మా నిర్మాతలు హర్షిత్, హన్షిత మేడమ్‌కు థాంక్స్. అలాగే మంచి సందర్భాన్ని క్రియేట్ చేసి నాతో మంచి సంగీతాన్ని రాబట్టుకున్న మా డైరెక్టర్ సందీప్‌కి కూడా ఈ సందర్భంగా థాంక్స్ చెప్పుకుంటున్నాను. దిల్‌రాజు ఆఫీసులోకి ఎప్పుడెప్పుడు వద్దామా అని ఎదురుచూశారు. ఇన్నాళ్లకు ఆ కల నెరవేరింది. ఆయనకు థాంక్స్ అన్నారు. పాటల రచయిత కృష్ణకాంత్ మాట్లాడు తూ 'దిల్‌రాజు మంచి కంటెంట్ సినిమాలను ఎప్పుడూ ప్రోత్సహిస్తుంటారు.'జనక అయితే గనక' సినిమా ఒకొత్త కంటెంట్ రూపొందించారు. విజయ్ బుల్గా నిన్ మంచి సంగీతాన్ని అందించారు. సినిమాని పెద్ద హిట్ చేస్తారని నమ్ముతు న్నాం అన్నారు. హీరోయిన్ సంగీర్తను మాట్లాడుతూ, 'జనక అయితే గనక'లో ఆ వన్ ఆఫ్ ది ఫేవరేట్ సాంగ్ ఇది. నాపై నమ్మకంతో నాకు అవకాశం ఇచ్చిన దిల్‌రాజుకి, డైరెక్టర్ సందీప్‌కి, హీరో సుహాస్, నిర్మాతలు హన్షిత, హర్షిత్‌కి థాంక్స్ అని అన్నారు. చిత్ర దర్శకుడు సందీప్ మాట్లాడుతూ, కొత్త టాలెంట్‌ను నమ్మి ఎంకరేజ్ చేసే వాళ్లలో రాజు అంతమంచి వాళ్లు లేరు అన్నారు.



# చివరిదశలో '8 వసంతాలు' షూటింగ్

మైత్రీ మూవీ మేకర్స్, ఫణీంద్ర నర్సెట్టి అండ్ అనంతిక సనీల్ కుమార్ '8 వసంతాలు' పూర్తి కావస్తున్న షూటింగ్, ఇండియాలోని అద్భుతమైన లొకేషన్లలో షూటింగ్ జరుగుతోంది. హై-బడ్జెట్ ఎంటర్‌టైనర్‌లు నిర్మించడంలో పాపులరూన పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్‌నస కంటెంట్ రిచ్ ఫిల్మ్‌లను కూడా నిర్మిస్తోంది. వారి లేటెస్ట్ ప్రాజెక్ట్ '8 వసంతాలు', మను ఫేంఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహిస్తున్న కాన్సెప్ట్-బేస్డ్ మూవీ. మ్యాడ్ ఫేమ్ అనంతిక సనీల్ కుమార్ ఈ చిత్రంలో లీడ్ రోల్ పోషిస్తుంది. ఇటీలే విడుదలైన ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. త్వరలోనే ఈ పాత్రకు సంబంధించిన గ్లింప్స్ విడియోను మేకర్స్ విడుదల చేయనున్నారు. ప్రస్తుతం 8 వసంతాలు చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఊటీ, హైదరాబాద్, కన్యాకుమారి తదితర ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపారు. మూవీ పూర్తి చేయడానికి టీమ్ నెక్స్ట్ షెడ్యూల్ కోసం కశ్మీర్, ఆగ్రా, వారణాసిలోని విభిన్న ప్రదేశాలకు వెళ్లనుంది. ఈ చిత్రానికి సంబంధించిన ఎడిటింగ్ వర్క్ కూడా జరుగుతోంది. నవీన్ యెర్నేని, వై రవి శంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీ, హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. అరవింద్ మూలే ప్రొడక్షన్ డిజైనర్, శశాంక్ మాలి ఎడిటర్. బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. నటీనటులు: అనంతిక సనీల్ కుమార్, హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా, స్వరాజ్ రెబ్బాప్రగడ, సమీర కిషోర్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్, సిఇఒ: చెర్రీ, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, డిఒపి: విశ్వనాథ్‌రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్ ములే, ఎడిటర్: శశాంక్ మాలి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబాసాయి కుమార్ మామిడిపల్లి, యాక్షన్ కొరియోగ్రఫీ: వింగ్ చున్ అంజి, పిఆర్‌వో: వంశీ-శేఖర్.






# 'బ్రహ్మా ఆనందం' గ్లింప్స్ విడుదల

హాస్య బ్రహ్మ, పద్మశ్రీ బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ఔట్ అండ్ ఔట్‌ఎంటర్‌టైనర్ 'బ్రహ్మా ఆనందం'లో తాత, మనవళ్లుగా అలరించబోతున్నారు. ఫస్ట్-టైమర్ ఆర్‌విఎస్ నిఖిల్ దర్శకత్వం వహిసునతన్న ఈ మూవీని స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. సావిత్రి, శ్రీ ఉమేష్ యాదవ్ సమర్పిస్తున్నారు. ఇటీవల మేకర్స్ బ్రాహ్మ ఆనందం ఫస్ట్ లుక్‌ను రిలిజ్ చేశారు. బ్రహ్మానందం ట్రెడిషనల్ అవతార్‌లో కనిపించిన ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ని విడుదలచేశారు. రాజా గౌతమ్ పరిచయంతో గ్లింప్స్ స్టార్ట్ అవుతుంది. అవసరాలు తీర్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్న హోప్ లెస్ యువకుడిగా రాజా గౌతమ్ కనిపించిన తీరు ఆసక్తికరంగా ఉంది. వెన్నెల కిషోర్ అతని స్నేహితుడిగా కనిపించారు. తను లైఫ్‌లో ప్రోగ్రస్‌లేని డాక్టర్. అన్ని సమస్యలు, పరిష్కారాల అల్టిమేట్ బాప్‌గా బ్రహ్మానందం గ్రాండ్ ఎంట్రీ ఇచ్చారు. దీంతో డ్రామా మరింత ఆసక్తికరంగా మారింది. స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ 100శాతం సక్సెస్ రేట్‌తో న్యూ ఏజ్ కంటెంట్ బేస్డ్ సినిమాలను రూపొందిస్తోంది. వారి గత చిత్రాలు మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద బాక్సాఫీస్ వద్ద మంది ఫలితాలను అందించాయి. బ్రహ్మ ఆనందం మరో యూనిక్ ఎంటర్‌టైనర్ కానుంది. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ హీరోయిన్స్‌గా కనిపించనున్నారు. వెన్నెల కిషోర్ ఫుల్ లెంగ్త్ రోల్ పోషిస్తుండగా, సంపత్, రాజీవ్ కనకాల కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# 'భలే ఉన్నాడే' హిలేరియస్ ట్రైలర్ రిలీజ్

యంగ్ హీరో రాజ్ తరుణ్ అప్ కమింగ్ మూవీ 'భలే ఉన్నాడే'. రవికిరణ్ ఆర్ట్ బ్యానర్‌పై ఎన్‌వి కిరణ్‌కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జె శివసాయి వర్ధన్‌డైరెక్టర. బ్లాక్ బస్టర్ మేకర్ మారుతి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ టీజర్, సాంగ్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ట్రైలర్ రిలీజ్ చేశారు. అమ్మాయిలంటే, ఆమడ దూరంలో వుండే హీరోపాత్రని హిలేరియస్‌గా పరిచయం చేస్తూ మొదలన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది.రాజ్‌తరుణ్, మనీషా కందూర్కల మధ్య వచ్చే సన్నివేశాలు, వారి లవ్ స్టోరీ చాలా ఎంటర్ టైనింగ్‌గా వున్నాయి. ట్రైలర్‌లో ఫన్‌తో పాటు ఎమోషనల్ ఎలిమెంట్స్ ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ జె శివసాయి వర్ధన్ ఒక యూనిక్ సబ్జెక్ట్‌ని ఎంచుకుని, రాజ్ తరుణ్‌ని డిఫరెంట్ అండ్ హిలేరియస్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేశారు. ఇలాంటి డేరింగ్ అండ్ డిఫరెంట్ సబ్జెక్ట్‌ని ఎంచుకున్నందుకు రాజ్ తరుణ్‌ని అభినందించాలి. రాజ్ తరుణ్ పెర్ ఫార్మెన్స్, తన కామిక్ టైమింగ్ అద్భుతంగా వున్నాయి. మనీషా కంద్కూర్ తన గ్లామర్ అండ్ నటనతో ఆకట్టుకుంది. టీవీ గణేష్, హైపర్ ఆది, కృష్ణభగవాన్, శ్రీకాంత్ అయ్యాంగార్ క్యారెక్టర్స్, వారి టైమింగ్ చూస్తుంటే సినిమాలో ఎంటర్ టైమెంట్ అదిరిపోతుందని అర్థమవుతోంది.నగేష్ బనెల్లా కెమెరా వర్క్ బ్రిలియంట్‌గా వుంది, శేఖర్ చంద్ర బ్యాక్ గ్రాండ్ స్కోర్ ఫన్‌ని మరింత ఎలివేట్ చేసింది. ప్రొడక్షన్ వాల్యూస్‌టాప్ క్వాలిటీలో వున్నాయి. మొత్తానికి హిలేరియస్ ట్రైలర్ సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి బి గోవిందరాజు, ముక్కర మురళీధర్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. శ్రీకాంత్ పట్నాయక్ ఆర్ ఎడిటర్, సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్, శివకుమార్ మచ్చప్రొడక్షన్ డిజైనర్.వినాయకచవితి సందర్భంగా సెప్టెంబర్ 7న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.తారాగణం: రాజ్ తరుణ్, మనీషాకంద్కూర్, సంగీతం శ్రీనివాస్, అభిరామి, అమ్ము అభిరామి, లీలాశాంసన్,వీటిని గణేష్, హైర్ ఆది, కృష్ణ భగవాన్, గోపరాజు రమణ, శ్రీకాంత్ అయ్యాంగార్, రాచా రవి, సుదర్శన్, శ్రీనివాస్ వడ్లమాని, మణిచందన, పటాస్ ప్రవీణ్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: జెశివసాయి వర్ధన్, ప్రెజెంట్స్: మారుతీ టీమ్, నిర్మాత: ఎన్.వి.కిరణ్‌కుమార్, బ్యానర్: రవికిరణ్‌ఆర్ట్, డిఒపి:నగేష్ బాసెల్లా, డిఒపి:నగేస్ బానెల్లా, సంగీతం: శేఖర్ చంద్ర, ఎడిటర్: శ్రీకాంత్ పట్నాలయక్ ఆర్, ఆర్ట్: సురేష్ భీమగాని, ప్రొడక్షన్ డిజైనర్: శివకుమార్ మచ్చ.



# 'తల్వార్'కు పూజ

యంగ్ టాలెంటెడ్ హీరో ఆకాష్ జగన్నాథ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ 'తల్వార్' పూజాకార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సినిమాను వార్నిక్ స్టూడియోస్ బ్యానర్‌పై భాస్కర్ ఇ.ఎల్.వి నిర్మిస్తున్నారు. కొత్త దర్శకుడు కాశీ పరశురామ్ రూపొందిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన తల్వార్ సినిమా ప్రారంభోత్సవంలో పలువురు టాలీవుడ్ ప్రముఖులు అతిథులుగా పాల్గొన్నారు. ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్‌నివ్వగా, హీరో కార్తికేయ స్క్రిప్ట్ హ్యాండోవర్ చేశారు. డైరెక్టర్ బాబీ కెమెరా స్విచ్చాన్ చేయగా, డైరెక్టర్ బుచ్చిబాబు సాన ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనుంది. ఈ చిత్రంలో భారీ తారాగణం నటించబోతున్నారు. వారి వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. నటీనటులు: ఆకాష్ జగన్నాథ్, తదితరులు, టెక్నికల్ టీమ్: ఆర్ట్ డైరెక్టర్: విఠల్, ఎడిటర్: ఐల శ్రీనివాసరావు, సినిమాటోగ్రఫీ: త్రిలోక్ సిద్ధు, మ్యూజిక్ డైరెక్టర్: కేశవ కిరణ్, పిఆర్ఒ: జీఎస్‌కె మీడియా (సురేష్-శ్రీనివాస్), డిజిటల్ పార్టనర్: ఎస్‌జె మీడియా స్పాట్, ప్రొడ్యూసర్: భాస్కర్ ఇ.ఎల్.వి, డైరెక్టర్: కాశీ పరశురామ్.




# అక్టోబర్ 10న 'వేట్టైయాన్'

సూపర్‌స్టార్ రజనికాంత్ హీరోగా భారీ చిత్రాలను రూపొందిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం వేట్టైయాన్. ఈ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. సామాజిక పరమైన సమస్యలు తెలియజేసేలా సినిమాలు చేస్తూ విమర్శకుల ప్రశంసలను అందుకున్న దర్శకుడు టి.జె.జ్ఞానవేల్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ కాంబోలో రాబోతోన్న ఈ పాన్ ఇండియా మూవీ ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది.బ్లాక్ బస్టర్ చిత్రాలు, 2.0, దర్బార్, లాల్ సలామ్ వంటి చిత్రాల తర్వాత రజనీకాంత్, లైకా ప్రొడోన్స్ కలయికలో రాబోతున్న నాలుగో సినిమా 'వేట్టైయాన్'. అలాగే పేట, దర్బార్, జైలర్ చిత్రాల తర్వాత రజినీకాంత్ సినిమా, రాక్ స్టార్ అనురుద్ రవిచందర్ కలయికలోనూ రానున్న నాలుగో సినిమా కూడా ఇదే కావడం విశేషం. 'వేట్టైయాన్' చిత్రంలో భారీ తారాగణం కూడా నటిస్తుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆసక్తికరమైన విషమేమిటంటే అంధాకానూన్, గిరఫ్లార్, హమ్ సినిమాల తర్వాత రజినీకాంత్, అమితాబ్ కలిసి నటిస్తోన్న నాలుగో సినిమా ఇది. ఇంకా ఈ చిత్రంలో మంజువారి యర్, ఫహాద్‌ఫాజిల్, రానా దగ్గుబాటి, రితికాసింగ్, దుషరావిజయన్, రోహిణి, అభిరామి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ హెడ్ జి.కెఎం. తమిళ్‌కుమరన్ ఆధ్వర్యంలో వెట్టేయాన్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆడియెన్స్ సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వడానికి సిద్ధమవుతోన్న ఈ పాన్ ఇండియా సినిమా తమిళ, తెలుగు, హిందీ కన్నడ భాషలోలన రిలీజ్ కానుంది. నటీనటులు: సూపర్‌స్టార్ రజనీకాంత్, అమితాబ్‌బచ్చన్, మంజు వారియర్, ఫహాదాఫాజిల్, రానా దగ్గు బాటి, రోహిణి, అభిరామి, రితికా సింగ్, దుషారా విజయన్ తది తరులు. సాంకేతిక సిబ్బంది: లైకా ప్రొడ క్షన్స్, సుభాస్కరన్, టి.జె.జ్ఞానవేల్, మ్యూజిక్: అనిరుద్ రవిచందర్, సినిమాటోగ్రఫీ: ఎస్.ఆర్. కదిర్, ఎడిటర్: ఫిలోమిన్ రాజ్, ప్రొడక్షన్ డిజైన్: కె.కదిర్, యాక్షన్: అన్బిరివు, కొరియోగ్రఫీ, దినేష్, పిఆర్ఒ: నాయుడు సురేంద్రకుమార్ - ఫణి కందుకూరి (బియాండ్ మీడియా) భారీ తారాగణం కూడా నటిస్తుండటంతో సినిమపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆసక్తికరమైన విషయమేమంటే అంథాకానూన్, గిరఫ్తార్, హమ్ సినిమాల ద్వారా రజనికాంత్, అమితాబ్ కలిసి నటిస్తోన్న నాలుగో సినిమా ఇది.



21-8pg5.qxd:21-8pg5.qxd 01/01/01 7:35 AM Page 1



# హర్యానా ఎన్నికల్లో ఫొగాట్ సిస్టర్స్ పోరు






**చండీఘడ్,ఆగస్టు 20:** హర్యానా ఎన్నికల్లో వినేశ్ ఫొగాట్ పోటీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. సోదరి బబిత ఫొగాట్‌పై ఆమెను నిలబెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. అధిక బరువు కారణం అనర్హత వేటు పడడంతో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఒలింపిక్స్ కల చెదిరింది. అనంతరరం భారమైన హృదయంలో కుస్తీకి వీడ్కోలు పలికింది. దీంతో ఆమె భవిష్య ప్రయాణం ఏంటంటే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే ఆమె ప్రత్యక్షరాజకీయాల్లో రానున్నట్లు తాజాగా వార్తలు వెలువడుతున్నాయి. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె పోటీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. తన సోదరి బబిత ఫొగాట్‌పై ఆమెను నిలబెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. 'అవును ఆమె రాజకీయాల్లోకి ఎందుకు రాకూడదు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో వినేశ్ వర్సెస్ బబితా ఫొగాట్ పోటీ ఉండొచ్చు. రాజకీయాల్లోకి రాబోనని గతంలో ఆమె ప్రకటించింది. అయితే, ఇప్పటికే కొన్ని రాజకీయ పార్టీలు ఆమెను సంప్రదించి సర్ది చెప్పే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఏ పార్టీలో చేరనున్నారనేది మాత్రం ప్రస్తుతానికి స్పష్టత లేద్ను అని ఫొగాట్ కుటుంబానికి అత్యంత సన్నిహిత వర్గాలు మీడియాకు వెల్లడించాయి. అంతేగాక మరో రెజ్లర్ బజరంగ్ పునియా కూడా ఆ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అవకాశాలున్నట్లు తెలిపాయి. ఇటీవల వినేశ్ ఫొగాట్ కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలున్నట్లు తెలిపాయి. ఇటీవల వినేశ్ ఫొగాట్ స్వదేశానికి చేరుకున్న సమయంలో ఎయిర్‌పోర్టువద్ద కాంగ్రెస్ ఎంపీ దీపిందర్ హుడా ఆమెను సాదరంగా స్వాగతించిన సంగతి తెలిసిందే. గతంలోనూ దీపిందర్ హుడా మాట్లాడుతూ వినేశ్‌ను రాజ్యసభకు పంపాలనే అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ క్రమంలోనేఆమె కాంగ్రెస్‌లో చేరొచ్చనే ఉహాగానాలు వినిపిస్తున్నాయి. గతంలో వినేశ్ సోదరి బబితా 2019లో బీజేపీలో చేరిన సంగతితెలిసిందే. ఆ ఏడాదిలో జరిగిన దాద్రి స్థానంనుంచి పోటీ చేసిన ఓటమి పాలయ్యారు.త్వరలో జరగబోయే ఎన్నికల్లో మరో సారి ఆమెకు కమలం పార్టీ టికెట్ ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగతోంది. ఒకవేళ తాజా కథనాలు నిజమైతే ఈ సారి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఫొగాట్ సిస్టర్స్ పోరు దేశవ్యాప్తంగా ఆకస్తికరంగా మారనుంది.హరియాణాలో అక్టోబర్ 1న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.





# సిక్కింలో కొండచరియలు విరిగిపడి నేలమట్టమైన పవర్ స్టేషన్

**గ్యాంగ్‌టక్, ఆగస్టు 20:** సిక్కింలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కొండచరియలు విరిగిపడుతున్నాయి. మంగళవారం ఉదయం తీస్తా డ్యామ్‌కు చెందిన ఓ పవర్‌స్టేషన్‌పై కొండచరియలు విరిగిపడి ఆ భవనం నేలమట్టమైంది. అయితే అందులో ఎవరూ లేక పోవడంతో పెనుప్రమాదం తప్పింది. తీస్తా స్టేజ్ 5 డ్యామ్‌కు చెందిన 510 మెగావాట్ల సామర్థ్యం ఉన్న పవర్ స్టేషన్ ఇది. జాతీయ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ దీన్ని నిర్వహిస్తోంది. సిక్కింలోని బలూతర్‌లో ఓ కొండకు ఆనుకుని ఉన్న ఈ విద్యుత్ ప్లాంట్ గత కొన్ని వారాలుగా కొండచరియల ముప్పును ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో కొన్ని రోజు క్రితం పవర్ స్టేషన్‌ను ఖాళీ చేయించి అక్కడి కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ క్రమంలోనే మంగళవారం కొండచరియలు విరిగిపడగా భవనం సగభాగం పూర్తిగా నేలమట్టమైంది. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. ఆస్తినష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.



## ఎంపాక్స్ 'కొవిడ్' కాదు..

### వ్యాప్తి నియంత్రించొచ్చు: డబ్ల్యుహెచ్ఓ

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** కరోనా సృష్టించిన కలవరాన్ని మరిచిపోతున్న తరుణంలో తాజాగా ఎంపాక్స్ కలకలం రేపుతోంది. ఆఫ్రికా దాటి పలు దేశాలకు ఈ వైరస్ వ్యాప్తి చెందుతోంది. ఈ ఆందోళన సమయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పిన మాట కాస్త ఊరటనిస్తోంది. ఎంపాక్స్ కొవిడ్ కాదని, దాని వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపింది. డబ్ల్యుహెచ్ఓలో యూరప్ రీజినల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న హాన్స్ క్లుగే మీడియాతో మాట్లాడుతూ ఎంపాక్స్ వ్యాప్తిని నియంత్రించేందుకు, నిర్మూలించేందుకు నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమయంలో ప్రపంచం స్పందించే తీరు కీలకమని వ్యాఖ్యానించారు. దీనిని కలిసికట్టుగా ఎదుర్కొవాలి. మనం ఈ వైరస్‌ను నియంత్రిస్తామా మరోసారి నిర్లక్ష్యం, భయం వైపు వెళ్లామా అనేది మన స్పందనపై ఆధారపడి ఉంటుంది. రానున్న ఏళ్లలో ఐరోపా, ప్రపంచానికి ఇది మరో పరీక్షే' అని హెచ్చరించారు. ఇదిలా ఉంటే మంకీపాక్స్‌పై పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలకు కేంద్ర ఆరోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అంతేకాదు బంగ్లాదేశ్, పాకిస్తాన్ సరిహద్దుల్లోని నౌకాశ్రయాల దగ్గర కూడా నిఘా పెంచాలని, మంకీపాక్స్ లక్షణాలు ఉన్న వారెవరైనా కనిపిస్తే వెంటనే తెలపాలని పేర్కొంది. మంకీపాక్స్ వైరస్ సోకిన వారిని ఐసోలేషన్‌లో ఉంచేందుకు, చికిత్స చేసేందుకు వీలుగా దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌మనోహర్‌లోహియా, సఫ్దర్‌జంగ్, లేడీ హార్డింగ్ ఆసుపత్రులను ఆరోగ్యమంత్రిత్వశాఖ గుర్తించింది. రాష్ట్రప్రభుత్వాలు కూడా మంకీపాక్స్ నోడల్ కేంద్రాలుగా తమ పరిధిలోని కొన్ని ఆసుపత్రులను గుర్తించాలని పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం 2022 నుంచి ఇప్పటి వరకు 116 దేశాలకు ఎంపాక్స్‌వైరస్ విస్తరించింది. మొత్తం 99,176 కేసులు నమోదయ్యాయి. ఇటీవల కాంగోలో వేగంగా వ్యాపిస్తోంది. ఈ యేడాది ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 15,600 కేసులు నమోదు కాగా 537మరణాలు సంభవిం చాయి. భారత్‌లో 2022నుంచి ఇప్పటివరకు 30 ఎంపాక్స్ కేసులు రికార్డయ్యాయి. మార్చి 2024లో చివరి కేసు గుర్తించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఆ తర్వాత దేశంలో ఎటువంటి ఎంపాక్స్ కేసులు కొత్తగా నమోదు కాలేదని తెలిపింది.మరోపక్క పొరుగున ఉన్న పాకిస్థాన్‌లో నలుగురిలో ఈ వైరస్‌ను గుర్తించారు.

# థానెలో ఇద్దరు చిన్నారులపై లైంగిక దాడి

### నలుగురు పోలీసుల సస్పెన్షన్

### స్కూలు ప్రిన్సిపాల్, టీచర్, అటెండెంట్ కూడా..

### బద్లాపూర్ రైల్వేస్టేషన్‌వద్ద విద్యార్థుల తల్లితండ్రుల ఆందోళన



**థాణె, ఆగస్టు 20:** దేశవ్యాప్తంగా వివిధప్రాంతాల్లో అన్నెం పున్నెం ఎరుగని చిన్నారులపై అకృత్యాలు పెరిగిపోతున్నాయి. నాలుగేళ్ల వయసున్న నర్సరీ బాలికలపై లైంగిక దాడి జరిగిందన్న ఆరోపణలపై విద్యార్థుల ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్నాయి. వేలాదిగా నిరసనకారులు బద్లాపూర్ లోకల్ రైల్వే స్టేషన్‌కు చేరుకుని రైళ్లన్నింటినీ నిలిపివేసారు. ఆరుగంటలపాటు కొనసాగించిన ఈ నిరసన కారణంగా రైళ్ల రాకపోకలు ఆలశ్యమయ్యాయి. నిందితులను ఉరితీయండి అంటూ పెద్దపెట్టున నినాదాలుచేసారు. ఈ ఘాతుకానికి 23 ఏళ్ల క్లీనర్ పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాకఉండా చిన్నారుల తల్లితండ్రులను పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదుచేయడంకోసం 11 గంటలకుపైగా వేచిచూడాల్సివచ్చిందని ఆరోపించారు. ఈ ఘటనపై విచారణచేసిన పోలీసు ఉన్నతాధికారులు ముగ్గురుని సస్పెండ్‌చేసారు. కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై హత్యాచారం సంఘటన మరువకముందే దేశంలో పలుప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు నమోదవుతున్నాయి. యూపిలో ఒక నర్సుపై అత్యాచారంచేసిన ఘటన వెలుగులోకివచ్చింది. మహారాష్ట్ర అసెంబ్లీలోని ప్రతిపక్షనేత విజయ్ వడెట్టివార్ మాట్లాడుతూ ఈ సంఘటన కోల్‌కత్తా వైద్యవిదార్థిని హత్యాచా రంకంటే హీనమైనదని పేర్కొన్నారు. మూడున్నరేళ్లు, నాలుగేళ్ల బాలికలపై ఈ ఘోరం జరిగిందని పోలీస్ స్టేషన్‌కువెళితే వారు 11 గంటలపాటు కూర్చోవాల్సి వచ్చిందని ఆయన విమర్శించారు. ఇందుకు మహిళా పోలీస్ అధికారిదే బాధ్యతని వెంటనే సస్పెండ్‌చేయాలని డిమాండ్‌చేసారు.కాగా విద్యాసంస్థలోని క్లీనింగ్ సిబ్బంది ఈఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. అయితే నిందితుడిని కూడా పోలీసులు అరెస్టు చేసారు. స్కూలు యాజమాన్యం ప్రిన్సిపాల్, క్లాస్ టీచర్, మహిళా అటెండెంట్‌లను సస్పెండ్ చేసింది.

# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై మరో రెండు కేసులు



**ఢాకా, ఆగస్టు 20:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై రెండు హత్యకేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో వివాదాస్పద రిజర్వేషన్ కోటాకు వ్యతిరేకంగా ఇటీవల జరిగిన అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు వ్యక్తుల తరపున ఫిర్యాదులు రావడంతో ఆమెపైనా, మరికొందరు మాజీ మంత్రులపైనా ఢాకా మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో అభియోగాలు మోపారు. హసీనా పార్టీ కార్యకర్తలు జరిపిన కాల్పుల్లో తన సోదరుడు ప్రాణాలు కోల్పోయాడని ఒకరు, గుర్తు తెలియని వ్యక్తులు తన కుమారుడిని పొట్టనపెట్టుకున్నారని మరొకరు ఈ ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. వీటితో కలిపి హసీనాపై 15 ఫిర్యాదులు వచ్చినట్లయింది. బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్‌లోనూ తాజాగా ఒక ఫిర్యాదు దాఖలైనట్లు తెలుస్తోంది. మరోపక్క బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఢాకాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారుల్ని అప్రాధాన్య పోస్టుల్లోకి బదలీ చేసింది.

# లేటరల్ ఎంట్రీపై యుపిఎస్‌సి నియామకాల ప్రకటన రద్దు

### యుపిఎస్‌సి ఛైర్మన్‌కు లేఖ రాసిన కేంద్రమంత్రి



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** లేటరల్ ఎంట్రీ విధానంపై మరోసారి విపక్ష, స్వపక్షీయులనుంచి ఒత్తిడి ఎదురుకావడంతో యుపిఎస్‌సి ప్రకటించిన నేరుగా ఎంట్రీ పోస్టుల ప్రకటనను రద్దు చేయాల్సి వచ్చింది. లేటరల్ ఎంట్రీకోసం ఇచ్చిన ప్రకటనను రద్దుచేయాలనియుపిఎస్‌సి అధిపతి ప్రీతిసూదన్‌కు కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ లేఖరాసారు. ప్రధానిమోడీనుంచి వచ్చిన ఆదేశాలమేరకు ఈనిర్ణయం తీసుకున్నట్లు అందులో పేర్కొన్నారు. సామాజిక న్యాయంపై మోడీ సర్కారు దృష్టిసారించినేపథ్యంలో ఈ అంశాన్ని సమీక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. లేటరల్ ఎంట్రీ పద్ధతిలో 45 మంది సంయుక్త కార్యదర్శులు, ఉపకార్యదర్శులు డైరెక్టర్ల నియామకానికి యుపిఎస్సీ ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించింది. దీన్ని కాంగ్రెస్ ఎంపి లోక్‌సభ విపక్షనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ఈచర్య జాతివ్యతిరేక చర్యగా అభివర్ణించారు. ఎస్సీ,ఎస్టీ, ఒబిసి వర్గాల రిజర్వేషన్లను లాక్కుంటున్నారని ఆరోపించారు. ఉన్నతస్థానాల్లో అణగారిన వర్గాలకు ఇప్పటికే ప్రాతినిధ్యం దక్కడంలేదని, దీన్ని మెరుగుపరిచే బదులు లేటరల్ ఎంట్రీద్వారా వారిని ఆ పదవులకు దూరంచేస్తున్నారని వాదించారు సమాజ్‌వాది, బిఎస్పీ సైతం ఈ విధానం వ్యతిరేకించాయి. బిజెపి తమ అనుయాయయులను పెద్దపదవుల్లో కూర్చోబెట్టేందుకు చేస్తున్న కుట్రగా పేర్కొన్నాయి. జాతివిద్రోహ చర్య అని ఎస్పీచీఫ్ అఖిలేష్ యాదవ్ చెపుతూ అక్టోబరు రెండున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. బిఎస్పీ అధినేత్రి లేటరల్ ఎంట్రీలను రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా అభివర్ణించారు. ప్రతిపక్షాల విమర్శలను బిజెపికూడా ధీటుగా తిప్పికొట్టింది. లేటరల్ ఎంట్రీ నియామకాల్లో పాటించే నిబంధనలను గుర్తుచేసే పలు ఆదేశాలను ఉటంకించింది. ఈ విధానంలోను రిజర్వేషన్లు కచ్చితంగా పాటించాలంటూ 2020లో కేంద్ర హోంశాఖ విడుదలచేసిన మెమోను గుర్తుచేసింది. రాహుల్ చెప్పేవన్నీ అవాస్తవాలని కొట్టివేసింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కూడా మాట్లాడుతూ ఉన్నతోద్యోగాల్లో లేటరల్ ఎంట్రీపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలు ద్వంద్వ వైఖరిని సూచిస్తున్నాయి. ఈ విధానాన్ని తీసుకొచ్చింది గత యుపిఎ ప్రభుత్వమేనన్నారు. 2005లో వీరప్పమొయిలీ అధ్యక్షతన నియమించిన రెండో ఎస్సార్సీ సైతం ఈ విధానిన్ని బలంగాసమర్థించిందని దాన్ని అమలుచేసేందుకుఎ న్డీయే ప్రభుత్వం పారదర్శక వ్యవస్థను తీసుకొచ్చిందని అన్నారు.

# మోర్గాన్ స్టాన్లీ బాస్ సముద్రంలో గల్లంతు

### మునిగిన యాట్ ప్రయాణికుల్లో ఆయన పేరు!



**రోమ్, ఆగస్టు 20:** సిసిలీ వద్ద సముద్రంలో బోల్తాపడిన బయేసియాన్ అనే విలాసవంతమైన యాట్‌లో హైప్రొఫైల్ వ్యక్తులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ప్రమాదంలో అటానమీ కార్పొరేషన్ వ్యవస్థాపకుడు మైక్ లించ్ ఆచూకీ గల్లంతైన విషయం తెలిసిందే. తాజాగా ఈ పడవలో మోర్గాన్ స్టాన్లీ బ్యాంక్ ఇంటర్నేషనల్ ఛైర్మన్ జోనాథన్ బ్లూమర్, ఆయన సతీమణి, క్లిఫ్‌ఫోర్డ్ ఛాన్స్ లాయర్ క్రిస్ మోరవిల్లో కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని సిసిలీ సివిల్ ప్రొటెక్షన్ విభాగాన్ని ఉటంకిస్తూ బిబిసి వెల్లడించింది. మిగిలిన నలుగురు ఎవరనే విషయం బయటకు రావాల్సి ఉంది. దాదాపు 56 మీటర్ల పొడవున్న బయేసియాన్ అనే విలాసవంతమైన యాట్ మొత్తం 22 మందితో ప్రయాణం మొదలుపెట్టింది. వీరిలో బ్రిటన్, అమెరికా, కెనడా వాసులు ఉన్నారు. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో తీవ్రమైన సుడిగాలి కారణంగా పడవ బోల్తాపడింది. ప్రమా దం నుంచి 15 మందిని కాపాడారు. షిప్ కుక్ మృతదేహాన్ని వెలికితీశారు. ఈ ట్రిప్‌ను తన సహోద్యోగుల కోసం లించ్ ప్లాన్ చేసినట్లు ఆయన ప్రతినిధి వెల్లడించారు. అమెరికా ఓ మోసం కేసులో లించ్ ఇటీవలే నిర్దోషిగా బయట పడ్డారు.

**గంటల వ్యవధిలో లించ్ కో-డిఫెండెంట్ రోడ్డు ప్రమాదంలో మృతి:** లించ్‌పై అమెరికా టెక్ దిగ్గజం హెచ్‌పీ సాఫ్ట్‌వేర్ చౌర్యంపై గతంలో కేసు వేసింది. ఈ కేసులో లించ్‌తోపాటు ఆరోపణలు ఎదుర్కొన్న స్టీఫెన్ చాంబర్‌లైన్ కూడా నేడు యాదృచ్ఛికంగా ప్రాణాలు కోల్పోయాడు. యాట్ మునిగిన గంటల వ్యవధిలోనే ఈ ఘటన జరిగింది. కేంబ్రిడ్జ్ షైర్‌లో స్టీఫెన్ శనివారం జాగింగ్ చేస్తుండగా ఓ కారు ఢీకొంది. ఈ ఘటనలో అతడు తీవ్రంగా గాయపడి లైఫ్ సపోర్టింగ్ వ్యవస్థపై ఆస్పత్రిలో ఉన్నాడు లించ్ మరణించిన గంటల వ్యవధిలోనే అతడు కూడా ప్రాణాలు వదిలాడు.

**బ్రిటన్ సాంకేతిక దిగ్గజం మైక్ లించ్ గల్లంతు**

ఇటలీలోని సిసిలీ ద్వీపం సమీపంలో సంభవించిన పడవ ప్రమాదంలో బ్రిటన్ సాంకేతిక దిగ్గజం మైక్ లించ్ (59), మరో ఐదుగురు గల్లంతయ్యారు. బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాల ప్రయాణికులు, సిబ్బందితో వెళుతున్న విలాసవంతమైన సూపర్ యాట్ సెయిల్‌బోట్ పోర్టిసెల్లో నౌకాశ్రయానికి సమీపంలో ప్రతికూల వాతావరణం కారణంగా మునిగిపోయింది. ఈ ప్రమాదంలో ఒకరు మరణించారు. మైక్ లించ్ భార్య ఏంజెలా, యేడాది వయసున్న ఓ చిన్నారి, మరో 13 మందిని కాపాడినట్లు సహాయక బృందాలు తెలిపాయి. బ్రిటన్‌కు చెందిన 56 మీటర్ల 'బేసియన్' పడవలో 12 మంది ప్రయాణికులు, పది మంది సిబ్బంది ఉన్నట్లు ఇటలీ తీరరక్షక దళం అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం 5 గంటల సమయంలో నీటిపై ఏర్పడిన సుడిగాలి కారణంగా సముద్రం అల్లకల్లోలంగా ఉన్న సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు వెల్లడించారు.

### 100 మంది బాలికలపై లైంగిక హింస

# 32యేళ్ల నాటికేసులో తొమ్మిది మందికి యావజ్జీవఖైదు



**జైపూర్, ఆగస్టు 20:** రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో 1992లో జరిగిన లైంగిక దాడుల కేసుకు సంబంధించి 32 ఏళ్ల తర్వాత అజ్మేర్‌లోని పోక్సో కోర్టు సంచలన తీర్పు చెప్పింది. తొమ్మిది మంది నిందితులకు యావజ్జీవఖైదు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. నిందితులు నఫీస్ చిష్టి,నసీమ్ అలియాస్ టార్జాన్, సలీమ్ చిష్టి, ఇక్బాల్ భాటి, సోహైల్ ఘని, సయ్యద్ జమీన్ హుస్సేన్‌లు యావజ్జీవ ఖైదుకు అర్హులేనని శిక్షను ఖరారుచేసింది. మంగళవారం మధ్యాహ్నం రెండు గం టలకు ఈ తొమ్మిది మందికి యావజ్జీవఖైదు విధిస్తున్నట్లు పోక్సోకోర్టు న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. అజ్మేర్‌లోని ప్రతిష్టాత్మకమైన మాయోకళాశాలలోని వందమంది బాలికలపై నిందితులు లైంగిక దాడికి పాల్పడి వారి నగ్న ఫోటోలను తీసిబెదిరించి విశృంఖలంగా లైంగిక హింసకు పాల్పడినట్లు అభియోగాలు నమోదయ్యాయి. అప్పట్లో ఈ సంఘటన దేశవ్యాప్తంగా పెనుసంచలనం కలిగించింది. మొత్తం 18 మందిపై ఈకేసు నమోదు అయింది. 32 ఏళ్లక్రితం నమోదయిన ఈకేసులో సుదీర్ఘ విచారణ జరిగింది. వీరిలో తొమ్మిది మందిపై శిక్ష విధించారు. ఒక నిందితుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరొకరిపై మైనర్ బాలుడిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడన్న అభియోగాలున్నాయి. మరొక నిందితుడు పరారీలో ఉన్నాడని పోలీసులు తేల్చారు. మిగిలిన వారిని అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరచగా వారు ఇప్పటివరకూ రిమాండ్‌లోనే ఉంటూ విచారణకు హాజరవుతున్నారు. నిందితుల్లో ఆరుగురిపై విచారణ ఈ ఏడాది జులైలోనే పూర్తి అయింది. ఈకేసుపై తీర్పు ఈనెల 8వ తేదీ విడుదలకావాల్సి ఉంది. అయితే వాయిదాపడింది. అంతకుముందే ఎనిమిదిమంది తమకు విధించినయావజ్జీవ శిక్షపై అప్పీలుచేసుకున్నారు. 2001లో హైకోర్టు నిందితుల్లో నలుగురిని విడుదల చేసింది. మిగిలిన నలుగురిపైనా శిక్షలు ధృవీకరించింది. దీనితో ఈ నలుగురు కూడా సుప్రీంకోర్టుకు అప్పీలుచేసుకోగా 2003లో వీరి పిటిషన్‌ను విచారించిన సుప్రీం ధర్మాసనం వీరి శిక్షను పదేళ్లకు తగ్గించింది. దీనితో నిందితులు అప్పటికే పదేళ్ల శిక్షపూర్తి చేసుకున్నందున వారినిసైతం సుప్రీంకోర్టు రూలింగ్‌తో విడుదలచేసింది. ఈకేసులో కీలక నిందితుడు ఫరూక్ చిష్టి ఆసమయానికి అజ్మేర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా పనిచేసారు. ఒకఫోటో ల్యాబ్‌నుంచి ఈనగ్న చిత్రాలు లీక్ అవడంతో మొత్తం బట్టబ యలయింది. 32 ఏళ్లపాటు ఈకేసు స్థానిక కోర్టునుంచి జిల్లాకోర్టు,ఆతర్వాత హైకోర్టు, సుప్రీంకోర్టు, ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు ఇపుడు పోక్సో కోర్టుకు బదిలీ అయిన ఈ కోర్టులో ఎట్టకేలకు నిందితులకు శిక్ష పడింది. ఆనాడు యువకులుగా ఉన్న నిందితులంతా ఇపుడు 50నుంచి 60 ఏళ్ల వయసుకు వచ్చేసారు. **సంచలన కేసుపై సినిమా:** రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో 100 మంది బాలికలపై జరిగిన లైంగిక హింసకు సంబంధించి అజ్మేర్92 పేరిట బాలివుడ్ సినిమా కూడా విడుదలయింది. ఆనాటి ఘట్టాలను కళ్లకు కట్టినట్లు ఈసినిమాలో పొందుపరిచారు. బ్లాక్‌మెయిల్, అత్యాచారం, 250 మంది బాలికలను లోబరుచుకున్న తీరును సినిమాలోచూపించారు. పుష్పేంద్రసింగ్ దర్శకత్వంలో నటులు కరణ్‌వర్మ, సుమిత్‌సింగ్ లీడ్ రోల్స్‌లో నటించారు. ముస్లిం సంఘాలు ప్రత్యేకించి ఖాదిమ్ కమ్యూనిటీనుంచి తీవ్ర వ్యతిరేకత, నిరసనలను ఎ దుర్కొంది. తమ కులాన్ని అవమానిస్తున్నారంటూ పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపారు. బాధిత బాలికలు జాట్‌లు, జాతవ్ సామాజిక వర్గాలకు చెందినవారు కావడంతో మతవిద్వేషాలకు కూడా బీజం పడింది.



## జమ్మూ కాశ్మీర్‌లో నేడు ఖర్గే, రాహుల్ పర్యటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికల నగారా మోగింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం ఆ రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలే కాదు జాతీయ పార్టీలు సైతం వ్యూహాత్మంగా పావులు కదుపుతున్నాయి. అలాంటి వేళ.. ఈ నెల 21, 22 తేదీల్లో జమ్మూ కాశ్మీర్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటించనున్నారు. జమ్మూ, శ్రీనగర్‌లోని పార్టీ కీలక నేతలతోపాటు పార్టీ శ్రేణులతో వారు భేటీ కానున్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ విజయావకాశాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై వారితో వీరిరువురు చర్చిస్తారు. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఎక్స్ వేదికగా వివరించారు. బుధవారం మధ్యాహ్నం ఖర్గే, రాహుల్ జమ్మూ చేరుకుంటారు. అనంతరం వారు పార్టీ శ్రేణులతో సమావేశవుతారు. ఆ తర్వాత శ్రీనగర్ చేరుకుని పార్టీ కీలక నేతలతో భేటీ కానున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఇతర పార్టీలతో కాంగ్రెస్‌పార్టీ జత కట్టే అవకాశముందని కెసి వేణుగోపాల్ స్పష్టం చేశారు. అధికారంలోకి రాకుండా బిజెపిని నియంత్రించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకునే అవకాశముందని పేర్కొన్నారు. మరోవైపు నాలుగు రాష్ట్రాలు.. హర్యానా, మహారాష్ట్ర, జమ్మూ కాశ్మీర్, జార్ఖండ్ అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి.

# కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడి 27వరకూ పొడిగింపు




**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ఢిల్లీ లిక్కర్‌పాలసీ కేసులో ప్రస్తుతం జుడిషియల్ కస్టడీలో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌కస్టడీని ఈనెల 27వ తేదీ వరకూ పొడిగిస్తూ కోర్టు ఆదేశాలిచ్చింది. సిబిఐ దాఖలుచేసిన కేసులో పూర్వాపరాలు పరిశీలించిన ఢిల్లీకోర్టు మంగళవారం ఆయన జ్యుడిషియల్ కస్టడీని ఈనెల 27వరకూ పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసారు. విడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్‌ను జడ్జి ఎదుట హాజరుపరిచారు. ఆయన జ్యుడీషియల్ కస్టడీ గడువు తీరిపోవడంతో సిబిఐ అధికారులు మరోసారి కేజ్రీవాల్‌ను న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు.

అలాగే ఈకేసులో సిబిఐ దాఖలుచేసిన అనుబంధ ఛార్జి షీట్‌ను ఈనెల 27వ తేదీ విచారణలోనే పరిగణనలోనికి తీసుకుంటుందని అంచనా.

# దీదీవైపు వేలు చూపించేవారి వేళ్లు విరిచేయండి

### ప్రతిపక్ష నేతల విమర్శలపై టిఎంసి మంత్రి వ్యాఖ్యల వివాదం



**కోల్‌కత్తా, ఆగస్టు 20:** మమతా బెనర్జీపై విమర్శలు చేసేవారి వేళ్లు విరిచేయండి అంటూ సీనియర్ టిఎంసి మంత్రి ఉదయన్‌గుహ చేసిన వ్యాఖ్యలు ఇపుడు కొత్త వివాదానికి దారితీసాయి. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని ఆర్జీకార్ ఆసుపత్రిలో జరిగిన హత్యాచార సంఘటనలో శాంతిభద్రత వైఫల్యానికి పూర్తి బాధ్యత వహించి రాజీనామా చేయాలని బిజెపి తదితర పార్టీలనుంచి డిమాండ్లు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ విమర్శల నేపథ్యంలో బెంగాల్ టిఎంసి సీనియర్ నాయకుడు మంత్రి ఉదయన్ గుహ చేసిన వ్యాఖ్యలు ఇపుడు కొత్త వివాదాన్ని రేపాయి. మమతా దీదీవైపు ఎవరు వేలు చూపిస్తున్నారో వారి వేళ్లు విరిచేయండి అంటూ ఆయన పిలుపు ఇవ్వడం విమర్శల పాలయింది. ఆయన వ్యాఖ్యలుచేసిన విడియోకూడా వైరల్ కావడంతో కాంగ్రెస్ పార్టీకిచెందిన ప్రియాంక శర్మ ఈ విడియోపై విమర్శలుచేస్తూ పోలీసులకు ట్యాగ్ చేసారు. కోల్‌కత్తాపోలీసులు ఏంచేస్తున్నారు? మీరు ఎఫ్ఐఆర్ ఫైల్‌చేసారా? నోటీసులు ఇచ్చారా అంటూ సోషల్‌మీడియాలో పెస్టుచేసారు. ఈ మంత్రి సీఎంవైపు వేలు చూపిస్తే వేళ్లు విరిచేస్తామని బహిరంగంగానే వ్యాఖ్యలుచేస్తున్నారని ఆమె ఆరోపించారు. అలాగే టిఎంసి ఎంపి అరూప్ చక్రవర్తి కూడా వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. ఆర్టీకార్ ఆసుపత్రిలో ఆందోళనచేస్తున్న వైద్యులపై ప్రజలు తిరగబడితే మేం రక్షణ కల్పించలేమని వ్యాఖ్యానించారు. అయితే అర్థరాత్రి వేళ ఆసుపత్రి సెమినార్‌రూమ్‌లో ఈవిధ్వంసం జరగడంతో సాక్ష్యాలు కనిపించకుండా కుట్ర చేసేందుకేనన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. అయితే మంత్రి వినోద్‌గుహ తన వ్యాఖ్యల్లో పశ్చిమబెంగాల్‌ను బంగ్లాదేశ్‌వలే కానీయబోమని అందుకు ఎలాంటి ప్రణాళికలకైనా సిద్ధమేని అన్నారు. ఎంపి అరూప్ చక్రవర్తికూడా ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ మీరు ఇదేవిధంగా కొనసాగిస్తూ మీఇళ్లకు వెళ్లి సమయం గడుపుతుంటే ఆసుపత్రిలోరోగులు చనిపోతే ప్రజలు తిరగబడే ప్రమాదం ఉందని, ఆసమయంలో మేం మీకు బాసటగా రాలేమని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే 11వ రోజు కూడా ఆసుపత్రివద్ద నిరసన ప్రదర్శనలు కొనసాగాయి. బాధిత కుటుంబానికి న్యాయంచేయాలంటూ బెంగాల్ వ్యాప్తంగా ఈ నిరసనలు కొనసాగాయి.

# సిఎం చంద్రబాబునాయుడు స్పీడ్‌డూయింగ్ బిజినెస్ అద్భుతం

## ఇసిఎల్ ఎండి సురేష్ కండేవాల్

**శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 20 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన నూతన పారిశ్రామిక పాలసీ 'స్పీడ్ డూయింగ్ బిజినెస్'విధానం ప్రసంశనీయమని ఇసిఎల్ ఎండి సురేష్ కండేవాల్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం శ్రీకాళహస్తి మండలంలోని ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ కంపెనీ చేపట్టిన సిఎస్ ఆర్ నిధులతో చేపట్టిన సామాజిక కార్యక్రమాల అభివృద్ధి సభలో వక్తలు ఈ అభిప్రాయాలను వ్యక్తం చేసారు. ఇసిఎల్ 25వ వార్షికోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిశ్రమల ప్రాంతాల్లోని యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ పెంచే ఇంటింటి సర్వే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యంతో సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్లాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.

**యువతలోని ప్రతిభను వెలికి తీయటానికి సిఎం చొరవ:** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్‌ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయా పరిశ్రమల పరిధిలోని యువతలో నిగూఢంగా ఉన్న ప్రతిభను వెలికి తీసి ఉపయోగించుకొనుటకు సామాజికాభివృద్ధికి ఉపయోగపడేలా చేసుకుంటున్నారన్నారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ పెంపొందించి తద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా చేయాలని లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయటం అభినందనీయం అన్నారు. శ్రీకాళహస్తిలోని ఎలక్ట్రోరల్ స్టీల్ కాస్టింగ్ ప్లాంట్ నందు నిరుద్యోగ యువతకు చదువు పూర్తిగా మానేసిన యువతకు శిక్షణ ఇచ్చి వారికి కంపెనీలో ఉపాధి అవకాశాలు కల్పించాలని మేనేజ్‌మెంట్‌కు కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ విత్ పీపుల్ ఇన్వాల్మెంట్ విధానంలోపలు కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈజ్‌ఆఫ డూయింగ్ బిజినెస్ మాత్రమే కాదని స్పీడ్ ఆఫ్ బిజినెస్ కూడా చాలా ముఖ్యం అని ముఖ్యమంత్రి సూచించారని కలెక్టర్ వివరించారు. త్వరలో స్కిల్ సెన్సెస్ జరపనున్నట్లు తెలిపారు.

**సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యత : ఖండేవాల్** సామాజిక కార్యక్రమాలకు ఇసిఎల్ చొరవ చూపుతుందని ఎసిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ ఖండేల్వాల్ అన్నారు. సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా శ్రీకాళహస్తి, పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు చేపట్టిన వారికి జీవనోపాధిని కల్పించటం, వైద్య ఆరోగ్యపరమైన సేవా కార్యక్రమాలు, మహిళా సాధికారతను పెంపొందించే పలు కార్యక్రమాలు చేపడుతున్నామని గత కొన్ని సంవత్సరాలుగా కంటి పరీక్షా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లో ఆర్వోప్లాంట్ల ఏర్పాటు ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలతోపాటు ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఎసిఎల్‌లో 6వేల మంది కార్మికులు ఉద్యోగులు పని చేస్తున్నారని సురేష్ ఖండేల్వాల్ వివరించారు. సుమారు 300 పశువులను కబేళాలలకు తరలించకుండా వాటి సంరక్షణకు గోశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కరోనా సమయంలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటు చేసి సామాజిక సేవాకార్యక్రమాలుగా అందించామని వివరించారు. శ్రీకాళహస్తిలోని ఇసిఎల్ సీనియర్ జనరల్‌మేనేజర్ దొరైరాజ్ మాట్లాడుతూ తమ కంపెనీ ఒక్క వ్యాపార పరంగానూ, వ్యాపార ధోరణితో కాకుండా సామాజిక బాధ్యతలను తీసుకున్నామన్నారు.



ఇసిఎల్ సమావేశంలో పాల్గొన్న కండేల్‌వ్వాల్, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు

# పారిశ్రామిక రంగంలో మహిళల పాత్ర కీలకం

## ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వ మద్దతు

### చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం. ఆగస్టు 20. ప్రభాతవార్త:** దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి చిన్న మధ్య తరహా పారిశ్రామిక రంగంలో మహిళల పాత్ర కీలకమని, పారిశ్రామిక రంగ స్వరూపాన్ని మార్చడంలో మహిళ పారిశ్రామిక వేత్తలకున్న సామర్థ్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతుందని చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. కె.యల్ విశ్వవిద్యాలయంలో రెండు రోజులు జరుగుతున్న జాతీయ స్థాయి మహిళా మేధో సంపత్తి వ్యాపార సదస్సును మంత్రి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తల స్ఫూర్తికి మద్దతునివ్వడమే కాకుండా అనుగుణమైన వ్యవస్థను రూపొందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వ్యాపారంలో మహిళలకు సాధికారత కల్పించడం, వారికి అవసరమైన వనరులు, శిక్షణ మరియు ఆర్థిక సహాయాన్ని పొందేలా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు, పథకాలను రూపొందిస్తుందన్నారు. పోటి మార్కెట్‌లో మహిళా పారిశ్రామిక వేత్తలు విజయం సాధించడానికి ప్రభుత్వం నుండి సహకారం ఎప్పుడూ ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. వ్యాపార వాతావరణంలో మేధో సంపత్తి యొక్క ప్రాముఖ్యత ప్రపంచీకరణ నేపథ్యంలో వ్యాపార విజయానికి కీలకమైన సాధనంగా ఉందన్నారు. మహిళ విజయమే ప్రభుత్వ విజయమని, మహిళల ఎదుగుదల దేశం యొక్క అభివృద్ధికి గీటురాయి అన్నారు. ఈ సమ్మిట్ గొప్ప విజయాన్ని సాధించాలని వ్యవస్థాపక ప్రయాణంలో కొత్త శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు రూపొందించిన నూతన ఆవిష్కరణలను మంత్రి పరిశీలించి అభినందించారు. ఈ సదస్సుల ఎలిప్ అధ్యక్షురాలు కన్నెగంటి రమాదేవి, నారీ శక్తి అవార్డు గ్రహీత కనకాల రమాదేవి, కె.యల్.యు కార్యదర్శి కోనేరు కాంచనలత, పారిశ్రామికవేత్త కె.శేఘుబాబు, పలువురు ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలు, కె.యల్.యు సిబ్బంది, విద్యార్ధినులు, తదితరలు పాల్గొన్నారు.

# కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో అక్రమాలు తేల్చండి

## - డిఆర్‌ఓ రామకృష్ణారెడ్డిని కలిసిన సిపిఎం జిల్లా నేతల బృందం


డిఆర్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం, ఆగస్టు 20 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి వద్ద ఉన్న టమోటా మార్కెట్‌లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, కష్టపడి పండించిన అన్నదాతలను ఆదుకోవానలి సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ నేతృత్వంలో సిపిఎం నేతల బృందం మంగళవారం అనంతపురం డిఆర్‌ఓ రామకృష్ణారెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించింది. ఆ వినతిపత్రంలో వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లాలో సుమారు 23 వేల హెక్టార్లలో టమోటా పంట సాగు చేస్తున్నారు. పండించిన పంటను రైతులు అనంతపురం నగరానికి సమీపంలో ఉన్న కక్కలపల్లి మ ఆర్కెట్,మదనపల్లి, పలమనేరు మార్కెట్లలో అమ్మకాలు జరుపుకుంటున్నారు. గతరెండు మూడు రోజులు కక్కలపల్లి మార్కెట్ వద్ద రైతులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. మండీ వారు వసూలు చేస్తున్న పది శాతం కమిషన్, అసోషియేషన్‌పేరిట లారీల నుండి చేస్తున్న భారం తమపై పడుతుందని, బయటి నుంచి వ్యాపారులను, లారీలను రానివ్వడం లేదని రైతులు చెబుతున్నారు. వీటిపై తమరు జోక్యంచేసుకుని సమగ్రంగా విచారణ జరిపించి పరిష్కరించాలని కోరుతున్నాము. అనంతపురంరూరల్‌లోని కక్కలపల్లి వద్ద 28 టమోటా మార్కెట్‌లో వ్యాపారస్తులు, లారీ అసోషియేషన్ యాజమాన్యాల మధ్య విభేదాలు రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టమోటా కొనుగోలులో కొందరి పెత్తనం జరుగుతున్నట్లు లారీ అసోషియేషన్ పేరుతో లారీకి రూ.500, స్థానిక మండీల మెయింటినెన్స్ పేరుతో 500 నుంచి 2500 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వీటిపై రైతులు ఆందోళనకు దిగడంతో వ్యాపారస్తులు మూడు రోజుల నుంచి వేలం వేసే సమయంలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. జిల్లాలో ఉన్న టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లానేతలు కోరారు. ఈ సందర్భంగా వారు.. ప్రభుత్వమే టమోటా మార్కెట్ ఏర్పాటుచేసి రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి, ప్రస్తుతం మార్కెట్‌లో తీసుకుంటున్న 10 శాతం కమిషన్‌ను గరిష్టంగా తగ్గించాలి, ధర తక్కువ ఉన్న సమయంలో కమీషన్ మూడు నాలుగు శాతానికి మించకుండా ఉండాలి, ఒకసారి వేలం వేసి ధర నిర్ణయించిన తర్వాత ధర తగ్గించకుండా చర్యలు తీసుకోవాలి, జిల్లాలో టమోటా పంట ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి, మార్కెట్ శాఖ అధికారులు రెగ్యులర్‌గా పర్యవేక్షణ చేయాలి తదితరాలను డిమాండ్ చేశారు.

# నేడు సినీనటుడు చిరంజీవి తిరుమలకు

## - రేపు పుట్టినరోజున శ్రీవారి ఆశీస్సులు

**తిరుమల,ఆగస్ట్ 20ప్రభాతవార్తప్రతినిధి:** మాజీకేంద్రమంత్రి, సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి నేడు తిరుమలకు రానున్నారు. గురువారం ఆయన పుట్టినరోజు వేడుకలను తిరుమలలో ఏడుకొండలవేంకటేశ్వరస్వామి చెంత జరుపుకునేందుకు కుటుంబసభ్యులతో నేటి సాయంత్రం తిరుమలకు వస్తున్నారు. ఆయన గురువారం ఉదయం ఇక్కడే వెంకన్నను దర్శించుకుని ఆశీస్సులందుకోనున్నారు. ఈ సందర్భంగా తిరుమలలో పటిష్టభద్రత, ఏర్పాట్లు చేస్తున్నారు.

# జగనన్న కాలనీలో జంట అనుమానాస్పద మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 20, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా జగ్గంపేట జగనన్న కాలనీలో గత ఆరు నెలలుగా భార్య భర్తలుగా ఉండే ఒక జంట మృతి స్థానికంగా కలకలం రేపింది. వారు నివాసం ఉండే ఇంటిలో సోమవారం త్రాడుకు వేలాడుతూ విగత జీవులుగా కనిపించారు. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం..జగ్గంపేట టవర్ కాలనీకి చెందిన పిండి నానాజీ (25) కోటపాడుకు చెందిన కన్నబత్తుల సాయ ప్రసన్న (22) తో గత కొన్నేళ్లుగా సహజీవనం చేస్తున్నాడు. గత ఆరు నెలలుగా జగనన్న కాలనీలోని వేర్వేరు ఇళ్లలో అద్దెకు ఉండేవారు. ఇటీవలే మూడు నెలల క్రితం ఒకే ఇంట్లో సహజీవనం సాగిస్తున్నారు. ఇరువురి మధ్య సోమవారం ఘర్షణ జరిగిందని స్థానికుల సమాచారం. వీరు తాళ్లతో ఉరి వేసుకోవడం వింతగా ఉందని చెప్తున్నారు. సమాచారం మేరకు స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి మృతదేహాలకు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పెదాపురం ప్రభుత్వాసు పత్రికి తరలించారు. జగ్గంపేట ఎస్సై రఘు నందన్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు సంపూర్ణం


ఆలయ ఈవోకు, దాతలు నిత్యాన్నదాన విరాళం అందచేస్తున్న దృశ్యం


ఆశీర్వచన మండపంలో కమిటీ కుర్రోళ్లు చిత్రబృందానికి అమ్మవారి చిత్రపటం అందచేస్తున్న ఆలయ ఈవో

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 20, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో 18 నుండి 20 వరకు 3రోజులు పవిత్రోత్సవాలు పరిపూర్ణమైన సందర్భంగా మంగళవారం కూష్మాండబలి, 10.30 గంటలకు పూర్ణాహుతి, కలశోద్వాశన, మార్జన, మహదాశీర్వవచనముతో ఆలయ వేద పండితులు కార్యక్రమం పరిపూర్ణం గావించారు. ఆలయ ఈవో కెఎస్ రామారావు దంపతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే 23న నిర్వహించే శ్రీ వరలక్ష్మీ వ్రతాలకుఆర్జితసేవ అనంతరం ఉచిత సేవకు హాజరయ్యేవారు అప్లికేషన్లు స్వీకరించవలసినదిగా ఆహ్వానించారు

**- దుర్గమ్మ సేవలో కమిటీ కుర్రోళ్లు చిత్రబృందం :** దుర్గమ్మ ను మంగళవారం చిత్రనటి, నిర్మాత కొణిదెల నిహారిక కమిటీ కుర్రోళ్ల చిత్రబృందంతో సహా అమ్మవారికి ఆలయమునకు రాగా, ఆలయాధికారులు వీరికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదాశీర్వచనం అందచేసి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదము, చిత్రపటము అందచేశారు.

**- నిత్యన్నదాన పథకమునకు విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్య అన్నదాన పథకమునకు రాజమండ్రి, వెంకటేశ్వరనగర్‌కు చెందిన బూరుగుపల్లి శ్రీనివాసరావు రూ.1,25,000/-లు, బి వెంకట్ తిమ్మరాజు గారి పేరున రూ.1,25,000/-లు, బి.శివరామకృష్ణ ప్రసాద్ మరియు బూరుగుపల్లి శ్రీ రామారావు పేరున రూ.1,25,000/-లు, నితీష్ కృష్ణ పేరున రూ.1,25,000/-లు మొత్తం రూ.5,00,000/- లు అన్నదాన విరాళమును ఆలయ ఈవో కెఎస్ రామారావుకు అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదము అందచేశారు.

# భూవివాదాలను త్వరగా పరిష్కరించండి

## మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'కు క్యూ కట్టిన ప్రజలు

**మంగళగిరి,ఆగస్టు 20,ప్రభాతవార్త :** భూవివాదాలపై ప్రజల నుండి ఎక్కువ విజ్ఞప్తులు వస్తున్నందున ఆయా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో 28వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను విన్నవించారు. ఆయా విజ్ఞప్తులను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు .అమరావతి నిర్మాణం కోసం పెదవడ్లపూడికి చెందిన 40మంది వృద్ధులు కలసి సేకరించిన రూ.28వేల విరాళాన్ని ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేష్‌ను కలసి అందజేశారు. ఈ సందర్భంగా వారికి మంత్రి అభినందనలు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విన్నపాలు చెరువు ఆక్రమణలు తొలగించండి. -పెదవడ్లపూడికి చెందిన రైతులు మంత్రి నారా లోకేష్ ను కలసి వైకాపా అండతో గ్రామంలోని ఉప్పలపాటి చెరువు కట్టను కొంతమంది ఆక్రమించారని, దీంతో వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం ఏర్పటుతోందని ఫిర్యాదు చేశారు. అక్రమణలు తొలగించి రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. -దివ్యాంగుడైన తనకు ఎలాంటి ఆధారం లేదని,ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన షేక్ మౌలాలి విజ్ఞప్తిచేశారు. -బికామ్ కంప్యూటర్స్ చదివిన తనకుఉద్యోగం కల్పించి ఆదుకోవాలని దుగ్గిరాలకు చెందిన చల్లపల్లి వినోద్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వినతులు మాజీమంత్రి కాకాణి అండతో భూమిని కబ్జా చేశారు. -నెల్లూరు జిల్లా సైదాపురం రెవెన్యూ పరిధిలో వంశపారంపర్యంగా వచ్చిన తన రెండెకరాల భూమిని మాజీమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అండతో కబ్జాచేశారని, విచారించితగిన న్యాయం చేయాలని నెల్లూరుకు చెందిన రావిళ్ళ శ్రీనివాస నాయుడు విజ్ఞప్తిచేశారు. -పోలీయో వ్యాధితో మంచానికే పరిమితమైన తనకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా తెనాలికి చెందిన ఎమ్. మల్లి కార్జునరావు విజ్ఞప్తి చేశారు -పుట్టుకతో దీర్ఘ కాలిక చర్మవ్యాధి బారిన పడిన తమ కుమారుడికి పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన మద్దిగుంట జగదీష్ చంద్రప్రసాద్ కోరారు. -స్టీల్ ఎక్స్చేంజ్ ఇండి యా లిమిటెడ్ యాజ మాన్యం సేకరించిన 18సెంట్ల స్థలానికి నష్టపరి హారం చెల్లించ లేదని విచారించి తగిన న్యాయం చేయాలని విజయవాడకు చెందిన కళ్ళేపల్లి కృష్ణ విజ్ఞప్తి చేశారు. పార్ట్‌టైమ్ జాబ్ ఆశచూపి నకిలీ బ్యాంక్ అకౌంట్ ద్వారా రూ. 16లక్షల వరకు సైబర్ మోసానికి పాల్పడ్డారని, విచారించి తగిన న్యాయం చేయాలని తిరుపతి జిల్లా కామకూరుకు చెందిన వి.గురేష్ విజ్ఞప్తి చేశారు.



# సెప్టెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

## - రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎమ్.బబిత



**సచివాలయం,ఆగస్టు 20,ప్రభాతవార్త :** రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వచ్చేనెల 14వ తేది రాష్ట్రవ్యాప్తంగా నున్న అన్ని న్యాయ స్థానాల ఆవరణలో జాతీయలోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ (డిస్ట్రిక్టు అండ్ సెషన్స్ జడ్జి) ఎం.బబితా తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ,రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన పోషకులు జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ మరియు కార్యనిర్వాహక అధ్యక్షులు,న్యాయమూర్తి జస్టిస్ జి.నరేందర్ ఇందుకు సంబంధించి ఇప్పటికే ఆదేశాలను జారీచేయడం జరిగిందని ఆమె తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం దగ్గర్లోని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ కోర్టులో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల రాజీపడదగిన క్రిమినల్‌కేసులు,చెక్ బౌన్స్ కేసులు,మోటారు వాహన ప్రమాద నష్ట పరిహార కేసులు,లేబర్ కేసులు,సివిల్ కేసులు మరియు కోర్టుల ముందుకు రాని రాజీ పడదగిన తగాదాలు ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చుని ఆమె తెలిపారు. లోక్ అదాలత్ అవార్డులు లేని అంతిమతీర్పు,లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవటం ద్వారా సామరస్య పూర్వకమైన పరిష్కారాన్ని త్వరితగతిన పొందటంతో పాటు పెండింగ్‌లోఉన్న రాజీపడని కేసుల్లో చెల్లించిన కోర్టు ఫీజును కూడా వాపసు పొందవచ్చని ఆమె తెలిపారు. ప్రజలు కక్షిదారులు అందరూ తమ దగ్గరలోని కోర్టు ఆవరణల్లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా బడుగు,బలహీన వర్గాల వారు ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చని ఆమె తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి అయినా వారి వారి సమస్యలను జాతీయ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు తెలియజేసిన తగు సలహా సహాయము అందించడం జరుగుతుందన్నారు. ఏపి రాష్ట్ర న్యాయ సేవాధకార సంస్థ రాష్ట్రవ్యాపంగా ఉన్న వివిధ న్యాయసేవాధికార సంస్థల ద్వారా వివిధ న్యాయ సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. మహిళలు,షెడ్యూలు కులములు మరియు తెగలు,పిల్లలు,కార్మికులు,మొదలైన వారు ఉచిత న్యాయ సహాయానికి అర్హులన్నారు. వీరితోపాటు సంవత్సర ఆదాయం మూడులక్షలకు మించనివారు కూడా అర్హులని ఆమె తెలిపారు. వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ రంగాలకు చెందినవసతి గృహాల్లో నివసిస్తున్న జువైనల్స్ ,విభిన్న ప్రతిభావంతులు,వృద్ధులు,అనాధల సమస్యలతో పాటు వసతి గృహాల నిర్వహణలో ఏమైన లోపాలుంటే వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. జైళ్ళలో ఉన్న వారికి వృత్తి నైపుణ్య కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. దాదాపు 93మంది ఖైదీలకు వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.

# సిబిఐ రైల్వే లంచం కేసులో మరో ముగ్గురికి మధ్యంతర బెయిల్

## సొంతపూచీ కత్తుపై.. షరతులతో బెయిల్ మంజూరు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 20 ప్రభాతవార్త** రైల్వే గుత్తేదారుల నుంచి అక్రమంగా లంచం తీసుకుంటూ పట్టుబడ్డారన్నఆరోపణలపై జులై 05న సిబిఐ అరెస్టు చేసిన కేసులో మరో ముగ్గురు నిందితులకు, సొంత పూచికత్తుపై షరతులతో కూడిన మధ్యంతర బెయిల్‌ను హైకోర్టు న్యాయమూర్తి డా.వి.ఆర్‌కె.కృపాసాగర్ మంగళవారం మంజూరు చేశారు. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేశారు. ఈ కేసులో ఇప్పటికే నిందితులైన ఏ-1, ఏ-2లకు ( ఈ నెల 02న మధ్యంతర బెయిల్ మంజూరైన విషయం తెలిసిందే). ఇదే కేసులో ఏ-03 నిందితుడికి కూడా అవినీతి నిరోధక చట్టం 1988, సెక్షన్ 17-ఏ కింద మధ్యంతర బెయిల్ మంజూరు క ఆగా, మిగిలిన మరో ఇద్దరు ఏ-04, ఏ-05 నిందితులకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. వీరితోపాటు నిందితులైన మరో ఇద్దరు గుత్తేదారులకు కూడా హైకోర్టు బెయిల్ మంజూరు చేసినట్లు హై కోర్టు వర్గాల సమాచారం. ఏ-03, ఏ-04, ఏ-05 నిందితులు ఒక్కొక్కరు రూ.30వేల రూపాయలు చొప్పున కర్నూలులోని సిబిఐ కోర్టులో డిపాజిట్ చేయడంతోపాటు ఒక్కొక్కరు ఇద్దరేసి ష్యూరిటీలను ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ముగ్గురు నిందితులు కూడా ప్రతి శుక్రవారం ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు సిబిఐ కై విచారణ నిమిత్తం అందుబాటులో ఉండాలని, అధికారిక విషయాలలో, పరిపాలన పరమైన అంశాలలో ఎలాంటి జోక్యం చేసుకోరాదని, న్యాయమూర్తి నిందితులను ఆదేశించారు.

# కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. గత వారం కవిత పిటిషన్‌పై విచారించిన సుప్రీం కోర్టు దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని సిబిఐ. ఈడీని ఆదేశించడం తెలి సిందే. అయి తే ఇందులో సిబిఐ మాత్రమే కౌంటర్ దాఖలు చేయగా ఈడీ దాఖలు చేయలేదు. కవిత బెయిల్ పిటిషన్‌పై మంగళవారం జరిగిన విచారణ సందర్భంగా ఈడీ తరపు న్యాయవాదులు హాజరై తమకు మరింత గడువు కావాలని సుప్రీం కోర్టును కోరారు. ఈ నెల 23వ తేదీలోపు కచ్చితంగా కౌంటర్ దాఖలు చేయాలని సుప్రీం కోర్టు ఈ డీని ఆదేశించింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది. కవిత బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టులో మంగళవారం జరిగిన విచారణపై బిఆర్ఎస్ శ్రేణులు ఆశతో ఎదురుచూసినా నిరాశ తప్పలేదు. కవితకు బెయిల్ వస్తుందని వారు ఎదురుచూసినా చివరకు విచారణ వాయిదా పడడంతో వారు నిరాశ చెందారు.

**కేజ్రీవాల్ కస్టడీ మరోవారం పొడిగింపు :** ఇదిలావుండగా ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లోనే వున్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ జుడిషియల్ కస్టడీని ఢిల్లీ హైకోర్టు మరో వారం రోజులు పొడి గించింది. కేజ్రీవాల్ కస్టడీ ముగియడంతో జైలు అధికారులు మంగళవారం నాడు వర్చువల్ ద్వారా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి కేజ్రీవాల్ రిమాండును ఈ నెల 27వ తేదీ వరకు పొడిగించారు. కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌ను రెండవసారి ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు సహా సుప్రీం కోర్టు నిరాకరించిన సంగతి తెలిసిందే.

# ప్రైవేటు రుణాలకు వడ్డీ రేటు ఖరారు

## మనీ లెండర్స్ యాక్ట్‌పై సర్కార్ దృష్టి

**హైదరాబాద్, అగస్టు 20, ప్రభాతవార్త:** అధిక వడ్డీలతో రైతుల నడ్డి విరుస్తున్న ప్రైవేటు వ్యాపారులు, సంస్థల ఆగడాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర సర్కార్ సిద్ధమవుతోంది. రైతులకు ఇచ్చే పంట రుణాలకు ఎంత వడ్డీని వసూలు చేయాలనే దానిపై రేటును నిర్ణయించనుంది.

దీనికి సంబంధించి వడ్డీ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వడ్డీ వసూలు చేయకుండా రైతులకు ఉపశమనం కలిగించేలా నిర్దిష్ట మార్గదర్శకాలను రూపొందించేందుకు కసరత్తు జరుగుతోంది.

# ప్రైవేటు రుణాలకు వడ్డీ రేటు ఖరారు మనీ లెండర్స్ యాక్ట్‌పై సర్కార్ దృష్టి

**హైదరాబాద్, అగస్టు 20, ప్రభాతవార్త:** అధిక వడ్డీలతో రైతుల నడ్డి విరుస్తున్న ప్రైవేటు వ్యాపారులు, సంస్థల ఆగడాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర సర్కార్ సిద్ధమవుతోంది. రైతులకు ఇచ్చే పంట రుణాలకు ఎంత వడ్డీని వసూలు చేయాలనే దానిపై రేటును నిర్ణయించనుంది. దీనికి సంబంధించి వడ్డీ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వడ్డీ వసూలు చేయకుండా రైతులకు ఉపశమనం కలిగించేలా నిర్దిష్ట మార్గదర్శకాలను రూపొందించేందుకు కసరత్తు జరుగుతోంది. ఇందుకు గాను గతంలో రూపొందించిన మనీ లెండర్స్ యాక్ట్‌ను పగడ్బందీగా అమలు చేయడంపై దృష్టి సారించింది. ప్రస్తుతం జాతీయ, గ్రామీణ బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు పంట రుణాలకు వసూలు చేస్తుననవడ్డీ రేటు గరిష్టంగా 1.5 శాతం నుండి 2 శాతం కన్నా ఎక్కువకూడదనే ప్రాథమిక నిర్ణయం తీసుకోనుంది.

21-8P g7exHMNWJQE.qxd:21-8P g7exHMNWJQE.qxd 01/01/01 9:05 AM Page 1



# మ్యాన్‌హోళ్లు తెరవద్దు

## అత్యవసర పరిస్థితుల్లో 155313కి ఫోన్ చేయండి

### అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి: జలమండలి ఎండి అశోక్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరాన్ని మంగళవారం తెల్లవారుజాము నుంచి వర్షం ముచ్చెత్తుతన్న నేపథ్యంలో జల మండలి అధికారులు అప్రమత్తం అయ్యారు. జలమండలి ఎండి అశోక్‌రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ అధికారులంతా తాగునీటి సరఫరా, మురుగునీటి సరఫరాపై దృష్టిసారించాలన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పర్యటన చేయాలన్నారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం, ఎస్పీటి టీమ్స్ సహాయ చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాలలో నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలన్నారు. లీకైన ప్రాంతాలలో క్లోరిన్ బిళ్లలను పంపిణీ చేయాలన్నారు. కులషిత నీరు సరఫరా అయ్యే ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.

పని జరిగే ప్రాంతాలలో తప్పనిసరిగా బారీ కేడ్లు ఏర్పాటు చేయాలన్నారు.

వాటర్ లాగింగ్ పాయింట్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సివరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించి మురుగు పొంగుకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మ్యాన్ హోల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లో తెరవవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే జలమండలి కాల్‌సెంటర్ నెంబరు 155313కి ఫోన్ చేయాలన్నారు. జలమండలి అధికారులు, జిహెచ్ఎంసితో పాటు పోలీసుశాఖతో సమన్వయం చేసుకుంటూ సేవలను అందించాలన్నారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో జలమండలి ఉద్యోగులు, సిబ్బందికి సెలవులు రద్దు చేశారు.

# హైడ్రా ఆలోచన బాగున్నా సాధ్యంకాని ఆచరణ

## బిజెపి ఎమ్మెల్యే కాటపల్లి వెంకటరమణారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** హైడ్రా ఆలోచన బాగున్న ఆచరణలో అది సాధ్య కావడం లేదని బిజెపి ఎమ్మెల్యే కాటపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. హైడ్రా వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. చెరువులు, బఫర్ జోన్లు, శిఖం భూములంటూ ఏ ప్రాతిపదికన ఇళ్లు కూలుస్తున్నారని ప్రశ్నించారు. బాధ్యుతలైన అధికారులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌లు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వెల్లడించాలన్నారు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులను వదిలేసి, సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఇష్టారీతిన డాక్యుమెంట్లు సృష్టించిన రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు ఉండవా? ప్రభుత్వాలు మారుతున్న, ప్రజలు తలరాతలు మారడం లేదన్నారు. హైడ్రా కొత్తగా సాధించింది ఏమిటన్నారు సామన్యుల బతకులు కూల్చడం తప్ప ఏమీ లేదన్నారు. హైడ్రాపై మరో తెలంగాణ ఉద్యమం మొదలు పెడతామన్నారు.

భూమి కొనుగోలు చేసినప్పుడు చాలా మందికి అది ఏ పరిధిలోనిది అనేది తెలియదన్నారు. హెచ్‌ఎండిఏ పరిధిలో భూమి ఉందా? అనుమతులు ఉన్నాయా? లోన్ వస్తుందా? అనేది మాత్రమే ప్రజలు చూస్తారన్నారు. రియల్టర్లకు అనుమతులు ఎవరిచ్చారు? లేఔట్ వేసేందుకు పర్మిషన్లు ఇచ్చిందెవరు? ప్రభుత్వ అనుమతులతోనే ప్రజలు గతంలో భూములు, ప్లాట్లు కొన్నారన్నారు.

బఫర్ జోన్లు, చెరువులు, శిఖం భూములని తెలియకుండా, ప్రభుత్వ అనుమతులు లేకుండానే రియల్టర్ల చేతుల్లోకి వెళ్లాయా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వానికి తెలియకుండా ఎఫ్‌టిఎల్ ప్రకారం డాక్యుమెంటు ఎలా తయారు అయ్యాయని ప్రశ్నించారు. అనుమతి లేకుండానే లేఔట్లు ఎలా అయ్యాయి. ఇళ్ల నిర్మాణంతో పాటు ప్లాట్లు ఎలా అమ్ముడయ్యాయన్నారు. దానికి బాధ్యులు ఎవరు? అనుమతి ఇచ్చిన జిహెచ్ఎంసి తప్పా? కమిషనర్లది తప్పా? అని ప్రశ్నించారు. బఫర్ జోన్లు, చెరువులు, శిఖం భూముల అని తెలిసి కూడా అనుమలు ఎలా అంటూ ప్రశ్నించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మోత్కుపల్లి నర్సింహులు

## సిఎం రేవంత్‌రెడ్డి దేశ చరిత్రలో నిలిచిపోతారు : మాజీమంత్రి మోత్కుపల్లి

**సంజీవరెడ్డినగర్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి దేశచరిత్రలో చరిత్రకారులుగా నిలిచిపోతారని మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. మంగళ వారం మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు అమీర్‌పేట్‌లోని ఆయన కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే మాదిగలకు మాత్రం 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు ద్వారా స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఎబిసిడి వర్గీకరణను అమలుచేస్తే రేవంత్‌రెడ్డికి కార్యకర్తగా పనిచేస్తానని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ దేశంలోని ఏ ముఖ్యమంత్రి స్పందించక ముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ ఎబిసిడి వర్గీకరణ చేస్తామని అవసరమైతే గ్రూప్ 1, గ్రూప్ 2, ప్రతీ ఉద్యోగ నియామకాల్లో కూడా ఆర్డినెన్సు తెస్తానని చెప్పిన విషయానికి తెలంగాణ మాదిగల పక్షాన రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సమావేశంలో పిసిసి రాష్ట్ర నాయకులు సగరపు ప్రసాద్, మాదిగ, శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ మాదిగ, కాంగ్రెస్ నాయకులు కెవిఎల్ఎన్ రావులు పాల్గొన్నారు.

## సిఎం కుర్చీపై పొంగులేటి కన్ను

### ఢిల్లీ లెవల్‌లో లాబీయింగ్: బిజెఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కుర్చీపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కన్నుపడిందని బిజెఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో పాటు కొంత మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, కాంగ్రెస్ పార్టీని బ్లాక్ మెయిన్ చేస్తున్నాడని ఆరోపించారు. కర్ణాటకలో డిప్యూటీ సిఎం డికె శివకుమార్ మాదిరిగా తెలంగాణలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరిస్తున్నాడని అన్నారు. ఢిల్లీ లెవల్‌లో లాబీయింగ్ చేసి కాంట్రాక్టు తెచ్చుకుంటున్నాడని మండిపడ్డారు. రాష్ట్ర మంత్రులకు పరిపాలన కంటే సిఎం కుర్చీమీదనే వ్యామోహం ఎక్కువగా ఉందన్నారు రాఘవ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి వేలాది కోట్ల కాంట్రాక్టులు ఇస్తునా్రన్నారు. దీని వల్ల రాష్ట్ర అధికారులు మంత్రి పొంగులేటికి లొంగిపోయే ప్రమాదం ఉందన్నారు. ఆయనకు ఎక్కువ కాంట్రాక్టులు ఇవ్వడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ కాంట్రాక్టులపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## నగరంలో ర్యాష్ డ్రైవింగ్.. విద్యార్థి మృతి



నిఖిల్‌కుమార్ (ఫైల్)

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 20, ప్రభాతవార్త:** వేగంగా వచ్చిన ఓ కారు ద్విచక్ర వాహనంపై వస్తున్న బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం చిక్కడపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి స్థానిక ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌లోని పాట్నా నగరానికి చెందిన శివశంకర్ కుమార్ కుమారుడు నిఖిల్(21). కొంతకాలంగా రామ్‌నగర్‌లో ఉంటూ పయోనీర్ హోటల్ మేనేజ్‌మెంట్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. మంగళ వారం మధ్యాహ్నం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ సమీపంలోని రామ్‌నగర్ చౌరస్తా నుంచి విఎస్టీ వైపు వెడుతుండగా ఎదురుగా అతివేగంగా వచ్చిన స్విఫ్ట్ డిజైర్ కారు నెంబరు టిఎస్-15యుఇ-8011 ద్విచక్రవాహనంపై వస్తున్న నిఖిల్‌కుమార్‌ను ఢీకొట్టడంతో అతడి తలకు బలమైన గాయం కావడంతో అతడు అక్కడికక్కడే మరణించాడు. సంఘటనాస్థలానికి చిక్కడపల్లి సిఐ ఏరుకొండ సీతయ్య, ఎస్ఐలు నాగరాజు, శిశుపాల్‌రెడ్డి సందర్శించి దర్యాప్తు చేపట్టారు.

## 24 వరకు లాసెట్ కౌన్సెలింగ్ దరఖాస్తుకు అవకాశం

### 27, 28 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం.. 31న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్, పీజీ లాసెట్-2024 కౌన్సెలింగ్ తేదిల్లో మార్పులు చేశారు. లాసెట్, పీజీ లాసెట్-2024 కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేశారు. గతంలో ప్రకటించినట్టుగా అభ్యర్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి 20 తేదికి బదులుగా 24 వరకు అవకాశం కల్పించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(బీసీఐ) కాలేజీలకి అనుమతి ఇవ్వడంలో ఆలస్యం కావడంతో కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో మార్పులు చేసినట్టు రమేష్ బాబు తెలిపారు. జులై 24న కౌన్సెలింగ్‌కి సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. ఈ నెల 5 నుంచి 20 విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేయడానికి మొదట అవకాశం కల్పించారు. ఇప్పుడు దానిని కాస్త 24 వరకు పొడిగించారు. దరఖాస్తు సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను కూడా చేపట్టనున్నారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను ఈ నెల 25న ప్రకటిస్తారు. అర్హులైన వారికి ఈ నెల 27, 28 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 29న ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపును ఈ నెల 31న చేపడతారు. సీటు పొందిన వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ట్యూషన్ ఫీజు చెల్లించి సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు ఆయా కాలేజీల్లో చేరాలని సూచించారు.

8190 సీట్లు అందుబాటులో.. గత ఏడాది రాష్ట్రంలో 30 కాలేజీలకు అనుమతి ఉంది. వాటిలో 3 సంవత్సరాల లా కోర్సు కాలేజీలు 25 ఉంటే వాటిలో 4910 సీట్లు అందుబాటులో ఉన్నాయి. 5 సంవత్సరాల లా కోర్సుకు సంబంధించి 22 కాలేజీలు అందుబాటులో ఉండగా.. వాటిలో 2280 సీట్లున్నాయి. ఇక పీజీ కోర్సుకు సంబంధించి 19 కాలేజీలు అందుబాటులో ఉంటే.. వాటిలో 990 సీట్లు ఉన్నాయి.

# మరోసారి ఉద్రిక్తంగా మారిన సిద్దిపేట

## భారీగా పోలీసు బలగాల మోహరింపు

## ఇటు కాంగ్రెస్ రుణమాఫీ అభినందన సభ..

## అటు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో బిఆర్ఎస్ గ్రామస్థాయి పర్యటనపై కార్యాచరణ



సిద్దిపేటలో భారీగా మోహరించిన పోలీలు బలగాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతిథి:** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఇటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు రైతు రుణమాఫీ అభినందన సభ, ర్యాలీ అటు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు రుణ మాఫీ కానీ గ్రామస్థాయిలో పర్యటనపై కార్యాచరణ సమావేశం నిర్వహించడంతో బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే, మాజీ కార్పోరేషన్ చైర్మన్లతో పాటు పార్టీ నాయకులు, శ్రేణులు పెద్దయెత్తున్న తరలివచ్చారు. దీంతో ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు భారీగా పోలీసు బలగాలను మోహరించారు. దీంతో సిద్దిపేటలో మరో సారి ఉద్రిక్తంగా మారింది. ఇటీవల ప్లెక్సీల చించివేతలో జరిగిన గొడవను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బలగాలను మోహ రించారు. బిజెఆర్ చౌరస్తా, ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంతో పాటు కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన రైతు రుణమాఫీ అభినం దన సభ పాత బస్టాండు వద్ద మంగళ వారం పోలీసు బలగాలను భారీగా మోహరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన ర్యాలీ బిజెఆర్ చౌరస్తా నుంచి హైదరాబాద్ రోడ్డు మీదుగా పాత బస్టాండు వరకు పోలీసులు అనుమ తించారు. తీరా అదే దారిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఉండడంతో పోలీసులు ర్యాలీని దారి మళ్లించారు. పొన్నాల రాజీవ్ రహదారిలో గల రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అక్కడి నుంచి బయలు దేరి పట్టణంలోని ప్రధాన వీధులగుండా సాగుతూ పాత బస్టాండు అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుంది. అనంతరం మైనంపల్లి హన్మంత రావుతోపాటు మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దరిపల్లి చంద్రం, నరకుల్ల శివప్ప, అంజ నేయులు గౌడ్, ఆవుల రాజిరెడ్డి, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, సొప్పదండి చంద్రశేఖర్, దేవులపల్లి యాదగిరి.సాకి అనంద్ తదతరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి మాటతీరును మార్చుకోవాలి

## ప్రైవేట్ టీచర్లపై చేసిన వ్యాఖ్యలను సరిదిద్దుకోవాలి

### మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్




మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వ్యవహారశైలి, మాటతీరు చలోక్తులు కొంతమందిని గాయపరుస్తున్నాయని, అది ఆయనకే మంచిది కాదని.. ప్రైవేట్ టీచర్లపై సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్య లను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేం దర్ అన్నారు. మంగళ వారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ టీచర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ షబ్బీర్‌అలీ ఆధ్వర్యంలో 'తెలంగాణ విద్యాభివృద్ధి-ప్రైవేట్ ఉపాధ్యాయుల పాత్రపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ఈటల రాజేందర్‌తో పాటు, బిఆర్ఎస్ నేత మాజీ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై ప్రసంగించారు. సిఎం హోదాలో ఉన్న వ్యక్తి ఏదైనా మాట్లాడితే ఆచితూచి మాట్లాడాలన్నారు. ఇంటర్‌పాసైనవారు డిగ్రీ ఫెయిలైనవారు ప్రైవేట్ పాఠశాల్లో బోధిస్తున్నారని, ప్రభుత్వ ఉపాధ్యాయుల అర్హతలో ప్రైవేట్ ఉపాధ్యాయులకు సగం కూడా అర్హత లేదంటూ చేసిన వ్యాఖ్యలు ప్రైవేట్ టీచర్లను మనోవేదనకు గురిచేస్తున్నా యన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి వారిపై చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా కల్పించాలి : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

ప్రైవేట్ విద్యాసంస్థల్లోని టీచర్లు, అధ్యాపకులుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమాతోపాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో 25 శాతం వెయిటేజీ కల్పించేలా ప్రభుత్వం చట్టం తీసుకు రావాలని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ విద్యా సంస్థల్లో 3,50,000 మంది టీచర్లు, అధ్యా పకులు పనిచేస్తున్నారని కానీ ప్రభుత్వం ప్రతి యేటా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సంద ర్భంగా అధికారికంగా ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రైవేట్ టీచర్లకు దక్కడం లేదన్నారు.

# రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కూల్చివేస్తామనడం సంఘ విద్రోహమే

## టి-జెఎసి, 17 దళిత, విద్యార్థి సంఘాలు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 20, ప్రభాతవార్త:** పదేళ్లలో రాష్ట్రంలో ఎంతో నిరంకుశపాలన కొన సాగిందని, దాని నుంచి స్వేచ్ఛా వాతావరణంలోకి ప్రజలు అడుగుపెట్టిన తరుణంలో కొంతమంది బిఆర్ఎస్ నాయకులు అవాకులు, చవాకుల పేలడం సమంజసం కాదని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి (టి-జెఎసి), 17 దళిత, విద్యార్థి సంఘాలు విమర్శించాయి. దేశంలో మొట్టమొదటి సారిగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసింది మాజీప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ అని, ఇది జగమెరిగిన సత్యమని రాష్ట్ర సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ తాము అధికారంలోకి వస్తే కూల్చివేస్తామని బిఆర్ఎస్ నాయకులు ప్రకటించడం సంఘ విద్రోహులు వాడే పదాలన్నారు. జెఎసి ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, ఎరుకల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీరాం శివకుమార్ తదితరులు సంయుక్తంగా మంగళవారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. గత ప్రభుత్వానికి వత్తాసు పలికిన తెలంగాణ మేధావులు, కవులు, కళాకారులలో కొందరు సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ తల్లి మీద అంత ప్రేమ ఉంటే గత పాలకులకు సచివాలయం ఎదుటగాని, అసెంబ్లీ ప్రాంగణంలోగాని విగ్రహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని వారు ప్రశ్నించారు. ప్రాజెక్టుల విషయంలోగాని, నాణ్యతలేని కలెక్టర్ భవనాల నిర్మాణాల్లోగాని, విద్యా, ఉద్యోగ సమస్యలపై చూపిన నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపడంలో నాడు ఆ మేధావుల గొంతుకులు మూగ బోయాయని వారన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని, రైతులకు రుణమాఫీ చేసిన పార్టీని విమర్శించడం, ఒక మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడంలో ఆక్షేపణ చేస్తున్న మీరు మనో విశ్లేషణ చేసుకోవాలని వారు సూచించారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపి డికె అరుణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి డికె అరుణ

**కొడంగల్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని, రైతు రుణమాఫీ ఓ నంబర్ గేమ్ అంటూ కాంగ్రెస్ రైతులను మరోసారి మోసం చేసిందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబుబ్‌నగర్ ఎంపి డికె అరుణ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించిన అమె కొడంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వరంగల్ డిక్లరేషన్ అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని విమర్శిం చారు. రుణమాఫీ లెక్కలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ హోదా ఆరోపణల ముసుగులో కాంగ్రెస్ పాలమూరును నిర్వీర ్యం చేయాలని చూస్తున్నదన్నారు. ఎన్నికల హామీ ప్రకారం కూడా రైతులకు రుణమాఫీ అందలేదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాల్లో ప్రధానంగా నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500, ఆసరా పింఛన్‌లు రూ.4000, రైతు భరోసా రూ.15000, డిగ్రీ విద్యార్ధినిలకు స్కూటీలు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాల జాబ్ క్యాలెండర్‌తో ఎప్పటిలోగా భర్తీ చేస్తారో సీఎం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వంపై వ్యతిరేకత తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టికి మళ్లించేందుకే బీజేపీలో బీఆర్ఎస్ విలీనమంటూ కొత్త నాటకానికి సిఎం రేవంత్ తెరలేపారని చెప్పారు. పాలమూరు జిల్లాలో వలసల నివారణతో సస్యశామలం చేయాలనే సంకల్పంతో విశ్రాంత ఇంజినీర్‌లు రూపొందించిన పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని మాజీ సీఎం కేసీఆర్ మార్చి శ్రీశైలం బ్యాక్‌వాటర్ ద్వారా సాగు నీరు రావడం అసాధ్యమని, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి జూరాల బ్యాక్ వాటర్ ద్వారా పథకాన్ని రీడిజైన్ చేసి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 7 నియోజకవర్గాలకు లక్ష ఎకరాలు చొప్పున సాగునీరు అందించే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహక రిస్తుందని గ్రామపంచాయతీలకు కేంద్రం అందిస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర అసరాలకు వినియోగించకుండా గ్రామాల అభివృద్ధికి వినియోగిస్తే గ్రామాలు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు.

## బిజెపి యువమోర్చా అధికార ప్రతినిధులు, కో ఆర్డినేటర్ల నియామకం

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** బిజెపి యువమోర్చా జాతీయ అధ్యక్షులు అధికార ప్రతినిధులు, కో ఆర్డి నేటర్లను నియమించారు. రాష్ట్ర అధికార ప్రతినిధులు, రాష్ట్ర సెల్ కో ఆర్డినేటర్లు, జిల్లాల వారీగా స్టేట్ కో ఆర్డినేటర్లను నియమిస్తున్న బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సెవెల్ల మహేందర్ ప్రకటించారు. యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధులుగా వై.సుచిత్, దయార్, అరవింద్‌రెడ్డి, శరత్‌గౌడ్‌లను నియమించడగా, రాష్ట్రసెల్ కోఆర్డినేటర్లుగా కార్తిక్‌గౌడ్, విజయ్‌కుమార్, మహేందర్, తిరుమలేష్, రామ కృష్ణ, గోపిచంద్‌లు నియామకం అయ్యారు.

## ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వెంకటస్వామి

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా వెంకటస్వామి బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం గాంధీభవన్‌లో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ సమక్షంలో బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు.

## మాజీమంత్రి కెటిఆర్‌వి పిచ్చి ప్రేలాపనలు

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి





**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** మాజీమంత్రి కెటిఆర్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి మండి పడ్డారు. మంగళవారం గాంధీభవన్ లో మీడియాతో మాట్లా డారు . రాజకీ యాలు మాకు, మీకు అవసరమే కానీ ఏం మాట్లాడాలో, ఎలాంటి విషయాలు మాట్లాడో తోయడం లేదన్నారు. కెటిఆర్ ఎక్కడైనా పొలిటికల్ కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ తీసుకోవాలన్నారు. రాజీవ్‌గాంధీ దేశ ప్రజల కోసం బలిదానం అయ్యారన్నారు. మిలిటెంట్లు కాల్చి చంపింది నిజమే కదా అంటూ ప్రశ్నిం చారు. కెసిఆర్ కెటిఆర్‌కి కొంత ట్రైనింగ్ ఇప్పించండి అన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహం సచివాలయం ముందు తీసేస్తాం అంటడా? అన్నారు. ప్రజలు మాకు ఐదేళ్ల అధికారం ఇచ్చారు. రాజీవ్‌గాంధీ 18 సంవత్సరాలు నిండి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారన్నారు. కెటిఆర్ అమెరికాలో ఐటి ఉద్యోగం చేసిన అంటున్నాడు, కానీ ఐటి ఘనత రాజీవ్‌గాంధీదే అన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహం కూలగొడతామంటే చూస్తూ ఊరుకుంటామా? అంటూ ప్రశ్నించారు. రాజీవ్‌గాంధీలాంటి గొప్ప నాయకుడి గురించి బిఆర్ఎస్ నేతలు చులకనగా మాట్లాడుతున్నారన్నారు. బిఆర్ఎస్ పది సంవత్సరాలు నరకం చూపించిందని అందుకే ప్రజలకు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారన్నారు. మేము సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి గులాంగిరి చేస్తాం నిజమే తప్పేంటి? అంటూ ప్రశ్నించారు.

## ఎడ్‌సెట్-2024 కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో స్వల్పమార్పులు

### 23 వరకు దరఖాస్తులకు అవకాశం

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2024 కౌన్సెలింగ్ షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేశారు. ఈ నెల 23 వరకు దరఖాస్తులను అపల్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జులు 31న నోటిఫికేషన్‌ను జారీ చేయగా.. అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవడానికి ఆగస్టు 8 నుంచి 20 వరకు మొదట అవకాశం కల్పించారు. విద్యార్థుల విజ్ఞప్తుల మేరకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 23 వరకు అవకాశం కల్పించినట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు సమయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి జాబితాను 23న ప్రకటిస్తారు. ఈ నెల 24 నుంచి 26 తేదిల్లో వెబ్ ఆప్షన్లకి అవకాశం కల్పించారు. 27న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. మొదటి విడత సీట్ల కేటాయింపు ఈ నెల 30న చేపట్టనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 4 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ఆగస్టు 31 నుంచి క్లాసులను ప్రారంభించనున్నట్టు తెలిపారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్, గొడుగు శ్రీనివాస్, రంజిత్,మహేష్ తదితరులు

## రాష్ట్రవ్యాప్తంగా హైడ్రాను విస్తరించి చెరువులు, ప్రభుత్వ భూములు రక్షించాలి

### తెలంగాణ ముదిరాజ్ మహాసంఘం

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో అక్రమార్కుల ఆటకట్టిస్తున్న హైడ్రాను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేసి గ్రామాల్లోని చెరువులు, ప్రభుత్వ భూములను కాపాడాలని తెలంగాణ ముదిరాజ్ మహాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ అన్నారు. ఈమేరకు మంగళ వారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి కబ్జాలకు గురువుతున్న సహజవనరులకు కాపాడేందుకు హైదరబాద్ నగర చరిత్రలోనే మొదటి సారిగా హైడ్రా అనే సంస్థను ఏర్పాటు చేయడం హర్షణీయమని దానికి నిజా యితీ కలిగిన అధికారి ఎ.వి.రంగనాథ్ నియమించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ హైడ్రా ద్వారా చెరువులు, కుంటలు పునరుద్ధరించబడటం వల్ల నగరవాసులతోపాటు మత్స కారులు సైతం చాలా ఆనందంగా ఉన్నాన్నారు. అయితే ఈ సంస్థను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేస్తే రాష్ట్రంలోని 40వేల చెరువులకు పునర్జీవం పోసిన వారవు తారన్నారు. అలాగే చెరువులను కబ్జాచేసిన వారిపై హైడ్రా ఆధ్వర్యంలో పిడియాక్ట్ పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు రంజిత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

21-8pg10.qxd:21-8pg10.qxd 01/01/01 7:52 AM Page 1





## ఎటిపి 250 టోర్నీలో సుమిత్ ఔట్

**ఢిల్లీ:** అసోసియేన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-250 టోర్నీలో భారత్ టాప్ ర్యాంకు టెన్నిస్ ప్లేయర్ సుమిత్ నాగల్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని నార్త్ కరోలినా వేదికగా జరుగుతున్న విన్స్‌టన్ సేలం ఎటిపి టోర్నీలో నాగల్ తడబడ్డాడు. పురుషుల సింగిల్స్ మొదటి రౌండ్‌లో నాగల్ 4-6, 2-6తో క్రొయేషియాకు చెందిన బోర్న కోరిచ్ చేతిలో పరాభవం పాలయ్యాడు. గంటా పది నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో తొలి సెట్‌లో కాస్త ప్రతిఘటించిన నాగల్ రెండో సెట్‌లో మాత్రం చేతులెత్తేశాడు




## ఇండియన్ బాక్సింగ్ లీగ్‌కు డబ్ల్యుబిసి ఆమోదం

**ఢిల్లీ:** ఇండియన్ ప్రొఫెషనల్ బాక్సింగ్ లీగ్ (ఐపిబిఎల్) మరియు 12 ఆర్ ఫాంటసీ బాక్సింగ్ యాప్‌కు వరల్డ్ బాక్సింగ్ కౌన్సిల్ (డబ్ల్యుబిసి) అధికారిక ఆమోదం లభించింది. ఇండియన్ ప్రొఫెషనల్ బాక్సింగ్ లీగ్ భారత్‌లో డబ్ల్యుబిసి గుర్తింపు పొందిన ఏకైక ప్రొఫెషనల్ బాక్సింగ్ లీగ్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఫలితంగా ఐపిబిఎల్ ద్వారా ఔత్సాహిక భారతీయ బాక్సర్‌లకు విశ్వవ్యాప్త గుర్తింపు దక్కే అవకాశం కలిగింది.

ఈ డీల్‌ను ఐపిబిఎల్ సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తుందని లీగ్ అడ్వైజర్ దగ్గుబాటి రానా అన్నాడు. భారత్‌లో బాక్సింగ్‌ను ప్రముఖ కీడగా మార్చేందుకు ఐపిబిఎల్ బృందంతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నానని తెలిపాడు. ఇండియన్ బాక్సింగ్ కౌన్సిల్ (ఐబిసి) వరల్డ్ బాక్సింగ్ కౌన్సిల్‌తో కలిసి చాలా కాలంగా భారత్‌లో బాక్సింగ్ ఎదుగుదలకు పనిచేస్తుందని ఐపిబిఎలన సహ వ్యవస్థాపకుడు ప్రశాంత్ సింగ్ అన్నాడు. ఐబిసి రెండు వేల మంది క్రియాశీల బాక్సర్‌లకు మద్దతు ఇస్తుందని తెలిపాడు.

# ఐదుగురు ప్లేయర్లు ఔట్

## ఇంగ్లండ్ ఓటమిలో వీరే కీలకం
## బంగ్లా టెస్టు సిరీస్‌కు మాత్రం దూరం
## టీమిండియాలో భారీ ఛేంజ్

**ఢిల్లీ:** వచ్చేనెల నుండి బంగ్లాదేశ్, టీమిండియాకు మధ్య సిరీస్ ప్రారంభం కానున్నాయి. చెన్నై వేదికగా సెప్టెం బరు 19 నుండి భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 2-టెస్టుల సిరీస్‌ను నిర్వహించనున్నారు. ఇటు వంటి పరిస్థితుల్లో సిరీస్ దృష్ట్యా ఇంకా టీమిండియా ఆటగాళ్ల పేర్లను ఇంకా అధికారికంగా ప్రకటించ లేదు. బంగ్లాదేశ్‌తో తలపడే టీమిండియా జట్టు కూర్పుకు ముందు ప్రస్తుతం ఉన్న టీమ్ సభ్యుల్లో భారీ స్థాయి లో మార్పులు చేయాలని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు చెందినసెలక్టర్లు నిర్ణయించుకున్నారు.

బంగ్లా దేశ్ టెస్ట్ సిరీస్‌లో పాల్గొనే టీమిండియాలో ఎవరిని ఉంచాలి, ఎవరనిని తొలగించాలనే దానిపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఇటీ వల జరిగిన 5-టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్‌ను ఓడించడంలో టీమిండియాలో కీలకంగా వ్యవహ రించిన 5గురు ప్లేయర్లను బంగ్లాదేశ్‌తో తలపడే భార త్ జట్టు నుండి తొలగించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అటువంటి తొలగించే జాబితాలో సర్ప రాజ్ ఖాన్‌ను చేర్చినట్లు తెలుస్తోంది. దేశ వాళ్లీ క్రికెట్ లో సూపర్ ప్రదర్శన, సుదర్ఘ నిరీక్షణ తర్వాత, ఇం గ్లండ్‌తో జరిగిన భారత్‌టెస్టు జట్టులో చేరిన సర్ఫరాజ్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. 3 మ్యాచ్‌లలో 5 ఇన్నింగ్స్‌లలో



200 పరుగులు, 3 అర్థ సెంచరీలు చేశాడు. ఈ కాలంలో సర్ఫరాజ్ సగటు 50గా ఉంది.. అయితే ఇంత అద్భుత ప్రదర్శన చేసినప్పటికీ బాంగ్లాదేశ్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో అతడిని భర్తీ చేయడం కష్టం. అలాగే ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కోసం అద్భుతమైన ఇన్నింగ్‌లు ఆడిన తర్వాత రజత్ పాటిదార్‌ను ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు జట్టులో చేర్చారు. అయితే ఇప్పుడు బాంగ్లాదేశ్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌కు భారత్ జట్టు నుండి రజత్ పాటిదార్‌కు ఉద్వాసన పలికే చాన్స్ ఉంది. అలాగే ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో రిషబ్ పంత్ స్థానంలో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ కెఎస్ భరత్‌ని జట్టులోకి తీసుకున్నారు. అయితే ఈ మ్యాచ్‌లో మంచి ప్రదర్శన చేసినా బ్యాటింగ్‌లో ఎలాంటి ప్రత్యేక మార్కును వదలక పోవడంతో పాటు, రిషబ్ పంత్ పునరాగమనంతో బాంగ్లా టెస్టు సిరీస్‌కు భారత్ టీమ్‌లో భరద్‌ను ఎంపిక చేయడం అంత సులభం కాదు. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో తన అద్భుతమైన బ్యాటింగ్ తర్వాత వెలుగులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్ ఇంగ్లాండ్‌తో జరిగిన చివరి టెస్టు సిరీస్‌లో ఆడిన ఏకైక మ్యాచ్‌లో 65 పరుగులు చేశాడు. అయితే టీమిండియాలోకి కీలక ఆటగాళ్లు తిరిగి వచ్చిన నేపథ్యంలో దేవదత్ ఎంపిక చాలా కష్టమే అవుతుంది.

కాగా ఇంగ్లాండ్‌తో జరిగిన అరంగేట్రం మ్యాచ్‌లో మూడు అద్భుత వికెట్లు తీసిన భారత్ యువ బౌలర్ ఆకాశ్‌దీప్‌కు బంగ్లాదేశ్‌తో జరిగే టెస్టు సిరీస్‌లో భారత్ స్క్వాడ్‌లోకి తిరికి రావడం చాలా కష్టం. వాస్తవానికి ఇంగ్లాండ్‌ప అద్భుత ప్రదర్శన చేసిన ఆకాశ్‌ను బంగ్లా సిరీస్ సమయానికి సీనియర్ బౌలర్లు పురాగమనం కారణంగా భారత్ జట్టు నుండి తొలగించేందుకు రంగం కూడా సిద్ధమైంది.

## ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ శుభారంభం
### భూటాన్‌ను ఓడించి భారత్‌ను గెలిపించిన మునీరుల్




**ఢిల్లీ:** అండర్-20 ఛాంపియన్‌షిప్‌లో భారత్ శుభారంభం చేసింది. దక్షిణాసియా ఫుట్‌బాల్ సమాఖ్య (శాప్) అండర్-20 ఛాంపియన్‌షిప్‌లో గ్రూప్ బిలో భాగంగా నేపల్‌లోని లలిత్‌పూర్‌లో జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో భారత్ 1-0 గోల్ తేడాతో భూటాన్‌ను ఓడించింది. భారత్ తరపున మునీరుల్ మౌలా 37వ నిముషంలో ఏకైక గోల్ సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తొలి అర్ధభాగంలోనే గోల్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లిన భారత్ చివరి వరకూ దాన్ని కాపాడుకుంది. అయితే ఒత్తిడికి గురైన భూటాన్ ఆటగాళ్లు పదే పదే భారత్ ప్లేయర్లతో వాగ్వాదానికి దిగారు. దీన్ని తిప్పికొట్టే ప్రయత్నంలో భారత్ ఆటగాళ్లు ధీటుగా బదులిచ్చారు. ఈ నేపథ్యంలో ఇద్దరు భారత్ ఆటగాళ్లు, ఓ భూటాన్ ప్లేయర్‌కి రిఫరీ రెడ్ కార్డు చూపి మైదానం నుండి బయటకు పంపించివేశాడు.

ఫలితంగా ఆట 67వ నిముషం తర్వాత బారత్ కేవలం 9 మంది ప్లేయర్లతోనే ఆదిక్యాన్ని కాపాడుకుంటూ రావడం విశేషం. ఇక ఈ నెల 23వ తేదీన జరిగే రెండో లీగ్ మ్యాచ్‌లో మాల్దీవులతో భారత్ ఆడనుంది. ఇక గ్రూప్ ఎ లో బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక జట్లు ఉన్నాయి.


## ఒకే ఓవర్‌లో 39 పరుగులు
### అంతర్జాతీయ టి 20ల్లో సరికొత్త వరల్డ్ రికార్డు

**ఢిల్లీ:** అంతర్జాతీయ టీ 20ల్లో సరికొత్త ప్రపంచ రికార్డు నమోదైంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) పురుషుల టీ 20 ప్రపంచ కప్ సబ్ రీజినల్ ఈస్ట్ ఆసియా-పసిఫిక్ క్వాలిఫైయిర్-ఏ పోటీల్లో భాగంగా సమోవా దేశంతో జరిగిన మ్యాచ్‌లో వనాటు దేశ సీమర్ నలిన్ నిపికో ఈ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో నలిన్ నిపికో ఒకే ఓవర్‌లో 39 పరుగులు సమర్పించుకున్నాడు. నిపికో బౌలింగ్‌లో సమోవా దేశ బ్యాటర్ డేరియన్ విస్సర్ 6 బంతుల్లో 6 సిక్సర్లు కొట్టాడు. నిపికో మూడు నో బాల్స్ వేశాడు. ఫలితంగా ఓ ఓవర్‌లో 39 పరుగులు వచ్చాయి. అంతర్జాతీయ టీ 20ల్లో ఇది సరికొత్త ప్రపంచ రికార్డుగా లిచంచబడింది. 2007 ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పురుష టీ 20 ప్రపంచ కప్‌లో ఇంగ్లండ్ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్, 2021లో శ్రీలంక బౌలర్ ధనంజయ, 2024 ఐసీసీ మెన్స్ ప్రీమియర్ కప్ టీ 20 టోర్నీలో ఖతార్ బౌలర్ కమ్రాన్ ఖాన్ ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు కొట్టి 36 పరుగులు సమర్పించుకున్నారు. బ్రడ్ బౌలింగ్‌లో యువరాజ్ సింగ్, ధనంజయ బౌలింగ్‌లో కీరన్ పోలార్డ్, కమ్రాన్ ఖాన్ బౌలింగ్‌లో దీపేంద్ర సింగ్ ఎయిర్ ఒకే ఓవర్‌లో 6 సిక్సర్ల ఘనత సాధించాడు. ఇక నిపికో బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో 6 సిక్సర్లు కొట్టిన డేరియన్ విస్సర్ ఇన్నింగ్స్ మొత్తంలో ఏకంగా 14 సిక్సర్లు బాదాడు. ఈ మ్యాచ్‌లో 62 బంతుల్లో 132 పరుగులు చేసిన విస్సర్ సమోవా దేశం తరపున శతకం సాధించిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు.



## వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణానికి చేరువలో భారత్ రెజ్లర్ దహియా

**ఢిల్లీ:** అండర్-17 వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ యంగ్ రెజ్లర్ రోనక్ దహియా స్వర్ణపతకానికి చేరువయ్యాడు. జోర్డాన్ లోని



అమన్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో మన దేశం నుండి పోటీ పడుతున్న ఏకైక గ్రీకో రోమన్ రెజ్లర్ అయిన రోనక్ 10 కేజీల విభాగంలో సెమీ ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. క్వార్టర్ ఫైనల్లో అతను టెక్నికల్ సుపీరియారిటీ డానిల్ మస్లాకోను చిత్తు చేశాడు. అంతకు ముందు 8-1తో అర్జున్ మన్వేలియాను ఓడించాడు. సెమీస్‌లో దహియా హంగేరికి చెందిన జోల్టన్ జకోతో పోటీ పడనున్నాడు.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా ఐటి, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తరలో వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు,ప్రపంచ మార్కెట్లతో పాటు మన మార్కెట్లు రాణించడానికి కారణమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 80,722.54 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో80,942.96 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరిన సూచీ చివరికి 378.18 పాయింట్లు పెరిగి 80,802.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 126.20 పాయింట్లు పెరిగి 24,698.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.80గా ఉంది.




సెన్సెక్‌నస 30 సూచీలో బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 77.67 డాలర్లు వద్ద కొనసాగింది.

## ఇన్ఫోసిస్ కీలక ప్రకటన..

**ముంబై, ఆగస్టు 20:** గత కొంత కాలంగా నిరుద్యోగులు కఠిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. రెండో అతిపెద్ద దేశీయ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ కీలక ప్రకటన చేసింది. ఫ్రెషర్ల నియామకానికి సంబంధించి కొత్త ప్రోగ్రాం రూపొందిస్తున్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా హైర్ చేసుకునే సిబ్బందికి ప్రారంభంలోనే 9 లక్షల వరకు ప్యాకేజ్ ఆఫర్ చేయనున్నట్లు స్పష్టం చేసింది. సాధారణ ఫ్రెషర్స్ హైరింగ్‌కు ఇది పూర్తి భిన్నంగా ఉండనున్నట్లు వెల్లడించింది. ముఖ్యంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్‌ల కోసం ఈ విధానాన్ని ప్రవేశ పెట్టనున్నట్లు వివరించింది. సాధారణంగా ఇన్ఫోసిస్ ఫ్రెషర్లకు 3నుంచి 3.5లక్షల మేర వార్షిక వేతన ప్యాకేజ్ ఇస్తుంది. అయితే లేటెస్ట్ టెక్నాలజీలు రాజ్యమేలుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతిభ కలిగిన ఫ్రెషర్లను ఆకర్షించడం కోసం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రోగ్రామింగ్, కోడింగ్, సాఫ్ట్‌వేర్‌లో సవాళ్లను గుర్తించగలిగే నైపుణ్యం కలిగిన కొత్త వారికి ఇందులో అవకాశం కల్పించనుంది. ఈ మేరకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పింది. వీరి వేతనాలు 4.5లక్షల నుంచి ప్రారంభమై 9 లక్షల మధ్యలో ఉంటాయని అనౌన్స్ చేసింది. ఇదేరంగంలో అగ్రగామిగా వెలుగొందుతున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కూడా గతేడాది ఇదే తరహా ప్లాన్ రోల్ అవుట్ చేసింది. ప్రైమ్‌గా పిలువబడే ఈ ప్రాజెక్టులో సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా ఎంపికైన వారికి 9-11 లక్షల ప్యాకేజీ అందించాలని నిర్ణయించింది. ప్రస్తుత బూమింగ్ టెక్నాలజీస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ వంటి సాంకేతి కతల్లో ప్రావీణ్యాలకు ఈ మేరకు జీతభత్యాలు ఆఫర్ చేయాలని భావించింది. ఇదేకాకుండా నింజా, డిజి టల్ పేరిట కూడా 3.6, 7.5లక్షల ప్యాకేజీతో టిసిఎస్ ఫ్రెషర్స్ నియామకాలు చేపడుతోంది.




## గరిష్ట స్థాయిలో యుఎస్ సెక్యూరిటీ హోల్డింగ్స్

**వాషింగ్టన్, ఆగస్టు 20:** జూన్ నెలలో భారత్ గరిష్టంగా 241.0 బిలియన్ డాలర్ల అమెరికా సెక్యూరిటీ హోల్డింగ్‌లను కలిగి ఉందని తాజాగా విడుదలైన నివేదిక వెల్లడించింది. ఇది గత యేడాది జూన్ నెలలో 235.4 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన డేటా ప్రకారం, అత్యధికంగా జపాన్ దేశం 1.11 లక్షల కోట్ల డాలర్లకుపైగా విలువైన అమెరికా సెక్యూరిటీ బిలియన్లతో మూడో స్థానంలో యునైటెడ్ కింగ్‌డమ్ ఉన్నాయి. ఈ జాబితాలో ఇండియా 241.9 బిలియన్ డాలర్లతో 12వ స్థానంలో ఉంది. ఇది మేలో నమోదైన 237.8 బిలియన్ డాలర్ల విలువ కంటే ఎక్కువ. మార్చి నెలలో 240.6 బిలియన్ డాలర్ల నుంచి ఏప్రిల్‌లో 233.5 బిలియన్ డాలర్లకు క్షీణించింది. జాబితాలో కెనడా 374.8 బిలియన్ డాలర్లతో ఐదవ స్థానంలో ఉంది. అధిక ద్రవ్యోల్బణం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఇతర సవాళ్ల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితి కనిపిస్తుందని నివేదిక పేర్కొంది. జూన్ త్రైమాసికంలో యునైటెడ్ స్టేట్స్‌లో వాస్తవ జిడిపి వార్షిక రేటు 2.8శాతంతో విస్తరించింది. ఇది 2024 మొదటి మూడు నెలల్లో చూసిన 1.4 శాతం కంటే ఎక్కువగా ఉంది. జులైలో విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ అప్‌డేట్‌లో, అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్టికీ స్పాట్‌లో ఉందని, ఈ సంవత్సరానికి 3.2శాతం వృద్ధిని అంచనా వేసింది.



## ఇన్వెస్టర్లకు లాభాలు పంచిన ఐపిఒ

**ముంబై, ఆగస్టు 20:** సన్‌లైట్ రీసైక్లింగ్ ఇండస్ట్రీస్ కంపెనీ ఐపిఒ స్టాక్ మార్కెట్లలో 90శాతం ప్రీమియం ధరకు అద్భుతమైన జాబితాను నమోదు చేశాయి. వాస్తవానికి ఇష్యూ సమయంలో ఒక్కో షేరుకు కంపెనీ గరిష్టంగా రూ.105 ధరకు విక్రయించినప్పటికీ అవి రూ.199రేటుకు మార్కెట్లోకి అడుగుపెట్టాయి. గ్రేమార్కెట్ అంచనాలకు అనుగుణంగా ఐపిఒషేర్లు పేలుడు లిస్టింగ్‌చూశాయి. దీని తర్వాత కంపెనీ షేర్లు అప్పర్ సర్క్యూట్‌అయ్యాయి. లిస్టింగ్ తర్వాత మార్కెట్లో కంపెనీషేర్లకు ఇన్వెస్టర్ల నుంచి కొనుగోలు స్పందన రావడంతో కొన్ని నిమిషాల్లోనే 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో మార్కెట్లోకి వచ్చిన స్టాక్ ధర ఇంట్రాడేలో రూ.209.45కి చేరుకున్నాయి. ఐపిఒ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ఆగస్టు 16నుంచి ఆగస్టు 20 వరకు తెరచి ఉంది. ఈ క్రమంలో కంపెనీ ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను రూ.100 నుంచి రూ.105గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 1200షేర్లుగా నిర్ణయించింది. దీంతో ఐపిఒలో పాల్గొన్న వ్యక్తులు కనీసం ఒక లాటు కొనుగోలు కోసం రూ.1.26లక్షలు వెచ్చించాల్సి వచ్చింది. తాజా ఐపిఒద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.30.24కోట్లను విజయవంతంగా సమీకరించింది. అలాగే యాంకర్ఇన్వెస్టర్ల నుంచి రూ.8.59కోట్లను పొందింది. ఈ ప్రక్రియలో 28.80లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించిన కంపెనీ ఐపిఒ 3 రోజుల సబ్‌స్క్రిప్షన్ వ్యవధిలో ఐపిఒ 310 కంటే ఎక్కువ సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. సన్‌లైట్ రీసైక్లింగ్ఇండస్ట్రీస్ 2012లో స్థాపించబడింది. విద్యుత్ఉత్ప త్తి, ప్రసారం, పంపిణీ, ఎలక్ట్రానిక్ పరిశ్రమల కోసం తయారు చేస్తోంది.

## పాజిట్రాన్ ఎనర్జీ లిస్టింగ్ భేష్

**ముంబై, ఆగస్టు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఎలా ఉన్నప్పటికీ ఐపిఒలు మాత్రం తమ పని తాము చేసుకుపోతూనే ఉన్నాయి. దీంతో ఇన్వెస్టర్లు కూడా ఈక్విటీ మార్కెట్లలో బెట్టింగ్ కంటే ఐపిఒల్లో బెట్టింగ్ మంచి రాబడులను తెచ్చి పెడుతుందని భావిస్తున్నారు. పాజిట్రాన్ ఎనర్జీ ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో మంగళ వారం కంపెనీ షేర్లు బలమైన లిస్టింగ్ నమోదు చేశాయి. ఈ క్రమంలో 90శాతం ప్రీమియం ధర రూ.475 వద్ద మార్కెట్లోకి అడుగు పెట్టాయి. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమ యంలో ఒక్కోషేరును గరిష్టంగారూ.250 రేటుకు విక్రయించిన విషయం విదితమే. అలాగే లిస్టింగ్ తర్వాత కూడా ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్లు వెల్లువెత్తడంతో షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో షేర్ల ధర ఏకంగా రూ.498.75 స్థాయికి చేరాయి. పాజిట్రాన్ ఎనర్జీ ఐపిఒకోసం సబ్‌స్క్రిప్షన్ కోసం ఆగస్టు 8 నుంచి ఆగస్టు 12 వరకు రిటైల్ ఇన్వెస్టర్ల కు అందుబాటులో ఉంచబడింది. ఈ క్రమంలో కంపెనీ షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.238 -250గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 600 షేర్లుగా ఉంచింది. పాజిట్రాన్ ఎనర్జీ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ బిడ్డింగ్ చివరి రోజున 414.86 రెట్లుగా నమోదైంది. ఈ క్రమంలో మొత్తం రిటైల్ కేటగిరీ 351.9 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ కేటగిరీ 231.4 సార్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇనెస్టర్స్ కేటగిరీ 805.8సార్లు బుక్ చేయబడింది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను ప్రధానంగా వర్కింగ్ కేపిటల్ అవసరాలకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించనుంది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఆగస్టు 9న ఐపిఒ రూ.14.6 కోట్లు సమీకరించింది. పాజిట్రాన్ ఎనర్జీ 2008లో స్థాపించబడింది. కంపెనీ దేశంలోని చమురు అండ్ గ్యాస్ పరిశ్రమకు నిర్వహణ, సాంకేతిక సలహా సేవలను అందిస్తోంది.




## రిలయన్స్ పవర్ షేర్ల ర్యాలీ

**ముంబై, ఆగస్టు 20:** అనిల్ అంబానీ ఒక దివాలా తీసిన బిలియనీర్ అనేది ఒకప్పటి కథ. ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఎందుకంటే అనిల్ తిరిగి మార్కెట్లో వ్యాపారవేత్తగా బౌన్స్ బ్యాక్ కావడానికి చేస్తున్న ప్రయత్నాలు ఆయన కంపెనీ షేర్లను పెంచుతున్నాయి. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్ షేర్లు గడచిన కొన్ని ట్రేడింగ్ సెషన్ల నుంచి రాకెట్ వేగంతో వృద్ధి చెందుతున్నాయి. ఈ క్రమంలో మంగళ వారం పవర్ స్టాక్ 5శాతం అప్పర్ సర్క్యూట్ అయి రూ.34.45 స్థాయికి చేరుకున్నాయి. తాజా పెరుగుదలతో కంపెనీ షేర్లు తమ యేడాది గరిష్టానికి అతి చేరువలోకి వచ్చాయి. వరుసగా ఈ వారం రెండో రోజు కూడా అప్పర్ సర్క్యూట్‌కి చేరిన రిల యన్స్ పవర్ గడచిన కొన్నేళ్లుగా దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు 2900 శాతం కంటే ఎక్కువ రాబడిని అందించాయి. ఈ ప్రయాణంలో కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.1.13స్థాయి నుంచి రూ.34 కి చేరాయి. కంపెనీవేగంగా తన రుణాల పరిష్కారానికి చేస్తున్న చర్యలతో షేర్ ధర గత యేడాది కాలంలో 110శాతం కంటే ఎక్కువ పెరిగింది. ఆగస్టు 21, 2023న కంపెనీ షేర్లు రూ.16.37 వద్ద ఉండగా, ప్రస్తుతం అది ఒక్కోటి రూ.34.45కి చేరాయి. అలాగే 2024లో ఇప్పటి వరకు కంపెనీ షేర్లు తమ పెట్టుబడిదారులకు దాదాపు 44శాతం రాబడిని అందించాయి. కంపెనీ తన ఇన్వెస్టర్లకు 2008 మే నెలలో ఒకసారి 3:5 నిష్పత్తిలో బోనస్ షేర్లను కూడా అందించిన విషయం విదితమే.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14